లలితకుమారి

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1915.

[illegible] [0 - 10 0

Checked 1969

పీఠిక

ఈచిన్ననవలను సుమారు మూడుసంవత్సరములక్రితమే ప్రారంభించి చిరకాలమున నకుఁ బూర్తిఁ జేయఁగలిగితిని. దీనికిపూర్వము (1) సీతావసంతము (2) రుద్రమదేవి (మానవతి) (3) ప్రతాపసింహ మొదలగు పెద్దనవలలఁ గొన్నిటి వ్రాసియుంటినికాని యవిధనాభావమునను, ముఖ్యముగ నవి నాతొలిగ్రంథములగుటను బ్రకటించలేకపోతిని. సులేబహారు, రెండువేలకట్నము, ఉప్పునా పెండ్లి, మొదలగు చిన్ననవలలు సుమారిరువది వ్రాసి కొన్నిపత్రికలలోఁ బ్రకటించియుంటిని. మఱియుఁ జిన్నదకాని, మఱియుఁ బెద్ద దియుఁగాని యీనవల, యొకానొకసమయమునఁ గలిగిన ప్రోత్సాహము కతమున రచి యించితిని కాని, యిదియు నేఁటివఱకుఁ బ్రకటింప నర్హత నొందియుండలేదు. రాజ మహేంద్రవరమునందు నూతనముగఁ బ్రారంభించిన యీసంఘమువారు నన్నొకనవల నియ్యమని కోరినప్పుడు నేనందులకు సంతోషపూర్వకముగ నంగీకరించితిని. దీనిప్రథమ ముద్రణమును సంఘమువారొనరించుకొనుట కంగీకరించితిని. ప్రసిద్ధుఁడను ప్రజ్ఞావంతుఁ డనుగాని నానవలను బ్రకటించిన సంఘమువారియెడ కృతజ్ఞుఁడను.

ఇంతవఱకు నేను రచియించియున్న సుమారు నలువదినవలలును గ్రమముగఁ బ్రకటించుటకుఁ బ్రయత్నించుచున్నాను. కాళిదాసాదులకు దోషలేశములుండును. ఈచిన్నతనపుకార్యమునందు గుణలేశచిహ్నములుండి ప్రయోజనకరమైన ధన్యుఁడను. ఇప్పుడింతకంటె నేచెప్పఁదగినది లేదు.

ఈగ్రంథముద్రణ సమయమున నేనుకాని సంఘమువార పండితులుగాని లేక యుండినందువలనను, కొన్నిపుటలు ప్రథమమున నే వ్రాసిన చిత్తునను సరించియే రచి యింపఁబడిన పత్రముల ననుసరించి ముద్రింపఁబడుటవలనను, కొన్నిచోట్ల ముద్రాపకు లును, చిత్తులను సవరించినవారును నాయభిప్రాయములను గ్రహింపకపోయినందునను, యిందు బాలుఁడొనరింపని దోషములఁగూడ దొరలినవి. ఇందు కుప్పలుగనున్న వ్యాక రణదోషములకు నచ్చుతప్పులకును శుద్ధపత్రికను బ్రకటించిన మఱియున్ని పుటలగునని మానితిని. ముందు ముద్రణమున వలయుమార్పు లొనరించుకొనెదను.

నేనుముద్రించిన ప్రతిచిన్నగ్రంథవిషయమును బ్రజలకుఁ దెలుపునవసరమున్న కొన్నివిషయములున్నవి. అవియన్నియు నొకపెద్దనవలలో ముందుచెప్పఁదలఁచి, యాంధ్రభాషకు సేవచేయు ప్రయత్నములయందున్న నామిత్రులగు పెద్దలకు నమస్క రించి యింతటో విరమించెదను.

అభిప్రాయము సంపూర్ణముగ మారినకొన్ని తప్పులీక్రిందఁ జూపఁబడినవి.

గ్రంథకర్త.

శుద్ధపత్రిక

—:o:—

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
10	25	కొంపెలు!	కొందఱను మంచి;
12	7	మిక్కిని	మిక్కిలి
,,	10	దుర్గమగు	దుర్గమమగు
13	20	మంజులత్వమును	మంజులత్వమున
15	11	యుండును	యుండెను.
18	2	గీ॥ చదువశుకు	చదువు రాజశుక
21	2	తాను నామె	తానుగ నామె
22	22	క్షమణీయ	క్షంతవ్య
28	20	గౌరవనీయులు	గౌరవార్హులు
30	8,9	రాజునకు చాటుపనిచేయుచున్న తండ్రిని జూపెను	చాటుపనిచేయుచున్న తండ్రిని రాజునకుఁ జూపెను.
31	18	హరము లేయ	హారము వేయ
40	8	వారెంతసేపుమాటలాడినను	వారెంతసేపును
50	24	లలితకు భయము	భయము
58	15	పై చెను	పై చికొనెను
78	5,6	కప్పడి	కప్పుపడి

పెక్కుచోట్ల సైన్యము అనుటకు సయిన్యము అని ముద్రించిరి.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
84	21	రసాయన	ధర్మరసాయన
91	7	యేడ్చెదరను	నేడ్చెదరని దౌలత్ ఖాన్
102	13	ఁజేసి	ఁజేయరా
104	21	బంధించియున్నది	బంధింపఁబడియున్నది.
118	9	యుయ్యాలతో	యుయ్యాలలో

వ్యాకరణదోషములు నచ్చుతప్పులు నిందు జేర్చలేదు.

భూమిక.

మేము గ్రంథప్రచురణము నారంభించి సుమారయిదుమాసము లయినను మాకు సంప్రాప్తమయిన చిక్కులనుబట్టియు, వందలకొలది గ్రంథములు వెలువడుచున్న యీరాజమహేంద్రవరమునకు తగిన ముద్రాక్షరశాలలు లేకపోవుటయు, మాయీద్వితీయగ్రంథము వెలువడుట కయిన యాలస్యమును చదువరులు గ్రహింపఁ గోరెదము.

ఇఁక నొకపక్షము దినములలోనే 3, 4, 5 గ్రంథములు వెలువడుటకు తగిన యేర్పాటులు చేసికొంటిమని విన్నవించుచున్నారము.

ఈగ్రంథకర్తలగు శ్రీయుత వంగూరం సుబ్బారావుగారు ప్రారంభకులయినను, విమర్శకులు గ్రంథము నామూలాగ్రముగఁ జదివి మంచిచెడ్డలను చర్చించి మమ్మును గ్రంథకర్తలను కృతార్థులను చేయఁ గోరుచున్నారము.

మేమనుకొనినటుల గాక గ్రంథము నూటపాతిక పుటలకు తగ్గినను మాచందాదారుల కీలోటు "కళాసుందరి" యను మారాబోవు నవలవలన తీరగలదని విన్నవించుచున్నారము.

సంపాదకులు.

లలితకుమారి.

ప్రథమపరిచ్ఛేదము.

"మంచుకెరళ్లు గురియుచుండెను"

చ. చలి! మమ్మింతగ బాధపెట్టెదవు నీసామర్థ్యముల్ నట్టి నీ
దలపైఁగాక ధగద్ధగాయితమణిస్తంభోన్నతాంగణ ప్రు
స్థలసంవాసిత కామినీస్పృష్ట పరిష్వంగానుషంగాయుక్తని
శ్చలులౌ భోగులమీఁద లేశమును నీజంజాటముల్ సాగునే.

[చాటుధార]

హేమంతఋతువు నందొకనాఁటి తెల్లవారుజామున నొకబాలిక, సు…పురమున కొక్క మైలుదూరమునందుఁగల చిన్నగొల్లపల్లెయందలి వీధి …బడి శిరస్సుపైఁ దట్టుంచుకొని వడివడిఁ బోవుచుండెను. చలిగాలి …లితీవ్రముగ వీచుచుండెను. ఇంచుక జరుగుఁబాటుగలవారెవ్వరు …ప్పటికు మేలుకొని యుండలేదు. మేలుకొనియున్నను బయటికి …చ్చుటలేదు. అది కొండప్రదేశమగుటచే సహజశీతలమధికముగనుండును. …స్త్రములుగాని దుప్పట్లుగాని మంచివిలేకుండ, పగలైనను బయటికి …చ్చుట యాదినములయందు మిక్కిలిఁ గష్టము. నేఁడదేమికారణముననో …దిపదిరెట్లెక్కువగనున్నది. ఎక్కువగనన మీకుఁ దెలియదు. …మ కెరళ్లు గురియుచుండెను! ఆచలిగాలిసోకిన రక్తోష్ణము మందగించి, …ము కట్టెఁబారిపోవును. చలియింత మిక్కుటముగనున్నను బాలిక …గొనక తనదారినిఁ బోవుచునే యుండెను. ఇంత పెందలకడ నీకటిలోఁ …ట కామె కేదయిన రహస్యకార్యముండవలెను. కాని యామెస్థితిగతు

లనుబట్టి కొంచెము పరికించి చూచినవారట్లనుకొనరు. ఆమెకు పూర్తిగా
దుస్తులైనను లేవు. కప్పుకొనుటకొకదుప్పటమైన లేదు. అట్లేబోవుచు మార్గ
మధ్యమున నొకటిరెండుచోట్ల నెవ్వరో బాటసారులో—బీదజనులో—
మంటవేసికొని చలిగాచుకొనుచుండుటఁ జూచినది. అక్కడకుఁబోయి
చలిబాధ నించుక నివారించుకొన నిచ్ఛగించినది. కాని యామె
యచ్చటికిఁ బోయినదికాదు. చరచర నడుచుచు నూరిబయటికి వచ్చినది.
వచ్చి యక్కడ కొకమైలుదూరమునఁగల చిన్నపల్లెకుఁ బోవు కాలిబాటను
పోవుచుండెను. ఆబాట యించుక మెరకపల్లములుగను—రాళ్ళురప్పలు
గను నుండెను.

ఎండయనక—వానయనక—చలియనక—కష్టమనక—యహో
రాత్రములు బీదలు కష్టపడుచునే యుందురు. అందు వ్యవసాయకుల
కీకష్టములు మఱియు నధికము "ఈమె యట్టికర్షకుల బాలికయైయుండు
నేమో?" అని చూచువారికిఁ దోఁచును.

సువర్ణపుర మొకపెద్దగ్రామము. గ్రామమేకాదు. పట్టణమనఁ
జెల్లును. ఈపట్టణమునందొక పురాతనదుర్గము కలదు. పూర్వ మీదేశ
రాజీకోటయందే నివసించి యుండువాఁడుకాని యది కొండొకకా
మహమ్మదీయఫిరంగులధాటి కోర్వఁజాలనందున యిప్పుడు శిథిలమైపో
నది. ఆరాజీకోటనువిడిచి దగ్గరనే మఱియొకకొండపై నొకక్రొత్త
బట్టణము నిర్మించుకొని నివసించుచుండెను. ఇప్పుడు సువర్ణపురము
గొప్పఠాణామాత్రము కలదు. విజయవర్మయను రాజబంధువుఁడు ప్రస్తుత
మీఠాణాకధికారి. రాజుచే సర్వాధికారములు నీతని కీయఁబడినవి.

అప్పటి కాలానుసరణముగఁ జిన్నచిన్నరాజ్యములకుఁగూడ సర్వా
ధికారము లుండెడివి. పూర్వమారాజులు తమదేశముయొక్క వివిధభాగ
ములయందు కొంతసైన్యమునిచ్చి, ప్రతినిధుల నేర్పఱచి, వారికే సర్వాధి
కారమొసఁగి తమరాజ్యమునంతయుఁ బరిపాలించుచుండిరి. విశ్వాసనీయులు
సమర్థులునగు నుద్యోగులుండినచో నీపద్ధతి మిగులమంచిదయేగాని లేని

మొదల మిక్కిలి యపాయకరము! ఈకారణముననే తమరాజ్యమునందలి చిన్నయుద్యోగియులుకూడ, నొక్కొక్కసమయమునందు స్వతంత్రులై, రాజుపైకి తిరుగఁబడుచుండుటయుఁ గలదు. ఈవిషయము హిందూరాజులయభివృద్ధికి మిక్కిలి యంతరాయముగ నుండెడిది. దీనిని సంస్కరించుట కెవ్వరును బ్రయత్నించియుండలేదు. అప్పటిరాజుల కంతఃకలహములే లేకుండిన—సామంతుల తిరుగుబాటులే లేకుండిన—మననాగరికత యెట్లభివృద్ధిఁగాంచియుండెడినో? మనకీరాచకీయ విషయికప్రసక్తి యేల? కథ నడుగమింతము!

మన బాలిక, కంటకప్రతిమానములగు మట్టిబెడ్డలు గ్రుచ్చుకొన, బాధపడుచు, నిప్పటికొక యరమైలుదూరము వచ్చినది. తెలతెలవారుచుండెను. పాఠకమహాశయా! ఇంత కొంచెముదూరమే బాలిక నడువ గలిగినదేమి యనుచుంటివా? అట్లయిన బాలిక లతికోమలగాత్రులని యెఱుఁగుదువా? అందుచే బాలిక పదములు తిన్ననైదారి కాకుండుటచే మిక్కిలి బాధ నొందుచున్నవి. మన కింకను సరిగ నగపడుటలేదు కాని కెందామరలవలె పాదము లెఱ్ఱఁబారి రక్తము గ్రమ్ముచున్నవి!

చలికాలమున నలిగియు నలుగకయున్న బెడ్డలదారిని నీవెప్పుడయిన నడిచియుంటివా? అట్లయినచో బాలిక మందగమనమునుగూర్చి మనుష్యప్రశ్నించవు. స్త్రీపాఠకు లిట్టిమార్గముల యందలి బాధను కొందలైన నెఱిఁగియుందురు! పాపము! కాలికొకయూడు జోడైన ధరింపఁజాల నంత [illegible] బాలిక!

[illegible] లికపోవుమార్గము ప్రక్కనొక వటవృక్షము గలదు. ఆవృక్షము [illegible] ది మన బాలిక పోవలయును. వృక్షమునకుఁ గొంచెమావలప్రక్క [illegible]యము కలదు. అది మిక్కిలి శిథిలమై యుండెను. దేవాలయ [illegible] పోయినది. అది పూజారియింట వంటపాత్రముగా మారిపోయి [illegible]ండఁదెలియదు! పడెను లొక్కశిఖరమునకు బదులనేక లతా

గుల్మములు లాదేవాలయముపైఁ బెరుగుటకు విత్తనములను జల్లినవి. ఇప్పుడు దేవాలయము పై భాగమంతయు గురివింద, రావి, జువ్వి, మొదలగు లతలును, వృక్షజాతులును, మనకింకనుఁ బేరులు తెలియనట్టియు, వైద్యులత్యాదరముతో నప్పుడప్పుడుఁ గోసికొని పోవునట్టియు, దట్టమగు పొదలాదేవాలయోపరిభాగమున పెరిగియున్నవి. గాలిచే నవి యిటునటు కదలుచుండును. ఆలతలకును దైవభక్తియున్నదా ? ప్రథమమున నంత గాంభీర్యమవలంబించి ద్వారముకడకు రాకున్నను, యిప్పుడిప్పుడు దేవాలయాంతర్భాగము నందలి, దేవతాదర్శన కుతూహలమునఁ గావలయు నుయ్యాల లూఁగుచు నాతీగలు ద్వారముకడఁ బ్రాకుచున్నవి ! కాని యా సూర్యాపరులగు మానవు లెప్పుడైన నచ్చటకు వచ్చుచు, క్షుద్రజన్యములగు నాలతలను చేతితో లాగివైచి, వానికి గమననిరోధము గావించుచుందురు. ఎప్పటికైన నీలుకలుగునని కావలయును ! లతలచ్చటనే యాశతో వేచియుండును. ఆదేవాలయముపై పావురములు, మొదలగు పక్షులు తమనెలవులఁగూడ నేర్పాటుచుకొనియున్నవి. ఆదేవాలయము నందొక కాళీవిగ్రహముండెను. దేవాలయమునకుఁ బ్రస్తుతము పూజారి కాని, ధూపదీపనైవేద్యంబులుఁ గాని లేవు. కాళీవిగ్రహము వికృతము జేయఁబడియున్నది. మహమ్మదీయులాకాళికను పరిభవించుటచే నాజగజ్జనని యిప్పుడాదేవాలయమును విడిచిపెట్టెనని ప్రజలునమ్ముదురు ! కాని బాటసారు లేరైన మాత్రమిప్పుడచ్చట నాఁగుచుందురు. వారైన నేబైరాగులో బిచ్చఁగాండ్రో యైయుందురు. దగ్గరనే గ్రామముండుటచే సంసారులెంతయో యవసరమైనఁగాని యచటనిలువరు.

బాలిక యీదేవాలయ సమీపమునకు వచ్చుసరికి బాగుగ తెల్లవారినది. గుడిముందర కొందఱుజనులు మూగియుండిరి. మరి బాలిక యది యేమియుచూడకయే తనదారిని పోవుచుండెను. ఇంతలో [illegible] గుంపునుండి దీర్ఘకాయుఁడగు యేబదిసంవత్సరముల పురుషు[illegible]

బాలికకడకు వచ్చి "లలితా! పోవుదమిటురా"మ్మని తన వెంటఁ బెట్టుకొని దేవాలయముకడకుఁ దీసికొనిపోయెను. ఈబాలిక పేరు లలితకుమారి! తలిదండ్రులు నిరుగుపొరుగువారు సౌకర్యార్థము "లలిత" యని పిలుచుటయుఁ గలదు. లలిత పదునారేండ్ల బాలిక!

బాలికను దీసికొనిపోయినప్పుడుఁ డామెతట్ట నొకప్రక్కను బెట్టించి మూగియున్న జనము నొత్తిగించి, లోపల సాముద్రికముఁ జెప్పుచున్న బైరాగికడకు బాలికను గొనిపోయి యామెహస్తమును బరీక్షింపుమని ప్రార్థించెను.

బైరా—ఈబాలిక నీకేమి కావలయును సంమ్ముఁడా!

పురు—నాబాలిక!

బైరా—దుహితయా?

పురు—అవును.

బైరా—కొంచెము తాళుమని అత డద్దియోగగ్రంథమును బరీక్షించుచుండెను. లలిత యింతవఱకును కొంచెము భయముచేతనో, వినయముననో, యట్లేచూచుచు నొక్కనిట్టూర్పుఁ బుచ్చెను. తన యొడమ చేతిని బైరాగికి చూపించుచున్నప్పుడుంచినట్లే యుంచెను; బైరాగి కొంచె మాలోచించి హస్తముకొఱకు చూచెను. ఆబాలికహస్త మట్లే యున్నది. తిరిగి పరిశీలనగాఁ జూచెను. బాలికల యమాయకపుచిరునవ్వు, వారి కటాక్షవీక్షణమిళితమగు ప్రౌఢాప్రౌఢమందహాస మందఱకుఁ బ్రియమే! సంసారత్యాగులగు సన్యాసులకును బ్రియమే యగునా?

బైరా—బాలికా! నీకు పెండ్లియైనదా?

లలి—ప్రత్యుత్తరము చెప్పలేదు. (తల వంచుకొనినది)

పురు—మీరే సెలవీయవలెను.

బైరా—ఈమెపే రెవరు?

పురు—లలితకుమారి!

బైరా—లలితకుమారీ! నీకు మంచిమగఁడు కావలయునా? లలితకుమారి కదిచాలును. సిగ్గుపడకుండుట కామె యంతబాలిక కాదు! తనచేయి వెనుకకు లాగుకొని "బాబా! మనము పోవుదమా?" యనెను. అప్పు డామె వదనమునఁగల కోపమున కించుక మందహాసము మిళితమై యాకోపము కల్పితమని ప్రదర్శించుచుండెను. ఆకల్పితకోపము—ఆపుకొనునవ్వు—ఆకుంచిత వదనము—ఎంతమనోహరము! ఆపెండ్లికూతురు తన మెంతిసంతోషజనకము! వెంటనే "అయ్యో! నీబాలిక గొప్ప యదృష్టవంతురాలు! రాణియగును. పో" మ్మనియెను. అక్కడఁ జేరి యున్నవా రందఱు లలితనుజూచి నవ్విరి. "లలితా! నీవు రాణివైన మమ్మును జ్ఞాపక ముంచుకొనెదవా?" యని కొందఱనిరి. "బీదగొల్లలపై దయ యుంచెదవా?" యని మఱికొంద ఱనిరి. వారిరువురు బైరాగియొద్ద సెలవుతీసికొని వెడలిపోయిరి.

ద్వితీయప్రకరణము.

ఆపురుషుఁడెవరు?

సీ. చక్రవర్తులసర్వ సంపదలనుబాసి పరిభవించుచు ఘోరగహనములందొ?
తత్వార్థులైనను దలమోయఁదగినట్టి యధనులీశులై రాజ్యంబులందొ?
మునివాంఛప్రహ్లాదయముల్ మండిపోనేఁడుచు సుమనులకారోగ్య హానులందొ?
సుతులఁగాటికంపు పతులఁగొంతులఁగోయు ధూర్తులు బంగారు తొట్టెలందొ?
గీ. శమదమాధ్యులౌ మునులు రాక్షసులకొలు
లందొ? పరమధుండాలుగా ననుపాతకు
లామునుల మగువలపక్క లందొ? యకట!
దైవమా మంచిచెడ్డలు లేవె నీకు?

[పానుగంటి లక్ష్మీనరసింహారావు.]

...దుఁడు మిక్కిలి బీదవాఁడు! అతఁడే లలితకుమారి తండ్రియే! న... కాలమునుండి గొల్లపల్లెయందు నివసించుచుండెనది మనకుఁ దెలియును. అతఁడు గొల్లపల్లెయందు పూర్వము రేపల్లెయందు నందుని వలె నాయకుఁడై యుండెను. నందునకు వ్యవసాయము కలదు. పాడి పంటలు సమృద్ధిగ నున్నవి. అతఁడు గొల్లపల్లెయందలి, యందఱికంటె నించుక నాగరికత గలవాఁడు. అతని కిష్టుడు లలితకుమారి యొక్కతెయే పుత్రిక! అతఁ డామెను మిక్కిలి ప్రేమించుననుట పితృస్వాభావమే. వారి కన్న వస్త్రములకు లోపములేదు. కాని యది వర్షాధారముపై నాధారపడియున్నది. వారెట్లో దినములఁ బుచ్చుచుండిరి.

నందునకు పొలమున కన్న మందించుటకై యను పురుషులు లేరు. గోపబాలికలు మందలకుఁబోయి పాలను దెచ్చుచుండుట సుప్రసిద్ధమే! కాని నందునింటి నాయకుని బాలికనుగూడ నీపనికి నియమించుట కూరము. ఏమైననేమి? లలిత తండ్రికిఁ బ్రతిదినమన్నముఁ దీసికొని పొలమునకుఁ బోవలసియుండును. పిమ్మట నామె క్షీరము నింటికిఁ దెచ్చి తిరిగి తమ పొలమునందుఁగల జొన్నచేనునుండి పక్షులను దోలుటకై తండ్రికి సహాయ మొనరించుటకుఁ బోవలసియుండును. లలిత యీడు వచ్చిన బాలిక! తనకుఁ బుత్రులు లేనందున నందుఁ డామె నీపనుల యందుఁ బ్రవేశముఁ గలుగఁజేయవలసి వచ్చినది.

ఆదినములయందు దాప్రాంతపుజనుల కందఱకు నాయుధములు దగ్గర నుండుట యావసరము. ఆబాలవృద్ధు లందఱు నేదైన నొక యాయుధము లేకుండ బయటికిపోరు. సాధారణముగఁ బ్రతివారు నించుకయైన శరలాఘవమునందు నైపుణ్యమును గలిగియుందురు. తత్ప్రాంతారణ్యములు కూరమృగసంకీర్ణము లగుటయే దీనికిఁ గారణము. ఆయుధోపయోగ ...సియుండుట యావసరమా? ఆప్రాంతముల కప్పుడప్పుడాక సి... మహమ్మదీయులు ...డి గ్రామములను దోఁచుకొనిపోవు

వాంఛయుఁ గలదు. ఆత్మసంరక్షణార్థ మాయుధధారణ మామెకు ముఖ్య నగత్యమే యైనది.

బయటికి పోవుటయందు మిక్కిలి యవసరమున్న మన లలిత కుమారికి ధనుర్విద్యయందు ప్రీతిమెండు. ఆమె కత్తినిగాని, విల్లమ్ములను గాని మిక్కిలి నిపుణతతో నుపయోగించఁగలదు. నందుఁడు ప్రీతిపూర్వకముగఁ దన బాలికకీ విద్యను గఱపుచుండును. పురుషసంతానము లేనివాఁ డగుటచేతనో—బాలికయైన బాలుఁడైన తన కామెయే యగుటనో—క్రూరమృగములయెడఁగల భయమువలనో—నందుఁడు లలితకు విద్యను, శరలాఘవవిద్యను, గఱపుచు వచ్చెను. మఱియు లలిత తాను పాటుఁబడ వలసిన కాలమునం దెట్లో తీరికఁ జేసికొని సంపూర్ణముగా చదువను, వ్రాయను, నేర్చెనది. కొన్నిగ్రంథములనుగూడ రాత్రి చదువుకొను చుండును.*

శరలాఘవసాధనమున కీమె కీదినములు మిక్కిలి ప్రియమైనవి. జొన్నచేలమధ్య మంచెపై కెక్కి పక్షులఁ దోలుటకు వడిసెలరాళ్లను విసరుటయేగాక యామె ధనస్సును దీసికొని సాధనముచేయుట కవకాశము కూడ కలదు. తండ్రి కన్నము తీసుకొనిపోయి యాతని భోజనసమయమున లలిత ధనుర్విద్య నేర్చికొనుచు, తండ్రి నడిగి యావిద్యయందలి రహస్యముల నప్పుడప్పుడు గ్రహించుచుండును. లలితకుమారి యేచెట్టు కొమ్మనైన గుఱిచూచుకొని బాణములు తాను తండ్రివలెఁ గొట్టఁ గలుగుదునేమో యని ప్రయత్నించుచుండును. గుఱిచూచుకొని కొట్ట వలయునని ప్రయత్నించుటలో జయము కలుగువఱకు సాధనముఁ జేయు చుండుట ప్రతివారికి సహజము. లలితకుమారియు ముందు చేరువనున్న వస్తువులను గుఱిచూచుకొని, కొట్టుచుండెడిది. క్రమముగా దూరము నందలి లక్ష్యములను దీసికొని ధనుర్విద్యయందు మెల్లగ పరిచయము కలి గించుకొనినది. ఎప్పుడైన నామె గుఱితప్పిన నిరుత్సాహముఁ జెందదు.

బుద్ధిమంతులకు వారిప్రయత్నములయందలి జయాపజయముల రెంటి యందు నుత్సాహము పట్టుదలయు నభివృద్ధిఁ జెందుచుండును. అట్టివారు నిరుత్సాహము నొందరు. వారి నిఘంటువునం దసాధ్యమను పదము లేకనో—సుసాధ్యమను పదమునుగాని, సత్ప్రయత్నము జయమునొందు నను వాక్యముఁగాని వారెఱిఁగియుండుటనో—చేయుపని నట్టివారుమానరు. అట్టియోపిక—అట్టి పట్టుదల—కలవారికే యెంతటి కష్టకార్యమయినను సులభసాధ్యమగును!

అలవాటుచొప్పున లలితకుమారి పాలమునకుఁ జలిలోఁ బోవుచుండ నందుఁ డామెను, బైరాగికడకుఁ దీసికొనిపోయెను. అప్పు డామె మనకుఁ గృతపరిచితయైనది.

లలితకుమారి యిప్పుడు ప్రతిదినము జొన్నకంకులపై వ్రాలు పక్షులతోఁ గలసి సువర్ణరజిత, రక్తకాంతులుగ సమయోచితముగ మార్పుఁ జెందుచుండు సూర్యకాంతియందు వినోదించుచున్నది. ఆకుసుమకోమల గాత్రి వడిసెలఁ ద్రిప్పుచు మంచెపై నిలువఁబడి పక్షులను దోలుచుండుట చూపరులకు వినోదముగనే యుండును. ఒక్కొక్కప్పుడు కనికరమును గలుగుచుండును.

ఆనవకోమలాంగిఁ మిసమిసలనీను శరీరముగల లలిత—పక్షులను దోలుటయందు మిక్కిలి యుత్సాహముతో వడిసెలఁ ద్రిప్పుచు శ్రమ యనక బాణములను వేయుచు వినోదించుచుండును. ఆబాలిక కది వెఱ్ఱి వినోదము! వినోదము వెఱ్ఱిదగునా? లలితను జూడుఁడు! తనశరీర మాశీతకాలమున ముచ్చెమ్మటలు గ్రమ్మినటుల—తన హస్తములు కంది యెఱ్ఱబారునటుల—నదేపనిగ వినోదించుచుండిన వినోదము వెఱ్ఱిది గాదా? వినోదము వెఱ్ఱిది కాదందురేని, వినోదించుచున్న లలితను, వెఱ్ఱి దనుట కేయభ్యంతరము లేదుకదా! ఈకష్టమును లలిత యిష్టపడి తెచ్చిపెట్టుకొనుచుండిన మన కవసరములేదు. ఇది యామె వెఱ్ఱితనముచే

దెచ్చిపెట్టుకొనుచుండినదో మనము తప్పక నామెవిషయమై జాలిపడ వలెను! ఆమె బీదతనమే యామె నట్లు చేయించుచున్నదా? అవును. లలిత తన విధాయకకృత్యమును సంతోషపూర్వకముగ వినోదముగ నెర వేర్చుచున్నది.

సుకుమారిశరీరులైనను, బీదలైనవో కష్టపడకుండిన దినములు జరుగవు. క్రూరదారిద్ర్యమా! నీవు కుసుమకోమలుల మంజులశరీరము లపైనైన నించుక దయ, జూపఁజాలవా? చూపలేవు! ఎన్నటికిని చూప లేవు!! ఎట్టివారినైన కష్టపెట్టుట నీకు స్వభావము!

వాడుక ననుసరించి నందుఁడానాఁడు పొలములో పనిచేయు చుండగఁ గాళికాలయమునకడ నొకమూక చేరెను. వారిలో కొందఱు పరువులెత్తుచుండిరి. అతఁడాప్రక్కకుఁ జూచునసరికే గ్రామ మంటుకొని మంటలు, పొగయు నాకస మంటుచుండెను; నందుఁడు పని విడిచి గ్రామముపైపునకుఁ బరుగెత్తుకొనిపోయెను. జను లెల్లెడల తమ యిండ్ల యందుఁగల మంచములను, పెట్టెలను బయట పారవైచుకొనుచుండిరి. కొందఱు తమ యిండ్లపై కెక్కి పూరి తడుపుచుండిరి. మరికొందఱు తగులఁ బడుచున్న యిండ్లను వినోదముగఁ జూచుచుండిరి. ఇంకఁ గొందఱు కాలి పోవుచున్న యిండ్లప్రక్కనున్న గుడిసెల పైకప్పులను విప్పివేయుచుండిరి. దొంగల సందడి చెప్పనేల?

కొందఱుస్త్రీలు బుగ్గలు నొక్కుకొనుచు "మాయముండకొడు కులు! పుళిందునియిల్లు దూరిరట! సొమ్ములు, రత్నాభరణము లుండు నాగొల్లల యిండ్లయందుఁ బుళిందుని పెద్దకూతురు నెత్తుకొనిపోయిరట!— యీతురకల దుండగము లెప్పుడమ్మా!—అంతరించునది" అనుచుండిరి. కొందఱు "రజస్వలలైన కన్యకల నవివాహితలగా నుంచుట ప్రమాద కర"మనుచుండిరి. "ఈమాటల కేమి? పోవుడు నాపరమదురాత్ముర్గ లీగృహదహన మేల చేయవలయు ననిరి. వేరు కొందరు! "లేనియెడల

మన మందఱము పుళిందునితోఁబోయి సాయపడి వారితో యుద్ధమొనర్తమని యిండ్లు నంటించిరి" అని యొకబాలుఁడు పరుగెత్తెను.

ఈసమయమునకు నందుఁ డచ్చటకుఁ జేరెను. తనగృహమునందలి సరకులనైన తీయక మండుచున్న పరులగృహమును జేరెను. మంటలోని కురికెను! నాయకుఁ డగునందుఁడు రావేగమే జనులందఱు మంటలార్పుటకుఁ బూనుకొనిరి. మఱియొకగడియలో మంటలు చల్లారెను. కాని నందుని మనస్సంతయు కలవలపడెను.

మహమ్మదీయులు పుళిందుని తనూజాత నెత్తుకొనిపోవుటయేగాక గ్రామము నంటించిరని విని, యిప్పుడు నందుఁడు గృహమును జేరెను. అదృష్టవశమున నాఁటిపున కగ్ని రాలేదు. లలిత యింటికి రాలేదు? నాటనే మాతండ్రి పొలముకడకుఁ బరుగెత్తెను. నాఁటిదినమున నందుఁడు మిక్కిలి విచారమనస్కుఁడై యుండెను. గ్రామసంగ్రహణ మొనర్చి లలితతో జరిగిన సంగతియంతయుఁ జెప్పుచు నింటికి వచ్చుసరికి భార్య, తనూజాతకుఁ ద్వరలో వివాహముఁ జేయకున్న కీడు దొసగగునని విచారింపఁజొచ్చెను. నందునకు మఱింత విచారము హెచ్చెను. తగినసంబంధము దొరకకయు, లలితను విడువలేకయు, తన కిన్నఘనుంతలు పొలముకుఁ జేర్చువా రుండరనియు, నందుఁడు లలిత వివాహప్రయత్న మిప్పుడొనర్చుదమని భార్యతో ముచ్చటించలేదు. అతఁ డానాఁడు భుజింపలేదు. లలిత వివాహవిచారమా? మహమ్మదీయుల కృత్యములకుఁ గోపమో! మనము నిర్ణయింపఁజాలము. తుద కాతఁ డెట్టులో తీర్మానించుకొనెను! ఆతని మనస్సునం దేమికలదో యిప్పటికిఁ దెలియదు!

తృతీయప్రకరణము.

వ్యాఘ్రమును గొట్టినదెవరు ?

శా. భీమంబై తలద్రుంచి ప్రాణముల బాపెం జక్రిమాకుక్రియన్
హేమక్ష్మాధర దేహముం జకితవన్యేభేంద్ర సందోహముం
గామక్రోధన గేహమున్ గరటిరక్త స్రావ గాహంబు ని
స్సీమోత్సాహము వీతదాహము జయశ్రీమోహమున్ గ్రాహమున్.

(పోతనామాత్యుఁడు)

మహేంద్రసింహుఁడు మిక్కిలి జనరంజకుఁడగు రాజు. సింహనగర మాతనికి ప్రధానాస్థానము. సింహనగరము చుట్టును బలమైనకోట యొకటికలదు. దానిని ప్రజలు సింహనగరము, సింహదుర్గము ననికూడఁ బిలుచుచుందురు. సింహదుర్గము శత్రుదుర్గమగు పెద్దపర్వతపంక్తిపై కట్టఁబడినది. మనమెఱిఁగిన సువర్ణపురి మాతనిరాజ్యములోనిదే! మహేంద్రసింహుఁడు కొంచెము వృద్ధుఁడు. "వయసునందును, బుద్ధియందును, రాజనీతియందును, గూడ నతఁడు వృద్ధుఁడే! ఇతఁడు మిగులనేర్పుతో రాజకార్యములనింకను చక్కఁబెట్టుకొనుచుండెను. ఈతనిరాజ్యమునందు, బీదసాదలందఱు సమానగౌరవమునందుచుండుటచేఁ బ్రజలందఱు నీతనియెడ సంతుష్టులై-యుండెను" అని శత్రురాజులుగూడఁ దలయూచుచుందురు.

కిశోరసింహుఁడు మహేంద్రసింహుని కుమారుఁడు. వయసిరువది యిరువదిరెండుసంవత్సరములుండును. వేటయనినఁ గిశోరునకు మిక్కిలి ప్రీతి. అతనికడ నైదారుగురు బలముగల స్నేహితులుగలరు. కిశోరుఁడు సాధారణముగా ప్రతిదినము వేటకుఁ బోవుచుండును. వేటకుఁ బోనిదినమున గుఱ్ఱపుసవారికైనఁ బోవుచుండును.

ఒకనాఁడు సువర్ణపురమునుండి విజయవర్మ యాగ్రామప్రాంతమున
నొకపులివచ్చినందున మృగములకు, జనులకు, బాధకరముగ నుండెనని
మహేంద్రసింహునకొకవర్తమానముఁ దెలియనంపెను. విజయవర్మ
యేల పులినిజంపుటకుఁ బోఁగూడదందురా ? "సువర్ణపురమునకు విజయ
వర్మ ప్రాణేధారై కొందఱుభటులకు నాయకుఁడుగానుండెను. కాని యాతనికి
యుద్ధమనినను, వేటయనినను, మిక్కిలిభయము. ఆతనిపిరికితనము బయట
పడకుండుటకొరకె యవకాశముగూడ గలిగినది" అని యాతనిలేఖకు లను
చుండ వింటిమి.

కిశోరసింహుఁడు తనరాజ్యమునందెక్కడ దుష్టమృగములువచ్చి
నను, రాజధానిపట్టణమునకుఁ దెలియఁబఱచవలయునని, యొకచట్టమును
జేయించెను. సువర్ణపురప్రాంతమునందుఁగల పులి మిక్కిలి గొప్పదగుటచే
నాపులిని జంపినవారికి వేయివరహాలు బహుమాన మొసంగఁబడునని
మహేంద్రుఁడు తక్షణము ప్రకటింపఁజేసెను. బహుమతికాసపడికాదు—
కిశోరసింహుఁ డాపులిని జంపుట కాదినముననే బయలుదేరెను. సము
చితపరివారముతో కిశోరుఁడు సువర్ణపురప్రాంతమునందుఁ బులియున్నదను
కొను నరణ్యమునకుఁ బోయెను. "కిశోరుఁడు ప్రజాసంరక్షణమునందుఁగల
ప్రీతిచే వేఁటకుఁబోవును. ఆతనికది వ్యసనము మాత్రము కాలేదు." అని
తండ్రియే తనయుని గుఱించి పలుకుచుండును !

కిశోరసింహుఁడు మిక్కిలి సుందరాకారుఁడని చెప్పినఁ జాలదు.
అతనిశరీర మంజులత్వమును, పరాక్రమ ప్రదర్శకములగు సుందరచిహ్న
ములు ప్రకాశితమైయున్నవి. సుందరులకు—అందు శూరవనితలకు—పరా
క్రమవంతులగు పురుషులన్న మిక్కిలిప్రేమము. సౌందర్యమునకే యాస
కన్యలుమోహించుచుండుట నెఱుఁగుదుము. ఒక్క శౌర్యప్రతాపము
కే యాసపడి యట్టిపురుషునను—పసుచుదనము—రూపము—యువి
భావముగనున్నను—కన్యకలు ప్రేమించి వరించుట యెఱుఁగుదుము.

“రెండునుగలియుట దుర్లభము! కలిసినస్వర్గమే!” అని కన్యలు తల చెదరు!

సౌందర్యము సంపూర్ణముగ వివరించి వర్ణించుట యసాధ్యము! రూపపటమునందు చిత్రించుట మఱియు దుర్లభము! జీవకళగల సౌందర్యమును చూడవలయును! అందు కోమలి తాను తనకన్నులం జూచి సౌందర్యమును మెచ్చుకొనవలసియుండును. కాని పరాక్రమము మాత్ర మట్టిదికాదు. శౌర్యము దానంతటనదియే యోధుఁడొనరించు సాహస కార్యమునందలి ఫలముననుసరించి ప్రకటిత మగుచుండును. పరాక్ర మమును వర్ణించుట మఱియుఁ గష్టము కాదా? కిశోరసింహాని ప్రతా పములను దేశమున నందఱు వినుచుందురు. అందవివాహితలగు క్షత్రియుల కన్యల కదే వినఁబడుచుండును.

ఇంతవఱకుఁ గిశోరుని పరాక్రమమునే వినియున్న కన్నియల కాతని పసితనమును, సుందరాకారమును, కన్నులఁబడిన నేమగుదు? విస్మి తులగుదురని చెప్పవలెనో నాపదము యొక్క సామర్థ్యము చాలకయుండును- కిశోరసింహాని శరలాఘవ నైపుణ్యమత్యద్భుతముగ నుండునని నేఁట కొండ్రు చెప్పుకొనుచుందురు. ఆతఁడు జంపఁదలచినమృగ మాతనికింటఁ బడినవో నీకనది ప్రాణములతో నుండుట యరుదియుట!

నేఁడు పులినిజంపుట కన్నారఁజూచినట్లై, కామినీ జనసమ్మోహనా కారుఁడై, కిశోరుఁడు పోవుచుండ నీకసిప్రపంచమున నట్టియొక మన్మథుఁడు లేఁడనవలయును! ఆతనిఁజూచినవారలే సుకొనుఁడు! అని ప్రత్యక్ష ప్రదర్శించుచున్న దేమో సుమా! వడివడిగి ధైర్యసూచకములుగ నున్న యాతనిమీసములు ప్రకృతము, సుందరమగునాసికతీరును, విశాల ఫాలముక్రింద కందినట్లుండు నేత్రద్వయముతో నరాజిల్లు నాముఖపద్మపు సొగసును, చూచినకన్ను లారఁగ మనస్కారఁజేయుటయు సౌందర్యమూర్తి యనియు చెప్పుదురు. మనముదనూర్తి మరియొక యుద్ధయుని సంపాద

బనిలేదు. కిశోరుఁ డశ్వారూఢుఁడై పోవునప్పు డాతనిగుణములను వర్ణించనివారును, రూపమునుజూచి యబ్బురపడనివారును నుండరు. అతని యసాయవస్మరణ కేవలము, మూఢుల నలంకార శాస్త్రజ్ఞులనుగా నొనరించుచుండును.

నాఁడు పులిని వెదకుచుఁ గిశోరుఁడు పరివారముతో నరణ్యమంత యుఁదిరిగెను. పులి దొరకలేదు. ఆభాగమునుండి యదితప్పించుకొనిపోయి, యుండునని తలఁచి యాతఁ డరణ్యభాగమునకుఁ బ్రక్కనేయున్న మైదానములోనికివచ్చి పరికించుచుండెను. అమైదానమున కొకప్రక్క పర్వతముల వరుసను, రెండవప్రక్కను గొన్నిపంటచేలును, పర్వతములనుండి ప్రవహించు పెద్దసెలయేరును మధ్య చిన్నచిన్న డొంకలు, పొదలును, బెరిగియుండును. ఈతఁడు పరివారమును వెనుకనుండి రమ్మని సంజ్ఞనిచ్చి యామైదానమున వెదకుచుండెను. ఆతఁడు కొండయేటికడ కరుదెంచెను. పంటచేలకడనుండు రైతులేరయిన పులిప్రచారము నెఱింగింతురను నాశచే నాతఁడు నదిని దాటుటకు గుఱ్ఱమును దాటించెను. గుఱ్ఱమతినేర్పుతో నది నొక్కకనురెప్పపాటున దాటి, యేటవాలుగనుండిన యేటిగట్టు నెక్కుచుండెను.

ఇంతలో ప్రక్కపొదనుండి పులి యీవలకువచ్చి గుఱ్ఱముపై కురుకుట కొడుపువేయుచుండెను. రాకొమరుఁడు పులిని చూడలేదు, వెనుకనుండి పరివారము వచ్చుచుండెను. ఇంతలో పులి మఱియొకపొద చాటునకు మరలి వెనుకనుండివచ్చు పరివారమునకుఁగాని, రాకొమరునకుఁ గాని,యగుపడకుండ నొడుపుజూచుకొని యురుకుటకుఁ బ్రయత్నించుచుండెను. రాకొమరునిచేతియందలిబల్లెమునకును,యెక్కుపెట్టియుంచినవిల్లమ్ములకును, పులిభయపడి, వెనుకనుండిదుమికి యాతనిజంపుట కది ప్రయాసపడుచుండెను. సమయమింతలో దొరికినది! పులి రాకొమరుని వెనుక చాటున పంజానెత్తి గుఱ్ఱముపైకి దుమికెను. గుఱ్ఱము బెదరినది. పులి

దెబ్బతప్పిపోయి గుఱ్ఱము వెనుకభాగమున గీసికొనిపోయెను. గాండ్రుమను చు, వెనకకుఁదిరిగిన రాకొమరునిపైకి, పులియురికినది. కిశోరునకు బల్లెము తీసుకొనుటకైన కాలముచాలదు. గుఱ్ఱమును దుమికించెను. మరల పులి రాకొమరునిమీఁది కురికెను. పరిజనులు పరువెత్తుకొని వచ్చుచుం డిరి. లాభమేమున్నది ? వారువచ్చువరకా పులి యూరకుండునా? కిశో రునకు భయముకలుగకపోయినను నపాయమునుండి తప్పించుకొనుటుపా యము దుర్ఘటమైనది. దైవవశమున మఱియొకవైపునుండి యొకబాణ మువచ్చి పులిశిరమునకుఁ దాకెను. ఆబాణము పులిశిరమునఁ దీవ్రముగ నాటి చుసి వెళ్ళెను. మరల మరియొకబాణము తీవ్రముగ ధ్వనిజేయుచు వచ్చి తగిలినదెబ్బ కాగ్రహముఁజెంది గాండ్రుమని యఱచుచు నోరు తెఱచిన పులినోట గుచ్చుకొనెను. పులిమం డిపడి గజముపొడవు పైకెగసి కంఠమూనుకొని రాకొమరునివైపున కురి కెను. అశ్వమునకు రెండుమూఁడంగుల దూరములోఁ బడెను. మఱి యొకబాణము పులిచెవికడతగిలి తలలోనికి గుచ్చుకొనిపోయెను. కనుఱెప్ప పాటులో నీపనులన్నియుముగిసెను! రాకొమరుఁడు బల్లెమును సవరిం చుకొనుసరికి పులిక్రిందఁబడిపోయెను. గాండ్రుమనుశబ్దము 'ఘురఘుర శబ్దములోనికి దిగెను. పులి విలవిల తన్నుకొని చచ్చెను.

"ఏమిది? మాయగనున్నది. ఎవ్వరు కొట్టిరి. పరిజనులా!" అని వికసితనేత్రములతోఁ గిశోరుఁడు ప్రశ్నించుకొనుచుండెను. పులిని నింపిఁబాణము నెవ్వరువేసియుందురని రాకొమరుఁ డాశ్చర్యము నొం దెను. రాజుచంపుట కుద్దేశించిన మృగము నొరులు చంపకూడదను శాస నము కలదు. ఐనను మిక్కిలి యపాయస్థితియందున్న తనచిక్కును గ్రహించి పరిజనులే కొట్టియుందురని యాతఁడు నిశ్చయించుకొనెను. ఇంతలో పరిజనులందరువచ్చి మూఁగిరి. "పులినిగొట్టినవా రెవరు?" అని రాకొమరుఁడు ప్రశ్నించెను. పరిజనులొకరిమొగము నొకరుజూచుకొనిరి.

రాజుశిక్షించునని వీరందరు భయపడుచుందురని యొకఁడు వేయివరాల కాశపడి "తానాపులిని గొట్టితినని" చెప్పెను. మఱియొకఁడు ముందుకు వచ్చి "ఆతఁడుకాఁడు నేనేచంపితినని" చెప్పెను. రాకొమరుఁడు పులిశరీరమునుండి బాణములనుదీసి పరీక్షించుచుండెను. ఆబాణములు రాజుపరివారములోనివి కావు. యువరాజాశ్చర్యముతో "నివి సింహాసనగరపు బాణములు కావు" అని చెప్పెను. పరిజనులు తామే చంపితిమని తగవులాడినవారిని జూచి నవ్వుచుండిరి. పులినిజంపిన బాణము లితరులవనియు, సేవకులు బహుమానమున కాసపడి తామే చంపితిమని యనియుందురనియు, కిశోరసింహుఁడు తలంచుకొనుచుండెను. "వేయివరహాలకు బదులు వేయి కొరడాదెబ్బలు!" అని పరిజనులు తగవులాడిన సేవకులను మెల్లగ గేలిసేయుచుండిరి.

కిశోరుఁడు పరిజనుల నీపులిని జంపిన వేటకాఁ డెవ్వఁడో పట్టి తెండని నలుదిశలకుఁ బంపెను. పులిని జంపిన దెవ్వరాయని యాతనికి సందేహముగ నుండెను, చుట్టుప్రక్కలఁ దిరుగుచున్న వేటకాం డ్రెవ్వరున్నను వారినెల్లఁ బట్టితెండని రాకొమరుఁ డాజ్ఞాపించెను. తానొకవైపునకు మఱియొక యశ్వమునెక్కి పోయెను. పులినిజంపిన వేటకాని వెదకుటకే కిశోరుఁడును పోయెను. కిశోరునకు తెలియలేదు. "వ్యాఘ్రమును గొట్టిన దెవరు?"

నాల్గవప్రకరణము.

" నూరుకాకులలో నొకకోకిల "

గీ॥ చదువుకుకబ్రిహ్మ చారులకును
దామరసనేత్రిఁదన మధ్యయనగృహము
గానలైమింమకోకిల గాయకులకు
శాలికంతంబు]దలఁప సంగీతశాల.

[పిల్లలమర్రి పినవీరభద్రకవి]

చుట్టుపక్కల నెల్లెడల పర్వతములు! ఆపర్వతములనుండి యొక సెలయే ర్పేర్పడియున్నది. ఇప్పు డాయేటిలో నిర్మలాంబువులు స్వల్పముగ మెల్లమెల్లగ ధ్వనిజేయుచు నడుగునఁ బారుచుండెను. కొందరు కృషీవలులు కావిళ్లతో నీళ్లనుదెచ్చి మొక్కలను దడుపుచుండిరి. చుట్టుప్రక్కల యరణ్యమయముగనుండిన యెట్టిచెక్కనేల ఈసెలయేరున కిరుపక్కల సారవంతమై, ఫలప్రదమై, కన్నులపండుపుగ పంటచేలతో ప్రకాశించుచుండెను. కిశోరుఁ డాలోచనమాని—సెలయేటినీళ్లగమనమును పరికింపక—పంటచేల కడ్డుపడి దూరమునఁ గనఁబడుచున్న సేద్యకాండ్రిలో నెవరైన నీబాణములను వేసియుందురని యటుఁబోవ నిశ్చయించుకొనెను. గుఱ్ఱము నాపక్కకు మఱలించుసరికి పక్కపొదనుండి యెగిరిపోవుచున్న కపోతమిధున మాతనికంటఁ బడెను. మిక్కిలి సమీపమునుండి యాపక్షు లెగిరిపోయెను. చక్కని గీతములఁబాడుచు రెండుపక్షు లానందముగ రాకొమరునికి కైవారము చేసినట్లు వంగి యెగిరిపోయెను. పండిన వెన్నులను నోటను గఱచుకొని, యొకపక్షి పోవుచుండ, రెండవది దాని వెంబడించి యెగిరి యరుగుచుండెను. ఒకవృక్షముపైనున్న గూడులో తనపిల్లల కొకపిచ్చుక నోటినిండ యాహారమునుదెచ్చి గుక్కుచు, పిల్లలయాకలి

దీర్చుచుండెను. ఈప్రకృతిలీలలం జూచుచుఁ బోవుచున్న కిశోరుని హృదయ మాతఁ డెఱుఁగకుండకయె యానందమున తన్మయత్వము నొందు చుండెను. వ్యాఘ్రహంతకుఁ డెవ్వరను విచారణను బ్రకృతి మఱపు గొలుపుచుండెను. ఆలోచనలన్నియు నంతరించి ప్రకృతి రామణీయకత యందాతని మనస్సు వివశత నొందియుండెను. లలిత యప్పటియట్ల జొన్న చేనుయందలి మంచెపై నిలువఁబడి పక్షులఁ దోలుచుండెను. సంతోష ముచే నామె మధ్యమధ్య గీతములను బాడుచుండెను. ఒకసారి విల్లమ్ము లను దీసికొని యెండుటాకులపై బాణములవిసరి ధ్వని కల్పించి, పక్షుల నెగరగొట్టును. మఱియొకసారి వడిసెలను రాయి లేకుండఁద్రిప్పి తాటికొన "ఛటేలు" మనిపించి పక్షులకు భయముఁ గలుగఁజేయును. గొల్లపిల్ల యైనను, పక్షుల నామె జంపక వానితో నీమె క్రీడించును! ఇంకొకసారి పక్షులతో సమముగా నామె యెగురఁజాలక తనయవ్యక్త మధురకంఠము నెత్తి, యథేచ్ఛముగపాడి, గీతముఁజేయు పక్షుల కానందముఁ గల్పిం చును. వింతవింతఁ గొల్పుపక్షులనేకము లచ్చట వివిధములగు మృదు మధురధ్వనులనంపి యాకసమంతయు నిచ్చనచ్చినట్లు వినోదించుచున్నవి. ఎన్నిపక్షు లెన్నివిధముల పాడుచున్నవి ? అందు లలితయొకర్తు! అందు వలననే యప్పటి జొన్నకంకులపై నాడుచుపక్షులు జేయురుతముల ననుమా నీబాలిక గీతముల నెవ్వరును వేరుపఱుపఁజాలకుండిరి. నూరుకాకులలో నొకకోఁకిల! మన లలితగీతము లాపక్షుల మధురకంఠధ్వనులకంటె మధు రమై తుదకాపలుతెరంగుల పాటలలో లీనమగుచుండెను.

ఊరేగింపు జరుగుకాలమున నెన్నిసంగీత జంత్రములుండును. ఊరే గింపునకు దూరమునందుండిన వారికిమాత్రమొక్క సన్నాయిమధురమైన రవము స్పష్టముగ వినఁబడుచుండును. కాని దగ్గరవారి కంతస్పష్టముగఁ దెలియదు.! లలితసమీపమునకు మనముపోయినచో శతసహస్రములైన యాపక్షుల కిలకిల ధ్వనులమధ్య మనకాలలితగీతము వినఁబడదు. బుది

మంతుల కారంగమునుజూచి నప్పుడాలోచించిచూచినచో పక్షులు లలిత కుమారినలె దీర్ఘగీతములఁ బాడలేక-యట్లొకటి వెంబడి మఱియొకటి పాడి శర్కరాఖండ తుల్యములగు తమగీతపుతునకలను, దీర్ఘగీతములను జేయు లంపుతో, నట్లుకిలకిలధ్వనులు చేయుచున్నవాయని తోచును. లేక లలిత కుమారి దయార్ద్రహృదయ,పరిపూర్ణయౌవనవతి, త్వరలో పెండ్లి చేసుకొ నినదికాదు; మనలనెప్పుడు కఠినమగురాళ్లఁ గాని, వాడియగు బాణములఁ గాని, చంపదు; మనమందరమామె కాసూర్యునితో బొమ్మలపెండ్లి చేత మని పక్షులన్నియుఁ జేరి మంగళధ్వానము లొనరించుచున్నట్లు తోచును! పలుతెరంగుల గీతారవములు పెచ్చుపెరిగిన, తాపామరపాలను బోలవల యునని, పక్షులు "తడతడ,, తమ రెక్కలెగరగొట్టుట—కంసాలిపక్షియుఁ బూరేడు పిట్టయుఁ తాళముదెబ్బలు వేయుట. ఇవియన్నియు వివాహతూ ర్యారవములుగా మాలేఖిని వినుచున్నది. అట్లు విని మీరు నెట్లిగాఁ జెప్పఁ జూచుచుండవలదని నివారించితిమి.

సాయంకాలము నాలుగుగడియలపొద్దువేళ సూర్యకాంతి యెట్లుం డును? అట్లేయుండెను! లలితశరీరముపై సూర్యుడు—కాదు సూర్యకిరణ ములు—క్రీడించుచుండెను. ఇటునటు కదలుచుండిన—అర్ధనస్త్రీధారిణి యగు లలితశరీరముపై--ముఖపద్మముపై—ముఖ్యముగఁగపోలములపై-- "తళతళ" మని సూర్యకాంతినయ్యాటలాడుచున్నది. అందువలననో— లేక లలితకు తగినభర్తలేడనియో—పక్షులు సూర్యు నామెకుఁ గల్పిత ప్రియునిగఁజేసి బొమ్మలపెండ్లి చేయుచున్నవి.

సూర్యకాంతియందు బంగరు ప్రకాశించును. అప్పుడు కలిగిన తళుకు సూర్యునిదా? బంగారుదా? ఏమో? కేవలము సువర్ణముకే చెం దవలయును! కానియెడల లలితకోమలశరీరముపై—కనకగాత్రముపై-- సూర్యకాంతి నాట్యమేలచేయవలయును? కృష్ణవర్ణయగు వనిత, సూర్య [illegible] సననంక గాడని భ్రమఁజెంది సువర్ణాభరణములను దాల్చి [illegible]

తనప్రక్కను మరలించుకొనఁ బ్రయాసపడును. ప్రయత్నించును. కాని మనలలిత నన్వేషించుచు భానుఁడు తాను నామెకడను వచ్చుచుండును. ఆమెకడ యాభరణము లెవ్వియునులేవు. ఉండుట కవకాశమునులేదు. కాని ప్రకృతికాంత లలితపుట్టినప్పుడెక్కడనైన బారవైచునను భయమున కావలయు నీనూతనాలంకారముల నామెకీమధ్య భయముతీరి యిచ్చినది. ప్రకృతి లలితకీయవలసిన సర్వాభరణముల నీవఱకే యొసఁగి యాదరించినది. లలితవానినెప్పుడును ధరించి నూతనవిలాసములఁ బ్రతిదినము ప్రదర్శించుచున్నది! ఆవిలాసములనుజూడ పక్షులకుఁగూడ నానందము జనించుచున్నది. అందమగుపక్షినిజూచి మానవుఁడెట్లు ప్రేమించకయుండనేరఁడో అట్లే మానవసౌందర్యమునుజూచి ప్రాణముగల తిర్యగ్జంతువులును ప్రేమించక యుండఁజాలవు. కాకున్నచో నన్నిపక్షులా లలితయున్నచోటుకు వచ్చియుండవు. సూర్యుఁడుకూడ నామెనే యన్వేషించుచు వచ్చుట మఱింత సత్యప్రకటనమునకు,మాయూహాలు బలమగుటకుఁ గారణమైనది. ఉచితవస్తువు నన్వేషించుచు మనముమాత్రమే మెచ్చుటకై సఁబోకయుండఁగలమా?

భూమండలమునఁగల తనరాజ్యమునందలి కన్యను, సూర్యమండలమునుండి కిరణములంపి, యలయించుచుండెననియో, నీకంటెకాంతివంతులు, ప్రతాపవంతులు, నీలోకమునమాత్రము లేక యుండలేదని ప్రకటించుటకో, చూచి లలితకుమారి నిర్ధారణము చేసుకొను నామెకడకు పదమనియో, శకుంతకిశోరములు కలకలధ్వానంబులు చేయు నాక్షేత్రంబు పొంతకుఁ గిశోరుఁ డరుదెంచుచుండెను. ఈపందెమునకు భానుఁడు భయపడి పర్వతములచాటునకు దిగిపోవుచుండెనా? కిశోరుఁడామంచెపైఁ సువర్ణప్రతిమనుబోలు శరీరకాంతులుగల లలితను, వెన్నెలకంటె విలక్షణమైనను సర్వవిషయములయందు నందు ప్రకాశమున——కాదు ప్రవాహమున——ఉపమాపధర్మములుగల సూర్యకాంతి యును మునిఁగియున్న——

సూర్యకాంతిచే రంగువేయఁబడిన—సూర్యకాంతి ప్రవహించుచున్న—లలితను, జూచెను.

వెన్నెలలోనో, సూర్యకాంతిలోనో, సుందరమగు తరుణి నిలువఁబడియున్నది. దానిని వర్ణించి యొక్క వాక్యమునో, పదివాక్యములో, వ్రాయుటకుఁ బ్రయత్నించుచుము. కుంచెగాని, కలముగాని, ప్రకృతి మహిమ నింతవఱకు వర్ణించుటలో జయముగాంచి యుండలేదు. అట్లు గాంచిన మరుచటిదినమున కవియుఁ జిత్రకారుఁడును బ్రపంచమున దైవములని యారాధన మొందుదురు. ఆంతర, బాహ్యప్రకృతుల, చిత్రించుచు కవులుపోవుచుందురు. అందెవరు బాగుగ, దగ్గరగ, సులభ గ్రాహ్యముగ చిత్రించెదరో వారు నేర్పరులు. వారినేర్పుననుసరించి వారు గావించిన, చిత్రించిన, కావ్యాదికములు సర్వజనామోదకంబులై, మానవహృదయమును గరగించును. లోకజ్ఞుఁడగుకవి, స్వభావమును కన్నులఁగట్టినట్లు, హృదయానందకరమగునట్లు చిత్రించుచు లోకపూజ్యుఁడగును. ఆప్రకృతి చిహ్నములు లేని కవిత నిష్ప్రయోజనము.

మఱియొకటిమాత్రము కలదు. చిత్రకారుఁడొక చిత్రఫలకము నొక భావమును ప్రదర్శన మొనర్చుటకు దలంచి జయప్రదముగ వ్రాయును. చిత్రకారుని భావమును గ్రహింపఁజాలక లోక మాతని చిత్రఫలకమును నిందించును. దానికి చిత్రకారుని నేమనవలయును? అతని తప్పేమికలదు? అట్లే కవిహృదయమును గ్రహింపఁజాలనివాఁడును, వ్రాసిన కవితయంతయుఁదప్పనును. కవియుద్దేశించిన భావమునందలి గుణదోషములను విమర్శన మొనర్చుట దోషములేదు. భావజ్ఞతాభావము గు విమర్శనము క్షమణీయముకాదు!

కేవలమొక ఛాయాప్రతిబింబయంత్రము (*Camera*) కను రెప్పపాటులో నద్దుకొను ప్రస్తుతరంగమును జూడ మాకుభయమగుచున్నది మాకలను విణుచున్నది. ఇది భయముకా దాశ్చర్యమని నుతి

నునఁ దట్టుచున్నది! సౌందర్యవతియగు బాలిక నాలుగుగడియల పొద్దువేళ నుండు మనోహరమైన సూర్యకాంతియుండుండ నిట్లుండు నని మాపాఠకు లారంగమును భావమునఁ దలంచినచో మాకలమున కించుక ధైర్యము.

పరాకున మాకుఁ గలుగు కష్టమును ప్రకటించిన యధికప్రసంగ మును మన్నించునంతటి దయార్ద్రహృదయులే మాపాఠకులని దలంచు చున్నాము. కారణము సరసులగు పాఠకుల కూహ్యమే!

ఐదవప్రకరణము.

"ఈబాణములెవరివి?"

తే. రమణి యిట్టికాంతాలోక రత్నమమర
జేసినవిధాత పనువుతోఁ జేర్పఁడేని
నాతని నిసర్గమధుర సర్గానుభావ
మఖిలభువనప్రసాధనం బగుటయెట్లు?

[రామరాజభూషణుఁడు]

లలితయున్న మంచె చేరువన కొంకమూలనున్న చింతచెట్టు నాధార పడియుంటఁ గిశోరుఁ డామెకుఁ జేరువుగ నిలువఁబడ వీలుగనుండెను. కిశో రుఁడు తలయెత్తి లలితకుమారినిఁ జూచెను. ఏమియు వ్రాయఁజాల కుంటిమి? మేమిట్టిపని కేల పూనుకొంటిమని భయము నొందుచుంటిమి! "ఆరంభింపరు నీచమానవు"లను, నీతికోవిదుల వచనములను స్మరించి పాఠ కులకు మఱల నమస్కరించి, మేమచ్చటఁ జూచిన సంగతుల నొకవిధ ముగ వ్రాయఁదలఁచితిమి.

ఆరంగమును జూచుటతోడనే మాకు "మన ప్రబంధకర్తలు వ్రా సిన వర్ణనలన్నియుఁ జాటువనియు, బ్రహ్మ లలితను జూచినచో నత

స్వతిని విడనాడుననియు, శివుఁడు పార్వతిని లేవఁగొట్టుననియు, కేశవుఁడు లక్ష్మికొఱకు రద్దు (Divorcelaw) శాసనమును తయారుచేయుననియు, మన్మథుఁడు తప మొనర్చుననియు, ఉత్ప్రేక్షోపమాద్యలంకారములతో నాల్గు కందపద్యములు, పది స్రగ్ధరాప్రాసయుక్త వృత్తములును వ్రాసి వేయవలయునని తలంచితిమి. కాని, యట్లుచేసియు మాపాఠకుల కారంగము చూపఁగలమని దృఢమగు నమ్మకము లేకపోవుటచేతను, కించిద్గాంధాభిమానినను పేరుగల «యేష్వండ్వైపట్లపరీక్షార్థియో» మాపై నొక విచిత్రశృంగార విమర్శనఖండనమండనమును వ్రాయుననియును, భయము జెంది యూరకొంటిమి! మేము ముసలిగ్రద్దలమని వారిచే నేల పిలిపించుకొనవలయును? కాని లలిత సౌందర్యవిషయమై మానమ్మకము మాత్రమంతియ.

సృష్టి కథినాథు లట్టిగతిని బొందెదరని వ్రాయఁదలంచిన మేమింతని నేమందుము? మానవుఁడు—కిశోరసింహుఁడే కానిండు—మనుష్యమాత్రుఁడు! పరాక్రమవంతుఁడైన నేమి? సౌందర్యవంతుఁడైన నేమి? కిశోరవయస్కుఁడయిన రాకొమరుఁడైన నేమి? అనేక సుందరవనితాదర్శకుఁడైన నేమి? «సౌందర్యరాసియగు గొల్లలలితనుజూచి యాతఁడు విస్మితుఁడయ్యెను.» ఇట్లు మేము వ్రాయుటయం దాశ్చర్యమేమియును లేదు. ఒక్కటి చూడుఁడు! సూర్యకాంతియందు ప్రచలితమగుచుండిన లలితకుమారి సౌందర్యమును వర్ణనకొఱకు వేరుపఱచుట కిష్టములేక నొక్క వాక్యముగ జెప్పి రసాభాసము కాకుండఁ గాపాడఁదలఁచితిమి. [illegible] రస్యముగ నుండదని మీరు మమ్ము నిందించినఁ బ్రయోజనములేదు. ఇదియె యాపె సౌందర్యవర్ణనము!

లలిత విల్లుతో నమ్ములనింకను విసరుచు తన వెనుకవైపున— కాదు ప్రక్కనే యశ్వముపై నిలువఁబడియున్న కిశోరుని పరధ్యానముగఁ జూచినది. తలవంచుకొనుట మఱచి యామెయు నాలనివైపునకే జూచెను.

యున్నది. అట్టి మాయాభిప్రాయమునంతయు మీకు విశదపరుపజాల నైతిని. లలితకుసుమపుంజ కిశోరుని కుసుమపుంజములలోఁ గలిసిపోయినవి. అటుల కూడదనినఁ జాలదు. కిశోరుని హృదయమున నింతవఱకు చిత్రితమై యున్న లలిత కోమలరూపమిప్పుడు మరియు దృఢముగ చిత్రింపఁబడినది. అది జరుగుటకుఁ బట్టిన కాలము పరిపూర్ణము ఇదివరకు ఛాయాప్రతిబింబ యంత్రము (Cameras) లయినను, మిక్కిలి తక్కువ కాలమునఁ బ్రతిమనద్దుకొను నద్దము కంటె మిక్కిలి తక్కువ కాలము! ఒక సెకను పాటులో సహస్రాంశ పరిమితమై యున్నది. అది ప్రకృతియం! కిశోరుఁడు, పులిపిల్లవంటి బాణములీబాలికయే పసియున్నదని మొదటినుండి యు తెలియుచుండెను. అది స్వప్నమువలెనె

లలితకుమారి కిశోరవీక్షణము లొందుటకుఁ గన్నుజనసమునై యుండెనో నేమో? మేము చెప్పఁజాలము. ఉంటినదో నాఁటిట్టిగ్రుడ్లను గురిపెట్టెను నా? కటాక్షవీక్షణములు కన్నుచుకను లెట్లుగును? వారిస్వభావసృష్టిదే మైనను లలితకుమారి మనోభావములను మరల్చుకొనఁజాలదు. ప్రాణ మొకరి శరీరమున గుర్తింపఁదో నవసీయమునకు నాత్మకే బాధకలిగియుండును. వారు హృదయములను మరగించుకొని బాధ కలుగని యట్లు చూచునే యుండిరేమో? వారిసౌకర్యములు లగ్నమైనవి. హృదయములుగూడ లగ్నమైనవా? ఎవరు చెప్పఁగలరు? కాని సర్వసృష్టికి మూలమైన ప్రణయలతలకు మూలమ్ములే బీజములనట కలంకారశాస్త్రజ్ఞు లంగీకరించినదో నచ్చట—నామూలమ్ము లట్టిబీజములు మాత్రమై యుండెను. అట్లు వారెంతకాల మెదురెదురుగ జూచుకొనుచుండిరో మేము నిర్ణయింపఁజాలము. కాలమునుగురించి వారికే లేనిచింత మన కేల? వారి నేత్రములు బాష్పపూరితములైనవి. మూలములనుబీజములకడ నీరు గలిగినది. ఫలిత మంకురములే! ఏమియంకురములు? ప్రేమాంకురము లని చెప్పవలయునా?

కొంతవడికి కిశోరుఁ డొకనిట్టూర్పుఁ బుచ్చి పులిశిరమునుండి దీసిన తనచేతియందున్న బాణములంజూచి బాలికామణీ! «నీవెవ్వరిదానవు?" అని ప్రశ్నించెను. లలితకుమారి యించుక మరలి «నే నెవ్వరిదాననైన నేమి?" అని ప్రత్యుత్తరము ప్రశ్నపూర్వకముగ నొసఁగెను. ఇంతలో నామెహృదయమున లజ్జాభావము లుదయించినట్లు వదనమున నగుపడి, మరల చిరునగవుతో నవి మాయమైపోయెను. వారిరువురి హృదయముల యందలి భావములును జీటికి మాటికి నద్భుతపరివర్తనల నొందుచున్నట్లు ప్రతినిమిషమునందును వ్యక్తమగుచుండెను. ఆమార్పు నచ్చటఁ జూడ గలవా రేరి?

కిశో—చెప్పకూడదా ?

లలి—నే నెవ్వరిదానను గాను.

కిశో—అవివాహితవా ?

లలి—(తల వంచుకొనును)

కిశో—కన్యకామణీ! నీ విట్టి కష్టకార్యమునం దేల నియోగింపఁ బడితివి ?

లలి—పంటను సంరక్షించుటకు.

కిశో—నీవే యీపని చేయవలయునా ?

(ప్రశ్న లొనరించినపిమ్మట కొంచె మాలస్యముగ లలిత ప్రత్యుత్తర మిచ్చుచుండెను.)

లలి—చేసిన దోషమా ?

కిశో—ఆ! దోషమే! ఈదోషకార్యమునకు నిన్ను నియోగించి నవా రెవరు ?

లలి—దోష మెట్లగును ?

కిశో—(చిరునగవుతో) నోరులేని పక్షులను బెదరించి వాని యాహారమును జెడఁగొట్టుట దోషముకాదా ? అట్టిపనికి నీవంటి విలాస

పతి మృదుహస్తము లుపయోగపడవచ్చునా?

లలి—మీరు రాజపుత్రులవలె నున్నారు? (లలిత కొంచెము నవ్వు నాపుకొనవలసి వచ్చెను.)

కిశో—నిశ్చయమే!

లలి—అట్లయినచో సాధువులగు ప్రజలు కష్టపడి నేల దున్ని సంపాదించిన విత్తమును దొంగిలించునాతఁడు దొంగ!

కిశో—అవును.

లలి—బలవంతముగఁ దీసికొను నాతఁడు బందిపోటుదొంగ!

కిశో—అవును.

లలి—అట్లయినచో రాజు లట్టిఘోరకృత్యముల నేల చేయుదురు? అంతఃపురములయందు మృదువగు హంసతూలికాతల్పములపై శయనించుచు, సుకుమారశరీరులగు రాజకుమారు లట్టిఘోరకృత్యములకుఁ గడంగుట మిక్కిలి శోచనీయముకాదా?

కిశో—మే మట్లు చేయము! అదియా—పన్నుల విషయమా? (నవ్వి) ప్రజాసంరక్షణకొఱకు రాజు సుంకములఁ దీసికొనును.

లలి—ఏమ్మట్టు రక్షణమగునో లేదో? ముందు భక్షణమగుచున్నది! రాజుల క్షేమమే పరుల చేతులయం దుండుటచేఁ బ్రతిదినము హాయిగ నిద్దురనైనఁ బొందఁజాలనివారు ప్రజల నెట్లు పోషింపఁగలరు?

కిశో—ప్రభువు లేనియెడల పరిపాలన మెట్లు? (అని లలితకుఁ దన చేతియందున్న బాణముఁ జూపెను.)

లలి—పరిపాలనమువలన ప్రజల కేమిలాభము?

[illegible]—క్షేమము.

[illegible]—క్షేమముకొఱకు పన్నులు పుచ్చుకొనవచ్చునా?

[illegible]నియెడల పరిపాలనము జరుగనేరదు.

[illegible]యినచో నట్టి పరిపాలకులకొఱకే నేనిట్టి దుష్కార్యము జే[illegible].

కిశో—అది యెట్లు?

లలి—గింజలు పక్షులకు విడిచిపెట్టినచో మేము పన్నులు చెల్లింపం జాలము. మారాజు భోజనము లేకయుండును.

కిశో—మీరాజుపైఁగల కిరుణకు నేనెంతియు సంతసించితిని. కాని రాజభక్తివలన నీవు సాధుజంతువుల కపకార మొనర్చుచున్నావు. ఆదోషము నీదగును.

లలి—అట్లయిన నేను దోషమునే చేయుచుంటినందురా?

కిశో—ఆహా! నీబుద్ధిపూర్వ—"

లలి—అట్లయిన నిక నీపని మానెదను. (అని లలిత కిశోరుని దరిదగి వచ్చెను.)

ఇంతవఱకు పరిహాసముకొఱకు సూర్యుని పెండ్లికొమరునిగ నుంచి వివాహము జేసినపక్షు లిప్పుడు తమలలితకు పెండ్లియైనదని, యొక్క నాఁగ కంకులపై వాలి పెండ్లిభోజనము లారగించుచున్నవి! అంతియు నానంద మయమై యుండెను. వారాపక్షులను భయపెట్టఁదలఁచి యుండలేదు. లలిత యాదరిప దగివచ్చి కిశోరుని కంచుకదూరమున నిలువఁబడి యుండెను.

కిశో—ఆహా! నీబుద్ధిపూర్వకముగనే నీవీపని చేయుచుండినచో నీదోషము నీదేయగును. నిన్నారలు నియమించియున్నచో నీదోషము వారిది. నేను చూచుచు నివారింపకున్న నిక పైదోషము నాది. కాని నీవేల మంచెదిగి వచ్చితివి?

లలి—మీరు రాజపుత్రులు గౌరవనీయులు. మీ కోరికలను మాటల నడిగి పోవుచుండిన నేను దిగ నవసరము లేదు. మఱియు మీరు దోషమును చెప్పుకార్యమును నే నేల చేయవలయును? (అని నవ్వి తల వంచును.)

కిశో—అట్లయిన మీరాజు పస్తుపడి యుండునేమో? నిన్నితరు లెవ్వరిక నియోగించిరా?

లలి—అవును. ఇతరులవలననే నియమింపఁబడితి.

కిశో—ఎవరివలన ?

లలి—ఆకలివలన !

కిశో—నీయాఁకలి పక్షులఁ దోలినఁ బోవునా?

లలి—పోదు.

కిశో—అయిన నీవేల పక్షులను బాధించవలయును?

లలి—ఇతరులచే నియమింపఁబడి యుంటవలన!

కిశో—నీవు సేవకురాలవా?

లలి—కా—అవును.

కిశో—ఎవరికి ?

లలి—బీదతనమునకు.

కిశో—నీ వెవ్వరిబాలికవు?

లలి—బీద—బాలికను.

కిశో—ఆబీద—యెవరు?

లలి—బీదతనమే!

కిశో—అపని పేరు.

లలి—చూచిన మీకుఁ దెలియును.

కిశో—బీదతనమును జూచుట యెట్లు?

లలి—ఆతనిపుత్రికనగు నాయాకారమువలనను దుస్తులవలనను.

కిశో—దుస్తుల కేమి లెమ్ము? నీవాకారమున బీదకన్యకవా?

లలి—(తల వంచుకొని) ఆకారమున భాగ్యమున్న నా కేమి లాభము? నా కు పరిదన్న యోగ్యమా? యోగ్యమైననేమి! నాయాఁకలి పోవునా ?

కిశో—బాలికామణీ! ఆకలిని పోఁగొట్టువాఁడొకఁడుకు వచ్చెదవా ?

లలి—కుక్షిని నిర్వహింప నాత్మను వరితంత్రము చేయఁజాలను.

—పరిచర్యలు చేయనక్కరలేదు.

—లేకున్న వారికి నేనేమిప్రయోజనము?

—నీవు వచ్చిన నీకేమిష్టము?

లలి—మాతాపితరులను విడిచియుండవలదా?

కిశో—వారినిగూడఁ దీసికొనిపోవచ్చును.

లలి—వారిట్లురారు.

కిశో—వారెవరు? నీజనకుఁ డెచ్చటనున్నాఁడు?

లలి—(అంగుళీయముతోఁ బొలమున కావలప్రక్క రాజును చాటున పనిచేయుచున్న తండ్రిని జూపెను)

కిశో—ఆతఁడు మీజనకుఁడా?

లలి—అవును.

కిశో—ఈబాణము లెవరివి? (బాణములను జూపెను.)

లలి—(నవ్వి) తెలియును.

కిశో—నీకు ధనుర్విద్యయందు ప్రజ్ఞకలదా?

లలి—(ఊరకొనెను.)

కిశో—నీ వెన్నిబాణములను వైచితివి?

లలి—ఎప్పుడు?

కిశో—పులిపై.

లలి—అచ్చట నుండెనది మీరా?

కిశో—అవును.

లలి—రెండుమూడుబాణములు.

కిశో—బాలికా నీపేరెవరు?

లలి—నాపేరువినిన మీకేమిప్రయోజనము?

కిశో— స్మృతియుండును. ప్రాణదానము చేసిన బాలిక నామము నేనెఱుఁగవలెను కదా?

లలి—లలితకుమారి—

కిశో—లలితకుమారి! లలితకుమారి! గొల్లపిల్ల-నీతండ్రి పేరేమి?

లలి—గొల్లనందుఁడు.

కిశో—కాపురమెచ్చట?

లలి—సువర్ణపురముకడనుండు గొల్లపల్లెలో!

కిశో—నీ వెన్నిదినములనుండి యీవిద్య నేర్చితివి?

ఇంతలో నందుఁడు క్షీరసంగ్రహణమునకుఁ గనిపెట్టియుండుట బాలిక చూచెను.

లలి—ధనుర్విద్యయందు నాకింతగాఁ బ్రవేశములేదు. మఱియు గొల్లపిల్లల కీవిద్యయేల?

కిశో—రాజపుత్రుని సంరక్షణమొనర్చిన నీశక్తిని నీవేలనిరసించుకొనెదవు.

లలి—(మాటలాడలేదు.)

కిశో—లలితా! నీయుపకారమును మరువఁజాలను. నేటికిది తీసికొనుము. (అని రత్నహారమును దీసెను)

లలి—ఎందుకది? (అని లలిత తొలఁగెను)

కిశో—బహుమానము!

లలి—రాజపుత్రుఁడు గోపబాలిక మెడయందు హారములేయ వచ్చునా? మఱియు గుడిసెలయందుండు మాకారత్నహారములేల? నే జేసిన యీస్వల్పకార్యము బహుమానముల కాసపడికాదు! యీస్వల్ప కార్యమునకు—

కిశో—కలికీ! ఈఖడ్గమునైనఁ దీసికొనుము. (ఒకయుంగరము ఖడ్గమునిచ్చెను)

లలి—ఈయుంగరమేల?

కిశో—ఏకాంతామణి వేఁట్పంపిన బాణమువలన నీరాజపుత్రుని

ప్రాణములు నిలిచియుండెనో, యావేళ్ళలో నొకదానిపై నీయుంగర మెల్లకాలము నుండునట్లుచేయుటకు భగవంతుని ప్రార్థించుచున్నాను.

లలి—అట్లొనర్చిన మీ కేమిలాభము?

కిశో—సంతోషము.

లలి—మీకంతసంతోషజనకమైనచో నాకిష్టము నింక—(ఇంక చెప్పలేక లలిత తల వంచుకొనెను. ఆమె బింబాధరముపై మందహాసము మొలచిన ట్లగుపడెను. ఇంతలో నందుడు లలితను కేకవైచెను).

కిశో—(లలితను సమీపించి) ఈయుంగరము నీవ్రేలికిఁ గృతజ్ఞుఁడను స్వహస్తములతో నలంకరించుటకు సమ్మతింపవా?

లలి—(కొంచెము నవ్వుచు తలయెత్తిచూచుచుఁ గొంతవడికి) ప్రజలు రాజుల సేవకులు కదా! కాని—తండ్రి పిలుచుచుండెను. (అని వెడలిపోవుచుండెను).

కిశో—"బాలికా! దీనిని తీసికొనుము" అని ఖడ్గము పిడికికట్టియున్న పట్టుత్రాళ్లయం దుంగరమును కట్టి బాలిక కిచ్చెను. ఉంగరమునుగట్టుట బాలిక చూడలేదు. లలితకుమారి సిగ్గుతోఁ గూడిన భయమునొందుచు నదిస్వీకరించుటకు భయమునొందుచున్నను వణకుచున్న యామెహస్తము దానంతటనదియే రాకొమరుని ఖడ్గముకడ కేగెను. ఆతఁడు వెట్టిచూపులతో ఖడ్గము నామెకిచ్చి—మరల రెండుమూడుదినములలో వచ్చెదనని చెప్పి—వెడలిపోయెను. లలిత తండ్రిపిలచినదికూడ మఱచి పోవుచున్న కిశోరుని వైపునను, తనచేతియందున్న ఖడ్గమువైపునకును, జూచుచు నిలువఁబడి పోయెను! తుదకామె కాఖడ్గమునకుఁ గట్టినయుంగరము కనఁబడినదా? ఈవిధమప్రణయ బీజముల ఫలితమేమగును?

ఆజ్ఞాప్రకరణము.

“పట్టము హస్తిచేసెను.”

క. పసిపసి దిశముఖదేశ
పసనికి నింద్రాదిదిశజ పాలురు లీక నీ
ముసలన్నిజరాజ్యగమా
పసిపుల మానవులగినారు ప్రజ్ఞపాణీ!

[అయ్యలరాజు రామభద్రుడు.]

సువర్ణపురమున పెద్దపర్వతముగలదు. ఆపర్వతముపై నున్న కోట యిప్పుడు పాడుపడియున్నది. పర్వతపాదమున శిలానిర్మితమగు పెద్దగృహ మొకటి యున్నది. దాని చుట్టును బంకమట్టిసహాయమున పాషాణముల తో నొకచిన్నకోటవలె బురుజులతో నొకప్రాకారముండెను. ఆప్రాకార మధ్యమునఁగల యీగృహమునందే ప్రస్తుతము విజయవర్మ ఠాణా దారును, ఫౌజుదారునై యుండెను. అప్పటికే మహమ్మదీయప్రభుత్వ సంపర్కము కలిగియుండుటచే దేశమునందలి మనుజుల యాచార వ్యవ హారములయందును, భాషయందునుగూడ నొకవిధముగ మహమ్మదీయ సంపర్కము కలుగుచువచ్చెను. అప్పటి యుద్యోగస్థుల పేరులుకూడఁ (ఢిల్లీప్రభుత్వమునందలి భయముచేతనేమి, గౌరవము చేతనేమి, గొప్పగఁ దలచుచుండుటచే) మహమ్మదీయుల వాడుకపదములతోడనే పిలచు చుండిరి. అతిరథుఁడు, మహారథుఁడు, సేనాని, యని పిలుపించుకొనుట కంటె నధికారులు ఫౌజుదారు, ఖిల్లాదారు, మొదలగు తురకపేరుల కాశ పడుచుండిరి. విజయవర్మ పలువురు సేవకులను తన్ను ఠాణేదారని యొరు లతో చెప్పినందుకు శిక్షకూడ యొనర్చియుండెను.

"పూర్వము రాజులు, రాజప్రతినిధులు, కూడ దర్పమధికముగ కోరుచుండిరి. అది హిందువులకే మిక్కిలి ప్రియము. అది మహమ్మదీయుల కాలమున వచ్చిన విషబీజము"ని కొందఱు చరిత్రకారులు చెప్పెదరు. ఇందలి సత్యాసత్యములు తెలిసికొనవలసినదే! జయవర్మ "కచేరీ" సావిడియందు రత్నకంబళముపై సుఖాసీనుడై యుండెను. కొంచెము దూరములో రెండాముదపు దీపములు మిణుకు, మిణుకు, మనుచు వెలుగుచుండెను. ఒక సేవకుడు రంగులవీవనతో విజయవర్మ వెనుక నిలుచుకొనియుండెను. మఱియొకడు పాదసేవ యొనర్చుచుండెను. దూరమున నలువురు లేఖకులు దస్తరములు కట్టి, పనిచాలించి, నడుములు కట్టుకొని, కృతాంజలులై, విజయవర్మ సెలవునకై వేచియుండిరి.

వారల నందఱ త్వరగ పొమ్మని శెలవొసగెను. నేటికి బ్రతికితిమని లేఖకులు తమలోతాము గుసగుసలాడుకొనుచు బోవుచుండిరి. కులభ్రష్టులై, మహమ్మదీయ మతమును బలవంతముగ స్వీకరించిన యిరువురు సేవకులు కొంచెము దూరములో విజయవర్మ యాజ్ఞకొఱకు చేతులు కట్టుకొని నిలువబడియుండిరి. అంతట విజయవర్మ "అస్మాన్! నందుని తీసికొనివచ్చితివా?" అని యడిగెను. అందులకాతడు "హుజూర్! చావడిలో నిలువబెట్టివచ్చితిని"యని చెప్పెను. "అయ్యో! నాతో చెప్పనైతివేమి?" అని విజయవర్మ యనెను. "చిత్తము! ఘుమస్తా సాహేబులున్నారని చెప్పలేదని" మహమ్మదీయుడనెను. అతడు స్వీకరించిన క్రొత్తమహమ్మదీయ మతముచే ప్రతియక్షరమునకు క్రొత్త వత్తుతెచ్చి 'ఘు, ఖ, ష్మ,' యని వికారముగ మాటలాడుట క్రొత్తవారికి వింతగనుండెను. విజయవర్మ "కచేరీ" చావిడియందున్న జనులనందఱను పంపివేసి, నందుని లోనికిరమ్మని చెప్పెను. అప్పుడస్మాన్‌ఖాను మహమ్మదీయుడు నందుని విజయవర్మ యొద్దకుదెచ్చి నిలువబెట్టెను. నందుడు సవినయముగ లోనకు బ్రవేశించి విజయవర్మను తన్నుపిలచిన

కారణ మడిగెను. నందునిపన్నంతయు నదివఱకే వసూలై యుండుటచే నాతనిపై నిందమోపుట కేమియుఁ గారణములేక "ఓరీ! పెద్దగొల్లా! ఏమిరా? ఇట్లు వచ్చితివి" అని విజయవర్మ యడిగెను. "మీరు వర్తమాన మంప నేవచ్చితిని" అని నందుఁడు బదులుచెప్పెను.

విజ—ఈసంవత్సరము పంటలెట్లున్నవి?

నందు—బాగుగానున్నవి. కాని జొన్నచేలకు తెగుళ్లు! ఫలిత మిప్పుడు చెప్పుటకు వీలులేదు—గాలితిరిగినచో—

విజ—ఈసంవత్సరము కూతురు వివాహమొనరించెదవా?

నందు—(అదరిపడి) అయ్యా! అది నాకుటుంబవిషయము—

విజ—మేము వినకూడదా?

నందు—మావంటి గొల్లలవిషయము మీకేల?

విజ—మీరేమి తక్కువ కులమా? కృష్ణుఁడు గొల్లవాఁడు కాఁడా?

నందు—నక్కయెక్కడ దేవలోకమెక్కడ? కృష్ణుఁడు గొల్లల యింట రాచకీయములగు కారణములచే పెరిగినంతమాత్రమున గొల్లఁడగునా?

విజ—మీలలితయు నట్టిదే!

నందు—(విషణ్ణమునొందిన మొగముతో) సెలవైనచో పోయెదను.

విజ—వివాహమెచ్చట నిశ్చయించితివి? కాని దినములు! తురకల యలజడు లధికముగ నున్నవి.

నందు—దేవర ముందు తెలిసికొనఁగలరు. మఱియు తగిన సంబంధము దొరకువఱకు నా బాలికకు వివాహము చేయనెంచలేదు. మీకు చెప్పుచుంటిని. మీరు ప్రభువులు! నాతనూజాత విషయమిక నెన్నఁడును నావద్ద ప్రసంగింపవలదని ప్రార్థించెద!

విజ—నేజెప్పునది వినుము. మంచిసంబంధ మొకటియున్నది. ధనవంతుడును, రూపవంతుడును!

నందు—అయ్యా! నాకొామరితవిషయము మీ.కేల?

విజ—తురకలచే జిక్కులుగలుగునని చెప్పుచుంటిని. మాబోం ట్లయాధీనమందున్న నీకూతునకు లోటుండదు. మహమ్మదీయుల భయ ముండదు. పన్నులవిషయమా? ధనవిషయమా? నీకు సంపూర్ణస్వాతం త్ర్యము! ఆలోచించుకొనుము.

నందు—అయ్యా! నాకుటుంబగౌరవమునకు లోపమువచ్చుపలు కుల నే విననొల్లను. ఇంక నిట్టిప్రసంగములు—

విజ—నేను శాస్త్రవిధిగ క్షత్రియుడనయ్యు నీబాలికను వివాహ మాడెదను. ఇంక నభ్యంతరమేల? నీయభి—

నందు—(కోపము నభియించుకొని) సెలవైన బోయెదను.

విజ—నీబాలిక సౌందర్యవతి. యౌవనవతి! నన్నాకర్షించినది. ఆమెరూపమునకు నాకులము—

నందు—అయ్యా! మీపలుకులను నేను వినజాలను. నన్ను పరిభవించుటకే మీరు పిలిపించినచో తత్కర్తలయినురులతో నా ప్రాణ ములిచ్చుట విడిచెదను! సంబంధము వెట్టిగొల్లడని పిచ్చిప్రసంగములు లొన ర్చుట వాడిగాదు. పిల్లియైనను మిద్దెలో పెట్టి కొట్టిన—నాకులగౌరవము—

విజ—క్షత్రియులకిచ్చుట కులగౌరవలోపమా! పిచ్చివాడా! వెట్టి గొల్లడవే! నీపకారాయయింత నీకునుకలదు. నామాటవినుము. నీతనూజా తను నాకుటుంబమునభార్యగా స్వీకరించి పట్టమహిషిని చేసెదను?

నందు—అయ్యా! శరీరములు శాశ్వతములుకావు. ఇట్టి ప్రసం గములేల చేసెదరు? మీయధికారమునుండలి మనుష్యుడనని మీరిట్లు నన్ను తూలనాడుట ధర్మముకాదు; పైన ప్రభువులుకలరు; దైవ మున్నాడు; అధికారము లశాశ్వతములు. బ్రతికిన నాల్గునాళ్లు లేవిధ

ముగ బ్రతికి యధికారాంతమున మంచివాఁ డనిపించుకొనుట దుర్ఘటము. మీరు నాకుమార్తెను వివాహ మాడఁదలంచుట మీకును మాకును కూడ నిందాస్పదము. దయయుంచి నాకుసెలవిండు. లేనియెడల నన్ను మని పరాభవించిన ఫలితమునకుఁ బశ్చాత్తాపమొందినను లాభముండదు. నన్నేల బయటకీడ్చెదరు. నాబ్రతుకు నన్ను బ్రతుకనిండు. నామనవి వినుఁడు.

విజయవర్మ మఱికొంతసేపు ముచ్చటించియుఁ బ్రయోజనము లేకపోవుటయేగాక, పాకము ముదురుచుండుటను గనిపెట్టి నందుని పొమ్మని దీర్ఘవిచారముతో లోనికిఁ బోయెను.

ఈసమయమునకే పొలములో లలిత కిశోరసింహునితో మాట లాడుచు కాలము మఱచియుండెను. గొల్లదైనను సరియే లలిత విలాస వతియు, లలిత కోమలహృదయయు నని యెఱిగి లలితకుమారినే పెండ్లి యాడుదునని రాకొమరుఁడు నిశ్చయించుకొని, క్రమముగ నామె స్నేహ లాభముల నానందించుచుండుట తెలిసినచో లలిత కెంతయానందకరము!

ఆలస్యముగ వచ్చుచున్న లలితకు నందుఁ డెదురుపోయి, రాకొమ రుని, యశ్వముతో మెల్లగివచ్చుచున్న బాలికను జూచి "అమ్మా! ఇంత యాలశ్యమేల?" యనుచు నెల్లసాధారణ ప్రశ్న నొనరించి, యామె చెప్పవింత సమాధానమును వినకయే, విజయవర్మను దలఁచుకొనుచు నింటికి నడచుచుండెను. కిశోరుఁడు నందునిఁజూచుటతోడనే నిలిచిపో యెను! లలిత, తండ్రివినుచుఁ డెనని యించుకలజ్జాభారమున యుక్తితప్పిన తనసమాధానములకు తానే ముగ్ధయై, నందుని వెనుక నచ్చుచుండెను. ఇంచుక దూరమునుండి వచ్చుచున్న రాజపుత్రుఁడు మెల్లగ వెనుకకు మరలి లలిత చూపులచే నావెన్నెలలయందే సెలవుగైకొని, సింహానగరము నకు వెడలిపోయెను. నందుఁడు లలితయు నింటికిఁ జేరిరి.

ఏడవ ప్రకరణము.

—⁂—

"బాలికనుఁ బట్టియిచ్చిన చాలును"

సీ. కలపుండ్లు గిలిగించి తను బ్రతికించెగా యడవిలో గాపాతుం డైనదిచ్చి
కన్నబిడ్డకు కన్న గారవంబున జన్న మిచ్చెగా నిచ్చలు నింటిలోన
గ్రాసవాసోక్లేశ కళ్మలత్వము నొంది యాసక్తి జెనిచెగా యనుదినంబు
గురువుగా వేల్పుగా గూర్చి చుట్టముగా భావించి కొలిచెగా భక్తి యుక్తి
గీ. అట్టి యెడ్డా రెడ్డి యింటికి నెగ్గుచాల
జేయు గుడి నుండి గుడి త్రాళ్ల దీయుకరణి
గపట నట నాటకుండవు తాంట గట్టుబోయ
రాయ జామేయ సాయక మాతభీతి.

[తెనాలి రామకృష్ణుఁడు]

"విజయనగర రాజబంధుఁడే కదా! రాజభయమాత్ర నిరంతరంగా లేదు. ఆతఁడు నిర్భయముగ, నిరంకుశముగఁ, బరిపాలించును. మీరాతనితో నింతవఱకు భద్రముగనే వ్యవహరించుచు వచ్చిరి. ఇంక సందేహమేల? నిరాక్షేపణగా రహస్యాలోచన మొనర్చుఁడు." అని రామసింగు ఖాన్ జహాన్ మహమ్మదుతో చెప్పుచుండెను.

ఈఖాన్ జహాన్ సువర్ణపురమునకు నదికి క్రోశముల దూరము నందుగల సుల్తానాబాదుకోట కధికారి. ఈతనికి ఖిల్లాదారుఁడని వ్యావహారిక నామము. సుల్తానాబాదుకోట బలిష్ఠమైనది కాకపోయినను, భయంకర మైనది. పెద్దది కాకపోయినను, పెక్కుయుద్ధములయందు పేరుగనినది. ఇది అల్లాయుద్దీన్ చక్రవర్తి రాజ్యమునకుఁ బొలిమేరయందున్నది. ఒక వేయి ఫౌజు (సైన్యము) న కధికారమైన ఖాన్ జహానుని నివసించుచుండు ముము. ఇతని బాహుబలమాత్మ సాత్త్వికసంబంధమేమియు లేదు. ఈతని పరివారము విశ్వాసయుతులు, రాజసేవకులు వెలది యనేక లాము ఖిల్లేదా లల

జనపదములను విడిచి సింహానగర ప్రాంతముల గల పల్లెలయందు జేరియుం డిరి యీరాజపుత్రసైనికులు. ఇప్పుడీకోటలో రామసింగను న్వాబా షితో ముచ్చటించుచు వినోదమునందు దినమును సుఖాసీనుడై యుండెను.

ఖాన్ జహాను రామసింగు మాటలు విని "మంచిదె! రేపురాత్రి రమ్మని వార్త పంపుము. ఈపని యెనుగంతయు రహస్యముగ నుండవల యును. కాని యూరాజు మనలను మోసగించడు కదా! మహేంద్ర సింహునితో నెట్లయిన కలహము పెట్టుకొనుట మంచిదికాదా? మన వాండ్రనేకులు పోయి దొంగతనములు, బందిపోటులు, చేయుచుండిరను, రాజునకు బలశక్తి లేకుండ బ్రజలే వారినెదిరించి పోరాడుచున్నారు. ఈహిందూరాజ్యములయందలి ప్రజలు మిక్కిలి మొండివాండ్రు. ఆయు ధసహాయము లేనివారలు సుశిక్షితులైనచో మా సైనికులను, వీరలు ప్రాణ ములకైన వెరువక యెదిరించి పోరుదురు. కావున విజయవర్మసహా యము మనకత్యవసరము—

ఇంతలో నొక మహమ్మదీయ భృత్యుడు ప్రవేశించి విజయవర్మ వచ్చెనని చెప్పెను. "నేడే వచ్చెనా? ఇంతపట్టపగలు—నిశ్చయముగ— మనకార్యమంతయు చెడగొట్టును కదా! రాజునకీతడు దాసిష్టుడైనచో నింతపగటివేళ యెట్లువచ్చును?" అని రామసింగు నడిగెను.

రామ—రానిమ్ము! చూతము ఆతనివాలకము.

ఖాన్—లోనికి తీసికొనిరమ్ము (అని భృత్యునితోం జెప్పెను.)

అంతట భృత్యుడుపోయి విజయవర్మను లోనికి బంపుట కనుజ్ఞయిమ్మని బాహిరకునితోం జెప్పెను. అప్పుడొక వృద్ధుడు లోనికిం బ్రవేశించెను.

ఖాన్—నీవెవరు? విజయవర్మయేడి?

వృద్ధు—(తనముసలిగడ్డము తీసి) "నేనే విజయవర్మ"నని నవ్వెను.

ఖాన్—(ఆశ్చర్యమునొంది) హిందువుల కుపాయములు తెలి యును. వారివి యుపయోగించరు. నీవు నిశ్చయముగ పగవైనను, బుద్ధి

మాతులనుకూడ కండ్లలో దుమ్ముపోసి రాగలవు. ఇంతపగలెట్లు వచ్చెదవని యాశ్చర్యపడితిని—

పిమ్మట విజయవర్మను కూర్చుండుమని ఖానుఁ డాజ్ఞాపించెను. ఒండొరులు క్షేమసమాచార సంప్రశ్న మొనరించుకొనిన పిమ్మట ఢిల్లీ చక్రవర్తిని గురించి కొంతసేపు, సుల్తానాబాదుకోట సమాచారములను మఱికొంతసేపు, లోకాభిరామాయణ మింక కొంతసేపు, నిశ్చింతగా మాటలాడుకొనిరి. పిమ్మట సింహనగర సమాచారముల లోనికి దిగిరి. వారెంతసేపు మాటలాడినను, మహేంద్రసింహుని మంచికార్యములు దురాగతములనియు, గర్వముగలవాఁడనియు, కోపము ముక్కుపై నుండు ననియు, రాజదర్పములేని హీనుఁడనియు, ఢిల్లీశ్వరు నతిక్రమించి పాలించు చుంటివని యతిశయ మనియు, పొగరు తగ్గింపవలయుననియు, నేమేమియో మాటలాడుకొనిరి. ఆసంభాషణము వినుట మాకే కష్టజనకముగ నున్నది. చదువరుల కేల శ్రుతపఱచవలయును? తుదకు వారు మనకు వలసిన యీక్రిందిమాటలలోనికి దిగిరి.

ఖాన్—మీరు చెప్పినప్రకారము కిశోరసింహుని బట్టి యిచ్చినచో తప్పక మీకాకన్యను వివాహమొనరించెదను.

విజ—వివాహమేల? కన్యను పట్టియిచ్చిన చాలును! కిశోరుని పట్టుకొనుటయెంత? ఆతఁ డెప్పుడును వేటకని యరణ్య సంచారమునందే మునిగియుండును. మీరాకన్య నీలోపుననే పట్టి తెప్పించవలయును. మరల వివాహమైనచోఁ బ్రయోజనముండదు.

ఖాన్—మీరు కన్యను మావలె 'నిఖా' కట్టుకొనరా? కేవల ముంచుకొనుటకేనా? వివాహమాడిన మంచిదికాదా?

విజ—అది మాజాతికన్యకాదు. గొల్లది!

ఖాన్—అయిననేమి? 'నిఖా' కట్టుకొనినచో నేజాతిదైనను భయములేదు మా లో!

విజ—న్యాయాచారములు వేరు.

ఖాన్—మంచిది. మనము కిశోరుని పట్టుకొనినను మహేంద్రుడు లొంగఁజేనో? నేనిదివఱ కెందఱిపుత్రికలను చౌసాలయమునుంచితిని. మనము రాజ్యమే స్వాధీనమొనర్చుకొనుట మంచిదికాదా?

విజ—రాజ్యము సులభముగ స్వాధీనమగునా?

ఖాన్—మీ సేయు సైన్యము నాసపుత్రికలకడ నిష్ప్రయోజనము.

రామ—దేవరకొక మనవిచేయుచున్నను. మన మీతని సహాయమున రాజ్యమునందలి విషయములను దెలిసికొని నెమ్మదిమీఁద కార్యమొనర్ప వలయును. ముందాతనికోర్కె దీర్చుట మంచిది.

విజ—రామసింగుగారేమనుచున్నారా? మీరు మాత్రమెఱుఁగరా? సువర్ణపురదుర్గమును ముట్టడించినప్పుడు నేలకూలిన మహమ్మదీయ సైన్య—మహేంద్రుని సైన్యముకడ—నిష్ప్రయోజనము కాలేదా? మీరు నన్ను మన్నించవలెను. మీక్షేమమునకొఱకు చెప్పుచుంటిని. కాని మహమ్మదీయ సైన్యమును నిందింపవలెననికాదు.

ఖాన్—అది మాకుఁదెలియును. మఱియుఁ బరిస్థితమున్న మా సైన్యము సుశిక్షితము. ఎట్లయినను పౌరుషమున కోట నాక్రమించినవో ఢిల్లీశ్వరునకుఁ దెలిసినకీర్తి! మనకెంతపేరు! మఱియును మనకు స్వాతంత్ర్యముగూడ రావచ్చును. మీరైన యోజించుఁడు.

విజ—సువర్ణపురదుర్గము మీకు చిక్కినను లాభములేదు. అది శిథిలమైయున్నది. సింహపురదుర్గము చిక్కుట సులభముకాదు.

ఖాన్—ఎటులఁజేయుదురో? ఈరాజ్యము స్వాధీనముచేసిన సగము గ్రామములు మీకుఁ జక్రిన గ్రంథోఁ జెప్పి "జహగీ"రిప్పించెదను. మన ముభయులము దగ్గరరాజ్యములలో స్నేహితులుగా నుండవచ్చును.

విజ—మీరీకన్యను జేపట్టినదినముననే పట్టించవలెను. మనుష్యులను నావద్దకు బంపినచోఁ దగుప్రయత్నములన్నియుఁ జేసెదను.

మీరెట్లు మాట దక్కించుకొందురో? తప్పక త్వరలో నీపని యన్నమాఁ జేయఁగలను. కిశోరసింహుఁడీకన్యను బ్రేమించి యున్నట్లు కూడ నేను విని యున్నాను. ఇందువలన మనకు రెండులాభములు. నాసంబంధ మెట్లైన్ను మానఁజాలఁగరాదు.

ఖాన్—మీరు నేఁడెకే దయచేయుఁడు. రేపటికే సమస్తము నిర్వర్తించెదను.

అంతట విజయవర్మ ఖాన్ వద్ద శెలవుఁ గైకొని చీఁకటిలో బహు శీఘ్రగమనమున రహస్యముగ, స్వగ్రామాభిముఖుఁడై వెడలిపోయెను.

ఈవిజయవర్మ తనరక్తబంధువుఁడగు మహేంద్రసింహునిపైనఁ బోషింపఁబడుచు నాతనికి శత్రువై స్త్రీలోలత్వమున, శత్రువులతోఁ గుట్రఁజేసి స్వార్థపరత్వమున నాశాపాతకుఁడై, యిట్లు ప్రవర్తించుచుండెను. మహేంద్రసింహుఁ డీవిశ్వాసిని నమ్మి తనరాజ్యమున కేమాపత్తును లేదని, పిచ్చినమ్మకముతో నుండెను. కిశోరసింహుఁడు పరాక్రమవంతుఁడే యైనను, యింకను రాచకార్యముల యందింతగాఁ బ్రవేశముఁ గలుగఁజేసికొనుటలేదు. ఈస్థితిగతులకు కారణములు లేక యుండలేదు. భూపాలా! "మహమ్మదీయులు, చక్రవర్తులు మొదలు ఖిల్లాదారులవఱకును, హిందూరాజ్యములందు ధనాశాపరులగు నుద్యోగులఁ జేరఁదీసి వారికి లంచముల నిచ్చియు, నింక నితరవిధములవారు కోరు సమ పాయముల నొసఁగియు, మాయచే రాజ్యముల నాక్రమించుకొనఁ బ్రయత్నించుచుండిరి. మహమ్మదీయపరిపాలనమందు ధనమునకు, స్త్రీలకు, మతమునకే విధమైన రక్షణయు లేకుండుటచేఁ బ్రజలు మిక్కిలి బాధల నొందుచుఁ, సాధువులఁదగు, పరాక్రమవంతుఁడగు భూపాలుని యొద్ద నెవ్వఁడైన దొరకినఁజేరఁజూచుచుఁ దరిని యన్నమరుగకుండ దినములఁబుచ్చుచుండిరి. ప్రతివారికిని చేపట్టియున్నను, నొకరిద్దొకరు మానముకొందును నమ్మకము లేకయుండిరనియో, స్త్రీలకష్టము లిట్టివని వర్ణించి మీరు

విచారమేల కలుగఁజేయవలయును?" అని చరిత్రకారులు వ్రాయుమా
లిట్టివారి ప్రవర్తనల ననుసరించినవేయై యుండును.

ఎనిమిదవప్రకరణము.

"విచారమెందులకు ?"

ఉ. పోవలెనె రాజ్యభోగములఁ బూనితి దిగ్విజయోన్నతిం గనున్
వదలక దానవస్త్రముఖ సత్క్రతుజాల దగుకట్టుసత్ప్రతిం
నుతినవియేమిచెప్ప వశి గుణకరంబుగ నిట్లొప్రతీసం
పదకొనసాగెనీవయు సమగ్రత యొడపిపాటియేమనన్॥

[పింగళిసూరనార్యుఁడు.]

పంటకాలము వచ్చినది. సస్యములను కొందఱు కోయుచుండిరి. కొందఱు కోతకాలము వచ్చినను సస్యములను గోయుటకు నలయుప్రయత్నములనే జేయుచుండిరి. కొందఱు రైతులు మూమురుగ బండి చేలను గోసి కుప్పలు వేయుచుండిరి. దేశమంతయు పాడిపంటలతో సుభిక్షముగ నుండెను. గోవులు పొలములయందు దిష్టముగవచ్చినరీతిని సంచరించుచుఁ జేలయందు మిగిలిన పచ్చికను యథేచ్ఛముగ మేసి, "అంబా" యని తృప్తి సూచకముగ సంతోషమును ప్రఫుల్లవదనములతో వెల్లడిచేయుచుండెను. తృప్తిచెందిన గోవుముఖములను జూచుట మానవహృదయమున కెంత యానందము! క్రొత్తగ నీనిన లేగలతో, పశువులు పరమసంతోష మొందుచుండెను. పక్షులు, పశువులు, ప్రకృతి యంతయు నానందాబ్ధి దేలి
డెను. లేగలు కడుపార త్రాగగామిగిలిన క్షీరములనుండి తీసిన
లే గొల్లపడుచుల కుండలను నింపుచుండె. సర్వము రామణీయ
ల హృదయములయందలి యాశాలతలు పల్లవింప, నూతన

శుభశోభనకార్యాయత్తులై కాలము గడుపుచుండిరి. “మీకుప్ప మూడు గరిసెలగును” “మాకుప్ప బాగుగ రాలినదికాదు” “వారలదొప్ప మిక్కిలి పొడగైనది” “మాకుప్ప నూర్పులోపల పదికుంచములు బదులీయవా?” “నీకూతురు పెండ్లి చేయుదువా?” “రామసింగుకొంపలేచును” “మాపశువులు మేతకొఱకు వెదుకుకొనసక్కరలేదు” “మాబావమరది నాలుగు వాగెలదొప్ప నమ్మినాఁడు” అనుమాటలే కృషీవలులకడ, వినఁబడఁజొచ్చెను. వర్తకులు చౌకగ సరుకులఁ గొనుటకు గ్రామముల వెంబడి బయలుదేరి, దినమున కొకటి రెండాణలఁ బెంచుచు ధాన్యాదికము లను కోరముఁ జేయుచుండిరి. క్రొత్తగుడ్డలు, రంగుగుడ్డలు, తినుబండారములు, నగలు మున్నగు వస్తుసంచయమును స్త్రీపురుషు లనేకులు ధాన్యమున కమ్ముటకు బయలుదేరిరి. పంట కోతకాలమున పల్లెటూళ్లయందు మానుజీవము క్షేమమును సంతోషము విద్యరాని పేదరైతులకు భగవంతుఁడు సంవత్సరకష్టమునకుఁ బ్రతిఫలముగ నొసఁగిన న్యాయార్జితమగు భూప్రసాదమును గ్రహించి వారొందు తృప్తిని, పట్టణవాస్తవ్యుఁ డొకసారి చూడవలయును! చూచి యేమనుకొనును? అమాయకులగు కర్షకుల యొద్దకడ ధాన్యసంగ్రహార్థము వర్తకులు చేయు—ఎత్తు కొత్తుమంపులు—నిచ్చాకే బదికుంచముల జొన్నలు—చీరకు పదికుంచముల బొబ్బర్లు—అని చేయు జిత్తులమారిన వర్తక చాకచక్యముల విని సంతాపము నొందును.

పాపము నందుఁడు నేఁడు కుప్ప పడఁగొట్టెను. అతని ముఖవికాసము తగ్గియున్నది. సర్వప్రకృతియు నానందమయమైయుండ నతనికేల కుందవలయును? అతనిచేను పంట తక్కువలేదు. అందరనుకొనినదానికంటె మెండుగ ఫలించినది. అతఁ డీసరి కొన్నెపు నంతపంట యెఱుఁగడు. పుళింపుఁడు “చేనుమీద పోవయ్యా! ఇప్పుడు నీవిల్లే యుందువు. [illegible] గలిసిన ఏదో నెగసాయము చేయవలయునన్నారు. ఎదగరిశలకు తక్కు[illegible] నవో నవాంక్షేయుఁడ నయ్యెదను. పొట్టిగిత్త నోడిపోయెను”నన్ని[illegible]

మాట [illegible] ్యములయ్యెను. ఇరువది గరిశలకు పైమాట! గొప్పపంట నం[illegible]ారమేల?

[illegible]వత్సర మాతని యావులన్నియు పెద్దదూడలను పెట్టినవి. [illegible]యావు, పొట్టికొమ్ములావు, కరియావు, తుదకు గొడ్డుమో[illegible]లునని యనుకొన్న బోడియావు—కూడ మంచిలేగలనే [illegible]మన కీవిచారమేల?

[illegible]ను నాయకుఁడగుటచే యిరుగుపొరుగు రైతులందరాతని [illegible]నకు వచ్చిరి. అందరియెద్దులు నాతనికి సహాయమైనవి. [illegible]లెస్సాం డ్రాతనికి బానటయైరి. రెండుదినములలో పంటనంతయు సి[illegible]రు. నందుని కీవిచార మెందులకు?

[illegible]టకళ్ల మున కుత్తరభాగమునకు లలిత యన్నపుముంతలఁదెచ్చి కూర్చునియున్నది. తండ్రి నొకటి రెండుసారులు పిలచినది. కాని యాతఁడు కుప్పఁద్రొక్కు యెద్దులతోఁ దల వంచుకొని తిరుగుచుండెను. ఉదయభానుఁడు క్రమక్రమముగా పైకి లేచుచుండెను తోడిరైతులు పరమోత్సాహకరమగు పాటలఁ బాడుచు కుప్ప నూర్చుచుండిరి. ధూళి క్రమ్ము యొక్కొకమారు పంటకళ్లమంతయు దృష్టిపథమునుండి తప్పిపోవు [illegible]మంతయు జొన్నలే! నందున కావిచారమేల?

[illegible]కి నైపుణ్యకై నఁ దరిగి మొండలేను. లలిత ''బాబా [illegible]ను! నందుఁడు తలయెత్తి చూచి మరల [illegible] తండ్రియొద్దకుఁబోయి చేయఁబట్టు[illegible]ముకడకుఁ [illegible]ండ్రిముఖము వివర్ణముఁజెంది [illegible]చి తండ్రి తెల్ల[illegible] నిద్రలేనికారణమున [illegible]లితయట్లనెను. న[illegible] యశ్రుధారలు [illegible]ను. లలిత తండ్రివదనమును[illegible]బోయెను. [illegible]ము గమనించి, దుఃఖమాపు[illegible]

ముగించెను. లలిత తండ్రిని జూచుచు నిలువంబడెను. తండ్రి విచార కారణ మామెకుఁ దెలియదు. "బాబా! మొగమేమిట్లున్నది?" అని యడిగెను. సంయమి "తల్లీ! యేమియు లేదు! ఆ పసిపిల్లల తండ్రి కాంచో శములు కొనితేవలయునా?" అని పరాకున నని యామెను జూడలేదు. లలితముఖము విన్నఁబోయెను. కొంచెము సేపూరకొని "తండ్రీ! అట్లు సెలవేల?" అని దీనముగ నడిగెను. సంయమి భోజనమును ముగించి పిమ్మటఁ జేతులు కడిగికొని వస్త్రముతోఁ బరధ్యానముగఁ దుడుచుకొను చుండెను. "తల్లీ! ఏమంటివి? నాకేమియు విచారము లేదు కాని— అమ్మా! నీకీవిచారమేల? ఇంటికిపోయి భుజించిరమ్ము!" అని యామె వీపుతట్టి పంపెను. లలిత యప్పుడు తండ్రివిచారకారణమును యోజించు కొనుచు, తట్ట నెత్తిని పెట్టుకొని యింటికిఁ బోవుచుండెను. ఆమె ముఖము పై విన్నఁదనముఁ జెందియుండెను. ఆమె కురులంతటను నూర్పుదుమ్మెగిరి పడి మలినమైయుండెను. ఆమె వదనమంతయు నాపాదుమ్ముపడి— పట్టిన చెమ్మటలు గారుచుండ నించుకమలినముగనే యుండెను. అయినను లలిత ముఖ మొకవిధమైన శోభ నగాంచియుండెను. అట్టి సుస్థితియందును ఆమె దీర్ఘాలోచన మొనరించుచుఁ బోవుచుండెను. "ఆ పసిపిల్లల తండ్రిని ఆవేశముగ — కొనితేవలయునా?" అను జనకుని మాటలు కర్ణరంధ్ర మున — హృదయకుహరమున, ప్రతిధ్వనించుచుండెను. "తండ్రీ! నా వివా హమునకై నీకీచింత కలుగుచున్నదా?" యనియనుకొనుచు "బాబా! నేను రాకొమరునితో తరుచుగ మాటలాడుచుంటినని మీకు [illegible]

ఇచ్చట లలితకుమారి హృదయము చెదరిపోయెను. [illegible] పిడుగు పడినట్లయ్యెను. హృదయమతివేగమున కంపించ[illegible] ఆమె శరీరమునందు — బుద్ధియందు — ప్రతిరక్తనాళమునందు నొక [illegible] క్రొత్త మార్పు కలిగెను. ఆమె రాకొమరుని ప్రేమించినప్పటినుండి [illegible] వృద్ధి నొందుచు నొకవిధమైన క్రొత్తవికారము—తీయ [illegible] నూతన

పరివర్తనము—విశాలత—వివిధ్యంతయు నామెదృష్టిపథమున గిర్రున వింత స్వప్నములలోఁ దిరుగుచున్నట్లు పొడకట్టెను. ఆమె గమనస్మృతిఁ జెందెను. ఆమె నిలువఁబడిపోయెను—ఏదో—ఆమెయు ఎఱుఁగదు—స్పష్టముగ నిర్ధారణ చేయఁజాలని యొకవైపునకుఁ జూచుచుండెను. లోకములో తానేభాగమునందున్నదియు దేనికొఱకు దేమిచేయుచుండెనో—ఆమెకుఁ దెలియదు! ఇంతలో దూరమునుండి యొకయాశ్వికుఁడు వచ్చుచుండెను. గాలవునొలంపుగ లలితదృష్టి యావైపునకు బోయెను. ఆ సవారుఁడు కిశోరుఁడని నిశ్చయముగ బాలిక గ్రహించెను. ఆమెకు చైతన్యము కలిగెను. ఆమె వేసికొనిన ప్రశ్నను మఱచిపోయినది. « సింహగర్జనమా? » అని మరల తలంచినది. « కాదు! కిశోరునితో మాటలాడుటయును దోషము లేదు. దానివలన సింహగ్రహణము లేదు. » అని లలిత తలంచుచుండగనె యున్నా! ఆమె హృదయము దేవిధమునైనదోషమును లేదని నిర్ధారణమొనర్చుకొనెను. గడియ[illegible] తనయందుకలిగిన కొంతవరకు సంశయము—హృదయము నుండి [illegible] పోయినది—ఆమె గుర్తించినట్లుగా తోచెను. ఇంతలోఁ గిశోరుఁడు [illegible] లలిపికొనెను లలితముఖమున వికాసము వృద్ధిజెందెను. [illegible] బాలికతోఁ గలసి గమనము గొల్లగల్లవారిని బోవు [illegible] అశ్వము కిశోరునివెంట పెంపుడుకుక్కవలె వచ్చుచుండెను.

[illegible] వారిద్దరు వుచుండ వారిద్దరిని గలసి ప్రయాణము చేయుచున్న [illegible]గమే! ఆయానందము వారనేకసంగతులను మాటలాడు [illegible]మన్నది. వారిస్నేహమునకు కారణమైన పులివేట [illegible] వారు మాటలాడుకొనిరట! శరీరాభివృద్ధి నొందుచున్న [illegible]షయమును వారు మాటలాడుకొనిరట! ఒంటరులైపైఁగల [illegible]టపడెదట! కిశోరుఁడప్పుడప్పుడిచ్చు పాఠములో [illegible] గ్రహించకపోవుటకు కారణములపరిసంగము వచ్చినదఁట! [illegible] గము ముఖ్యముగ వచ్చినదఁట! లలిత ధనుర్విద్యా

దీనముగాలయుండు చేయుచున్న యభిప్రాయము విహారిణాజరిగినదంట! రాజకుమారుని వేటనవరాహారానముల విచ్చినదంట! వారిరువురు సగముమీసిలిలిని మాత్ర మానవమును గ్రహించినదంట! ఇంక నేమేమగునో తెలవు. లలిత రాజకుమారు న్నొప్పదీయించమన్నది? లలిత రాజకుమారుని విడువలేక విడువ లేక తనవను పర్ణ సరోజాక్షి సమ్మటి సెలవుచేసి పోయినదంట! తిరిగి విహారస్థానమున నాతిగ [illegible] రాజకుమారుని కలిసి చుడి గలసి [illegible] యింటి [illegible] చెప్పినదంట! "లలితా! [illegible] నుంచి వా [illegible]! [illegible]" యను [illegible] లలితకు [illegible]! [illegible] నానంద మును [illegible] బత్తి [illegible]! [illegible] సత్యమా?

శోభనప్రకరణము.

"[illegible]"

క [illegible] గాని వాని
యువ [illegible] గిల్లనైన నలుగ
[illegible] సమ్మ యేలకొంకి
తరి [illegible] తేటకి నామీద వనాలకేల.

[సిరసప్రిగిడ ధర్మయామాత్యుడు]

" లలిత యూహించముగ నొప్పుచెప్పినది లలిత యూరీతిగ నాంతో నేల చెప్పినది [illegible] యను చాలము నొసరించియుండ లేదు. నాయందు [illegible] పరిమితమును ప్రకటించుచు లలిత మాటలా

డినది. సముచితవాక్యముల నేనామెను పరిణయమగుదునని తేల్చియుం టిని. అందులకామె చిరునవ్వుతో తనయంగీకారమును—ప్రత్యుత్తర మీయకుండుట యర్థాంగీకారమైనదో సర్వాంగీకారమును—లజ్జాభార మున కుంగిన సంతోషపూర్వకమగు ప్రతివచనము నామె యొసంగి యున్నది. తండ్రిచాటుదాన నెనుమాట యెంతసిగ్గుతో కూడినది! ఈపరిసంగము వచ్చినప్పుడు ప్రారంభమున మర్యాదపూర్వకముగ నన్ను విడిచిపోయి కొంతకాలమును—విషమభావమును బ్రదర్శించి—మఱికొంత కాలమును జరుపుటయే— ఆమెకు నాపైఁ బ్రేమనుగలదని నమ్మకము కలుగుచున్నది. ఆమె బదులు పల్కకపోవుటవలన నేనామెవలనను గురించి సందియమందుదునని సంశయించుచుండెనేమో! ఆమెహృదయము నందలిభావము దురూహ్యములు దుర్గ్రాహ్యములయ్యు ముఖపద్మములు జ్వలితానురాగమును—అవరోధపరిణయమును—స్పష్టముగ స్ఫురింపఁజే యుచున్నవి. నందుఁ జేరగఁదో, కాంచవిశ్వ గొల్లబాలికతో మాట్లాడి నంతమాత్రమునఁ బ్రమాదము లేదనియో, నాకొమరుఁ డనిభయము ననో, యొకటేసము మా యిరువురిమైత్రిక నంగీకరించియో—లలితజనకుఁ డింతవఱకెన్నడు మాకిరువురకు సంభాషణములకు నభ్యంతరము చెప్పి యుండలేదు. ఆతఁ డేగొండన యెఱుఁగఁడో యేమియుఁ దెలియకున్నది. నేటిదిన మాతని కవిచారమేల? లలితను గొల్లపల్లెకడ విడిచి నేపోయి యాతని జూడఁబోవ మిక్కిలి విస్మయముతో ప్రతిగౌరవముల నొనరించి చెప్పెను. తా నీపరిదేశముల విడిచిపోవలయునని యున్నదని మాతనికిని సుభావముగ తెల్పెను. వనలేరుకొనిన పాలేరువాండ్రకూడ బండ్లుబండ్లు పుట్లగింజలు దొరికినవని సంతోషమునొందుచుండ నందుఁ జేలపోవలయునా? అతనికడ నీపరిసంగము నెట్లుతెత్తును? తన్మాత్ర విషాదమునమాటలనట్టుట కేమాట లతో సందర్భమును కల్పించు[illegible]" అని దీర్ఘాలోచన మొనరించుచుఁ గిశోరుఁడు రాజమందిరోప[illegible]మున నొక శయ్యపైఁ బండుకొని

ఒయ్యారముగ నొకకాలు రెండవకాలిపై నుంచి కపోలహస్తుఁడై యుండెను. దూరమున నిరువురువస్తాదులు దండములనలుపుకొనుచుఁ గూర్చుండియుండిరి. ఆభాగమంతయు సాము సాధనములతోడను, వేటపరికరములతోడను, నిండియుండెను. సింహములు పులులు తోడేళ్లను గాళ్లతోనొక్క, ముక్కలతోఁ జేర్చి మాంసభక్షణ మొనర్చుచుండెను.

తుదకా పాత్రనొక్క సీసాబుఱ్ఱు బుచ్చి లేచి కొంచెము జలపాన మొనరించెను. సేవకుఁ డొకఁడు ద్రాక్షఫలములను దెచ్చి దగ్గరనుంచఁ గిశోరుఁ డక్కఱలేదని చెప్పి మూల గొయ్యింపించెను—తుదకాతఁడు "నందు నీతో శాస్త్రోక్తముగ వివాహమాడెదను, లలితను నాకమ్మ యగుదు' అని, సిగ్గువిడిచి మొనర్చెను.

పురుషుఁడైనను, లజ్జను విసర్జించెనే! లజ్జగాని, భయముగాని, మనస్సునఁ బ్రవేశించినచో కార్యసిద్ధి దుర్లభము. కిశోరుఁడేమిచేయును?

కిశోరుఁ డొకనాఁడు సందుచూచికొని మాట్లాడఁదలఁచి, పోయి, సగముదూరమునుండియే వెనుకకువచ్చెను. మఱియొకనాఁ డాతని పోల మునివాకిటిదాఁకఁ బోయి మరలెను. ఉత్సుకతచే తుదకు సాహసించిపోయి యావి సంగము నెట్లు తేవలయునో తెలియకపోయెను.

వచ్చినపుడు దారిలో లలిత కనఁబడెను. ఆమెతో పరల మాటలాడక యుండలేకపోయెను. లలిత ప్రత్యుత్తరము సేయకుండ నేలయుండఁ దలవంచుకొని నిలఁచెను. ఆమెసంతోషపూర్వకముగ మాటలాడుచుండెను. "నేను మీతండ్రిగారితో నిన్ను నాకిచ్చి వివాహ మొనర్చుమని కోరెదనని రాఁగోరుదుఁ" అని గుట్టమును బయలువెట్టించెను. లలిత భయముఁ జెందెను.

మరుచటిదినముగూడ కిశోరుఁడు సందునకు వచ్చి మాటలాడి వెడలిపోయెను. కిశోరుఁ డేమిసంభాషించినదియు లలితకుఁ దెలియదు. లలితకు భయము—నాఁటిమరుపాటు నొకించుకకోపము—తండ్రి కీవిషయము తెలిసినచో లజ్జ—యీనాఁటివికారము లామెను బాధించెను. నాఁడు

లలిత తండ్రినిజేరుటకు సందేహించెను. కిశోరుఁడు తండ్రితో మాటాడిన పిమ్మట నరణ్యమునకుఁ బ్రవేశించెను. తనతో మాటాడలేదు. పర్యవసాన మూ తెలియదు. జనకుఁడు మావివాహమున కంగీకరించునా? అంగీకరించిన రాకుమారుఁడు నాకిచ్చు గౌరవించుచుండునా? ఏవిధముగఁజూచినను లలితకు భయమధికమయ్యెను.

వేళమించుచున్నదని కొంతవఱకు మనసు దిట్టపఱచుకొని తండ్రికడకు మెల్లఁగఁజేరి యింటికి పయనమయ్యెను. నందుఁడేమియు మాటలాడలేదు. కొంతవఱకు లలితకు ధైర్యముకలిగెను. ఇంతవఱకు మాటిమాటికివిధముగ నుండిన లలితనాలుకను దండ్రిగ్రహించెనా? ఆతఁడేమనుకొనునో? తల్లీ! నేఁడు ఏగ్రామమునకుఁ బోయితిమి" అని తండ్రియడిగెను. లలిత యించుక చలించి యేమియు చెప్పలేకపోయెను. ఇంతలో వారివెనుకనుండి కిశోరుఁ డశ్వమునెక్కి వచ్చుచుండెను. లలిత తనమేకలను తోలుకొని వచ్చుచుండెను. ఆమె చేతియందున్న మేకల మెడత్రాళ్లను విడిచెను. చీకటియందు పరుగెత్తుకొని వచ్చుచున్న కిశోరునియశ్వమునకు భయపడి కామేకలు బెదరి పోయెను. గుఱ్ఱము భయముచేత వెనుకకాళ్ళపై నిలచెను. కిశోరుఁడు లలితచేసిన సహాయమును గ్రహించి నవ్వుకొనుచు వెడలిపోయెను.

"చీకటిలోపోవుచున్న [illegible] రాత్రిసమయమున ధనవంతులకు దైవము గుఱ్ఱములను ప్రసాదించునా" అని లలిత పలికెను.

"రాచపుత్త్రి! అన్యాయ! [illegible]" మని నందుఁడనెను.

కిశోరుఁడు ప్రత్యుత్తరమీయలేదు. లలితమనస్సు చలించెను. "నాయీ పరిహాసకార్యము కిశోరుని కాగ్రహము కలిగించినదా?" అని యోచించెను. "నన్నాతఁడు పలుకరింపలేదు. నాపై కినుకజనించెనా?" అను కొంతవఱకు కన్నీరొలుకుచు పోవుచుండెను. ఆమె గమనవేగము తగ్గెను. నందుఁడు రెండడుగులు ముందయ్యెను.

“ రాకొమరుడు నామిత్రుడు కాడా ” అను మాట ఆమెనోటి నుండి హీనస్వరముతో బహిర్గతమయ్యెను. ఇంతలో లలిత కెగ్గున క్రొత్తవేసె తెచ్చిచ్చి తండ్రి వివాహమొనరింపనని—చెప్పనేమోయని సందియమో—భయమో—జనించెను. లలితకు దుఃఖముకలిగినదని చెప్పుట కామెవదన మాచీకటిలో కానఁబడుట లేదు.

మఱికొంతసేపటికి వారిరువురును గొల్లపల్లె జేరిరి. లలిత నాఁడన్నము తిననననియు, తలనొప్పిగ నుండెననియు తల్లితోఁ జెప్పుచుండెను. తల్లి బ్రతిమాలుచుండెను. తుదకు రెండుమెతుకులెట్లో యెంగిలిపడినది.

పదియవప్రకరణము.

“ఏది? లలితయేది?”

ఉ. మజ్జనభోజనక్రియలు మాని విలాసినియొంటికంబునన్
క్షిజ్ఞముగొంతకొంత కసిగాటులుగా భుజియించి యెవ్వరిం
బజ్జకుఁ జేరనీక తన భావములోపల దాపురంబుగా
సజ్జకు గేరియుండె నృపచంద్రుఁడు సాంద్రవియోగవేదనన్.

[శృంగారశాకుంతలము.]

లలితకీమధ్య రెండుమూడుదినములు జ్వరము. అజ్వరము తీవ్రముగనే వచ్చినది. అందుచేత పొలముపనికూడ మాని యింటికడనుండి మందునకు మాకునకు తిరుగుచుండెను. ఆ రెండుమూడు దినములును లలిత మూసినకన్ను తెఱువలేదు. అన్నహితవు బొత్తిగా లేదు. రెండుమెతుకులైన నెక్కవు. ఎక్కిన వమనము. తలిదండ్రుల కేమితోఁచదు! నోరుమూసికొన్న బాలికకింత యధికముగ జననీజనకులు బాధపడుచుండిరి. ఏలక పాపము—శరీరారోగ్య మొకటేనా—మనస్తాపము

పై పెచ్చు నిద్రలో లలిత పేలాపన, పలవరింతలలో నిద్రచెడి [illegible]యును కేకలు! అవి సంధియని తలితండ్రుల భయము! జ్వరతీ[illegible] లలిత మధ్యమధ్య పులివేట, యుంగరము, రాచపట్టె, యని [illegible] వేయుచు వచ్చెను కాని తలిదండ్రు లామాటలలో కొన్ని స్పష్ట[illegible]నఁబడకుండుటచేతను—సందర్భము తెలియకపోవుట వలనను—మాటల[illegible]కొకదానికొకటి సంబంధము లేకయుండుటను—వా రామాటల యర్థ[illegible] గ్రహింపలేక పరాకుమాట లనుకొనిరి.

మూఁడవదినమున లలిత కించుక స్మృతిగలిగి మాటలాడినది. వైద్యుఁడు వాఁడు చేయిఁజూచి "నేను నిన్నవచ్చినవేళకు జ్వరము రాకున్న వో పథ్యము పెట్టవచ్చును. ఆలికగనున్నదని రోగి చెప్పినవో నన్నము పెట్టుఁడు." "[illegible]పున రోగిని సుఖముగ నిద్రపోనిండు! మధ్య కలతఁ బెట్టకుఁడు." అని చెప్పి పోయెను.

తలిదం[illegible] కొంచెము ధైర్యముఁ జెందిరి. లలిత కొకకునుకు పట్టుటతోడనే [illegible] డెందులకో బయటికిఁ బోయెను. రెండుమూఁడు రాత్రులనుండి నిద్ర[illegible]పోవుటచే లలితతల్లి కొంచెము కునుకుపాట్లు పడుచుండెను. జాముపొ[illegible]ద్దది. జ్వరమువచ్చువేళ కావచ్చినది. అప్పటికి మరల లలిత మేల్కొ[illegible]ంచెను దుప్పటి కప్పుమని తల్లిని కోరెను. తల్లి లలితయొడలిపై చేయివైచి చూచి "మరల పులకరము తగిలినది." అని యనుకొని యొక్కనిట్టూర్పు బుచ్చెను.

నందుని యింట మూఁడుదినములనుండి పొయ్యి రాజుటలేదు. పొరుగింట నేదో ఫలములో, జలములో, వారికి భోజనము. అల్లారు ముద్దుగఁ బెంచిన గారాబుకూఁతు రెంగిలిపడకున్న జననీజనకు లెట్లు భుజింతురు? లలితకు వేళకు మరల జ్వరము తీవ్రముగ వచ్చినది. వడ్లగింజ వేసిన పేలపుగింజ యగుచున్నది. మరల కడుపులో వికారమనియు, తల తిరుగుచున్నదనియు, కండ్లు మూఁతపడుచున్నవనియు, లలిత చెప్పి బాధపడు

చుండెను. జ్వర మధికమైనప్పటినుండియు మూలుగుటయు, నిట్టూర్పును, "అబ్బా" అను దీర్ఘముగఁ బలికెడు బాధను సూచించు మాటలును, కొంతవఱకు చెప్పలేక బాధగల ప్రదేశములను చేతులతోఁ జూపుటయుఁ గలిగెను.

ఈసమయముననే రామారావు [illegible] నిద్రించుచుండెను. ఆతనికి మనస్సున నావిషయమున నాందోళనము పుట్టి నిద్రించుచు స్వప్నమున బాధను పోఁగొట్టుకొనుటకుఁ బ్రయత్నించెను. ఇచ్చట లలిత బాధపడుచున్నదని కాంతుఁడు నిద్రించునాఁ [illegible] లేచెను. "ఏమి లలితపడెను" అని యనుకొని గది [illegible] పోయెను. లేచి శయ్యను బరీక్షించెను బయలుదేరిపోవునప్పుడే, [illegible] "లలితా! వచ్చితివా" యని కలవరించుకొనుచుండెను. [illegible] లలిత లేదు. "ఏది లలితపడెను? ఇప్పుడే వచ్చినది మరల యెక్కడికిఁ బోయినది! దుర్మార్గుఁడగు [illegible] లోకము [illegible] లలితను దొంగిలించునట్టుగ వచ్చి బంధించుకొని పోవుచుండ విడిపించితిని. ఇచ్చటికి కాయశ్వము నెక్కి వచ్చినది. ఏది? లలితపడెను" అని యాలోచించుకొనుచుండెను. "అయ్యో! లలిత రాలేదు! ఇది నాస్వప్నము" అని యాలోచించు తలంచుచుండెను. [illegible] ఆతఁడు [illegible] చుండెను. [illegible] గదియందున్న విడిచిపోయిన ధనమును చూచుచున్నను, గదియందు నాతని మనోనేత్రి మేనంగములను [illegible]! అంతట లేచి "లలితా! నీకిది న్యాయముకాదా!" అనెను. ఆతని కెట్టయెదుట లలిత నిలువఁబడి యుండెను. అతఁ డామెతో మాటలాడుచుండెను! భ్రమ గుట్టినదని యనుభవమ్ములను దెలుప నక్కఱలేదు.

తుద కాతఁడు [illegible] [illegible] లలితను జూచుటకుఁ [illegible]. ఆతని [illegible] [illegible] కలిగి [illegible]! [illegible] పరిక్క [illegible] బిలచి లలితను

జూచి గన్నీరు విడిచెను. కిశోరుఁ డెద్దియో యోచించుకొనుచుఁ గూర్చుండి యుండెను.

లలితకుమారిని జూచివచ్చుటకై పోయిన మఱునాఁ డుదితకాలమున దిరిగివచ్చి యామెకుఁ గల రోగమును, తలిదండ్రులవలని బాధను, వివరముగాఁ జెప్పెను. వెంటనే కిశోరుఁడు రాజవైద్యు నామెకుఁ దగిన యౌషధము నిచ్చుటకు కిశోరుఁ డంపినట్లు లలిత తలిదండ్రులకుఁ దెలియనీయ వలదని చెప్పి పంపె, ప్రతిదినమునకుఁ గలుగు భేదములు, నారోగ్యమును, తనకుఁ దెలియునట్లు మనుష్యుల నేర్పఱచుకొనెను.

లలితను జూచుటకుఁ బోవలయునని యామెని కిష్టముండినను వీలు లేదు. లలితకుమారి తాతని స్మృతియందున్నది. అప్పుడు రెక్కలు కట్టుకొని లలితకడ వాలవలెనని యున్నది. కాని యామెని శరీరము నస్వస్థతఁ జెందియున్నది. అతఁ డేమియుఁ జేయఁజాలక కి[illegible] గన్నీరు [illegible] ను [illegible] బాలికవలెఁ గిశోరునకు ప్రస్తుత దుఃఖము వచ్చెను! [illegible] దున్నాదృశ్యమయ్యెను.

రాజవైద్యుఁడు పోయి [illegible] దినములలోనే లలితకు బాగుగ నారోగ్యము కలిగించెను [illegible] వ్యము తెసినొసి యారోగ్యము నొందకపిముముగా నిప్పుడు [illegible] బొప్పుమున్నదని కిశోరునకు వార్త వచ్చినది. [illegible] దినమునట్లు సుఖియయ్యెను.

[illegible] ప్పుడు [illegible] పోవలయునను కోరికతో బాధపడుచుండెను. సురుచట్టి [illegible] మాటలకే పోయి, లలితకుమారి దూరము నుండి [illegible] జూ[illegible]ని మాటలు తీర్పించుకొనెను.

~

పదునొకండవ ప్రకరణము.

« వలదు! పారిపోవలదు »

సీ. సౌధాగ్ర రత్నపంజరముల రంజిల్లు రాజకీర మనోజ్ఞ రవముకంటె
భోగినీ నఖరాగ్రముల మోహనంబైన నలమూన వీణారవంబుకంటె
గలకంఠ కంఠుల కలవరంబులఁ గొల్చు రమణీయ సంగీత రవముకంటె
జాముర గ్రాహిణీ జనముల కరరత్న వలయ మంజీర రావంబుకంటె
గీ. మందిరోద్యాన కాసార మధుపచక్ర
వాక కలహంస మధుర రవంబుకంటె
నుత్తమ పుత్రికాలాపాలు చిత్తగించి
యాదరింతురు కరుణతో నార్త్యము.

[పిల్లల ముఠ్ఠీ పినవీరభద్రుఁడు.]

లలితకుమారికి సంపూర్ణారోగ్యము కలిగిన పిమ్మట నామె తండ్రితో నెప్పటివలె పొలమునకుఁ బోవుచుండెనుగదా! సందెవేళ నామె తనభ్రాతతో నాలుగుగడియల రాత్రియైన పిమ్మట పొలమునుండి యింటికి వచ్చుచుండెను. వారు క్షీరసంగ్రహ మొనర్చుట యను గలిగిన యాలస్యమునకు బట్టమాపు కారణమని మెల్లగ మాటలాడుకొనుచుఁ జీకటిలోఁ బదిలముగ దారి చూచుకొనుచు, వచ్చుచుండిరి. వారు మార్గమధ్యమందున్న కాళికాలయమునకడకు వచ్చిరి. చీకటిరాత్రి యగుటచే కాళికాలయమునకడనున్న ముఠ్ఠీపేడ మఱియు పల్లెనై భయము గొలుపుచుండెను. చీకటి మిక్కిలి భయంకరమై యున్నను. వారికి బ్రతిదినము వచ్చుదారి యగుటచే నంతగా భయములేదు. భయమున కవసరమే వారికి లేదు.

ప్రక్కనున్న యరణ్యమునుండి నక్కలు వికారము

ఇంతలో నొక భయంకరధ్వని వినఁబడెను. పెనుపులుగు

చెట్టుపైఁగూసి యెగిరిపోయెను. ఈశబ్దములు లలిత మనమునకు నింతక భేదమును గలుగఁజేసెను.

కాళికాలయముకడ నారాత్రి యం దెవ్వరో వేయుచున్న చిన్న మంటమాత్రమే తేజోవంతమై యుండెను. తక్కిన పరిదేశములయం దెల్లెడ తమోరాశియే! వృక్షముల యాకులమధ్యమున మిణుగురుపురుగులు పుష్పముల గుత్తులవలె బ్రకాశించుచున్న సన్నని కాంతిగనే మందహాసము! మిగిలినభాగము తెల్లెడల చీకటియే! కారుచీకటిగల రాత్రి యందు క్షుద్రకాంతుల తేజమెంతవఱకు వ్యాపించును?

వారిశిరోభాగమున నభోమండలమున లక్షలకొలఁది నక్షత్రములు ప్రకాశించుచుండెను. కాని చీకటి నెంతమాత్రమును పోఁగొట్టలేకపోవు చుండెను. విద్యకు నవిద్యకును, జ్ఞానమునకు నజ్ఞానమునకును, వెలుఁగునకుఁ జీకటికిని, మంచికిఁ జెడ్డకును లోకమున నెప్పుడును పోరాటము జరుగుచుం డుట సుప్రసిద్ధము. ఎప్పుడు తేజస్సు సర్వమును వ్యాపించునో, చీకటికి నాశనమప్పుడే కలుగును. ఎప్పుడు జ్ఞానభానూదయమై యజ్ఞానము సందుగొందులకుఁ బాఱిపోవును. ఇప్పుడు మున్ముందు రాత్రికాలము! రాత్రి కాంతిసర్వస్వయముగ నల్లెడల విహారమొనర్చుచుండెను. ఇందొక రహస్య మున్నది. వెలుతురు లేకపోవుటయే చీకటి! జ్ఞానాభావమే యజ్ఞానము! ఈభేదము బుద్ధిమంతుల కాలోచనీయము!

మఱ్ఱిచెట్టుక్రిందికి వీరిద్దఱును వచ్చునప్పటి కెవ్వరో "ఆవచ్చిన దెవ్వరు?" అని భీకరముగఁ బ్రశ్నించిరి. సందాఁడు "నల్లసంఘము" అని ప్రత్యుత్తరమిచ్చెను. ఎద్దియో సద్దు వినఁబడెను. చీకటిలో నసవిగ్రహములు నందునుండి ముందుకువచ్చి చేరెను. వారు దొంగలో? అవిగ్రహములు మసిపూసుకొనిరో, నల్లనివస్త్రములను ధరించిరో తెలియదు. కాని చీకటి యుండే వారిని గుర్తించుట కష్టముగనుండె, మఱియు నల్లని వస్త్రములుదాల్చి వచ్చినవారిని నెవరు గుర్తింతురు? చీకటి రాత్రియందు కాల

కింకరులవలె, పదుగురు నందునిద్వారకడ్డముగవచ్చి నిలువంబడి యెదుర్కొ-
నిరి. లలితచేతియందున్న తపంచ ఫుంఖమేకొలనువిడిచి యాయుధములను
దీయుచుండెను. ఆమె శిరస్సుపైనున్న పాలకుండను పడంగొట్టి యిరువు
రామెనప్పుడే బంధించిరి. నందుండు పెద్ద కేకలువైచినను బ్రయోజనము
లేకపోయెను. లలిత నిశ్శబ్దముగ దుఃఖముతో వారికి లోబడెను. ఇంతలో
నడవినుండి వేటకాండ్రపు కొమ్ముబూర ధ్వని వినంబడెను. దొంగలు
తొందరపడి వీని ప్రక్కనున్న పల్లకులకడకుం దీసుకొనిపోవుచుండిరి.
నందుండెట్లో విలుచేసికొని కొమ్మునూదిన వారికిం బ్రమాదసూచకముగ
పొలముకడనుండో బహుమలుచెప్పెను. కాని యెవ్వరును వారిసహాయమును
వచ్చరాలేదు. నీకికడ ధనముగాని, విలువగల వస్త్రములుగాని, నగలుగాని,
లేవు. ఈదొంగలు నీనేలబంధించవలయును?

వీరినిక్కముగా మహమ్మదీయులలో నొకడైన యుదార్యముగ నాదొం
గలే మోసికొనపోవుచుండిరి. వీరు కేకలువేయకుండ నీడనోట గుడ్డలు
కుక్కిరి. పల్లకులలోం బడ్డవైచినపిమ్మట నందుండెట్లో కట్లుత్రెంచుకొని
నోటనున్న గుడ్డలు తీసివైచెను. బాలికను విడిపించుటయెట్లు?

ఇంతలో "శాబాష్!" యను కేకవినంబడెను. పల్లకులను మోసికొని
పోవుచున్న దొంగలలో నొకండు క్రిందపడిపోయెను. తుపాకి రవ్వమను
ధ్వని! మరియొకండు పడిపోయెను. గుర్రము పెద్దరోజునచ్చుచున్నట్లు
చప్పుడు దగ్గరగవినంబడెను. నాలుగుకాళ్ల వేగము! దొంగలు పల్లకులనక్కడ
బారవైచి పారిపోయిరి. "వలదు! పారిపోవలదు!!" అని యొకవ్యక్తి కేక
లువేయుచుండెను. కంఠస్వరము మా విందునకు వినినదే! ఆతండు!

"అయ్యో శాబాష్! కకొందరు! ఇప్పు డిచ్చటికేలవచ్చెను? సంగతి
దెలిసిన యుద్యోగభంగము!" అని కాలుకొలందు ఒకపురుషుండు పరుగెత్తు
చుండెను. ఆతని వెంబడించినవాడు నాయందెవ్వరో కాదు! మనవిజయసింహ!
శాన్ జహాన్ రహస్యమందిరమున మనముగనిన మిత్రుండగు మనము సుల

భముగ తెలిసికొనవచ్చును.

పల్లకులు క్రిందఁ బడుటతోడనే నందుఁ డొకదొంగను పట్టుకొనెను. ఇంతలోఁ గిశోరుఁడు మఱికొందఱు రాజభటులును, కాఁగడాలతో నారంగమునకు వచ్చిరి. లలితయున్న పాలకి మాత్రముగ పొదప్రక్కను బడియుండెను. సందడివలన సంగతులన్నియు పసి దొంగను బంధించుమని సేవకులకుఁ జెప్పి కిశోరుఁడు లలితను వెదకుచుండెను. నందుఁడు మఱియొకపల్లకిని జూచుచుండెను. వీరికి రెండువందల గజముల దూరములో లలితపల్లకి కనఁబడినది!

జరిగినసంగతి యిది! బరువుగనున్న నందుని పాలకి నచ్చట విడిచి దొంగలెల్లరును లలితను గొనిపోవుటకుఁ బ్రయత్నించిరి. వారు పోవు దారి కెదురుగనే యాత్రికులు వచ్చుచుండుటచే నిఁక ప్రాణములైన దక్కించుకొనవచ్చునని దొంగలు పారిపోయిరి.

ఇందలి రహస్యమేమియుఁ దెలియక కిశోరుఁడు లలితకై తిరుగుచు, నోరిగిరి యూపిరియాడకయున్న బాలికకు చేరువనున్నచోటినుండి కొంచెము జలమును దెప్పించి యిప్పించెను. మఱియొకగడియ కామెకు స్మృతివచ్చి కన్నులు దెఱచి చూచెను. ఆమెయెదుట కాఁగడా వెలుతురులో కిశోరుని వదన మామెకుఁ బ్రత్యక్షమయ్యెను. లలిత మరల కన్నులుమూసికొనియెను. "బాబా" యని లలితకుమారి యనెను. "నందుఁ డాప్రక్కనున్నాఁడు భయములే" దని కిశోరుఁడనెను. లలిత మాటలాడలేదు. మఱియొకపాతికగడియకు మరల లలిత కన్నులువిచ్చి చూచెను. కిశోరుఁడు "లలితా!" యని పలుకరించెను. లలిత వణకుచు లేచి కిశోరుని కౌఁగలించుకొనియెను. "భయములేదు! దొంగలు పారిపోయిరి." అని కిశోరుఁడు బదులు పలికెను. "తండ్రి జీవించియుండెనా?" అని లలిత యడిగెను. ఇంతలో నందాదు లాప్రక్కకు వచ్చిరి. లలిత మఱికొంతసేపటికి నలుప్రక్కలఁ జూచెను. కొందఱు పరిపురుషులు, తనతండ్రి, కొంచెము

దూరమునుండుట నామె చూచెను. వారందఱు రాపట్టుబడిన దొంగను కిశో రుని కంటికెదురుగానున నెద్దియో ప్రశ్నించుచుండిరి.

ఎన్నివిధములఁ బ్రశ్నించినను దొంగ బదులుపలుకుటలేదు. ఆతఁడు మహమ్మదీయుఁడు. మారువేసమున నుండెను. "నన్ను కాపాడుఁడు. చంపకుఁడు! నే నేమియుఁ జెప్ప" నని మహమ్మదీయుఁ డనుచుండెను. కిశో రుఁడు కొంతసేపటికి లేచి లలితతో దొంగకెదురువచ్చెను. లలిత నతనిని కౌఁగిలించుకొని యేడ్చెను. ఇందుఁడు భయములేదని బాలిక నూర డించెను.

కిశోరుఁడు దొంగను సింహాసనగరమునకుఁ గొంపోవుఁడని భృత్యుల కాజ్ఞయిచ్చి, యిరువురుగ్రామస్థులతో సంపెను, లలితను, గొల్లపల్లెవారిని సాగనంపెను. కిశోరుఁడు వారిరువురు సుఖముగ నింటఁబ్రవేశించిన వెనుక "పోయివచ్చెద"నని చెప్పి, గ్రామస్థులతో నెడలిపోయెను.

కిశోరుఁ డానాఁడు కలిగిన స్వప్నములను, మనస్తాపమునకును, లలితను గలిసిన యానందమునకును, తానాడంగమున కారణమయినవాని పై వచ్చినశ్లాఘ చేసిన సాహసకార్యమున కరుణారసమునకును, గలసంబంధమును యోచించుకొనుచుఁ బోవుచుండెను.

ఇంటికివచ్చి సాయంత్రము భార్య జరిగినసంగతి నంతయు విని, కిశోరునివంటి రాకుమారుని తమసహాయమునకుఁ బంపిన యదృష్టదేవతకు వేయివిధముల మ్రొక్కెను. లలితను గాఢముగఁ గౌఁగిలించి "బాలిక నేండ్లు కైవసినిచ్చి పరిణయ మొనర్చినయెడల మీరేల తోఁచదు? మీరేల యోచించరు? మన నాగేంద్రునితో పరిణయ మొనరించి తీరవలయును." అని సందు ప్రసంగించెను.

ఆనాఁటి రాత్రి ఘనముగ నిద్రించెను. దంపతు లిరువురు బాలిక వివాహవిషయమునుగూర్చి నానావిధముల మాటలాడుకొనిరి.

పండ్రెండవప్రకరణము.

—oo✻oo—

"మీరు నాపుత్రులుకారు!"

గీ. భానుని తపించి పొడమిన బాష్పకణము
యాపరిశుద్ధత నోలంచు నీ యమలధార
ఖలుండు గాంచెడి పద్ధము నిష్కలుషసుఖము
కనఁగదగు నెందు నొక్క నీ కడనఁగాక.

శ్రీ॥ సా॥ గా॥ (S. T. M.)

సుల్తానాబాదు పట్టణమునందుగల రామసింగుగృహమునందు నేడ్పులు వినఁబడుచుండెను. చుట్టుపక్కల వారందఱు గుసగుసలాడుకొనుచు భయమునొందిన వదనములతో నేమేమియో చెప్పుకొనుచు వెడలిపోవుచుండిరి. అంతఃపురస్త్రీలు హాహాకారములు చేయుచుండిరి. ఆయేడ్పులు వినువారికి హృదయావేదనకరముగనుండెను. రామసింగు మెడపై పెద్దగాయము తగిలి చావడియందున్న మంచముపైఁ బడియుండెను. కొందరు మిత్రులు రామసింగు గాయమునకు ఉపచారముచేయుటకుఁ బ్రయత్నించుచుండిరి. రక్తముతో చావడియంతయు కాలువఁగట్టెను. మంచముపైనున్న పక్కయంతయు రక్తధారలతో తడిసిపోయెను. పక్కపైనున్న ధౌతవస్త్రములన్నియు, రక్తసిక్తములై యుండెను. రక్తము గాయమునుండి మిక్కుటముగ స్రవించుచుండెను. కొందరు పల్లమందు కూరుమనిరి. ఒకరిద్దరు తెల్లని పొడిగుడ్డను రాతిరోటిలోవైచి గుదుపను మడిమతో మె[illegible] పిండికిందఁ గొట్టి గాయమునకుఁ బట్టించఁ జూచుచుండిరి. ఒక[illegible]దగ్గఱకముగ నుండునట్టి యుదుప్పాస (Resin) పొడుముచేయుచుండిరి. రామసింగునకు ఇకనే వైద్యము లాభములేదని చెప్పుచు [illegible] ప్రక్కనున్న.

ఘోషా తెర తొలఁగించి చూచుచుండిరి.

అంత నచ్చటికి రమారమి పదునారు వత్సరముల ప్రాయముఁగల వారు—అచ్చిన గుద్దినట్లు సమానరూపము—శరీరకాంతి—మొగము తీరును, గల యిరువురు సుందరాకారులగు బాలురు—కత్తులు దూసి కొని ప్రవేశించిరి. రామసింగు స్థితిని జూచి యందొక బాలుఁడు "బాబా మీకీయస్థితి యెట్లు తటస్థించె"నని ప్రశ్నించెను. రెండవ బాలుఁడు "ఇది ప్రమాదమా?" అని ప్రశ్నించెను. వారిరువురు కత్తుల వరలలో నిమిడ్చి మంచము ప్రక్కను గూరుచుండిరి.

రామసింగు "నాయనలారా! నేనిక బ్రతుకను. నాకడపటి దినము వచ్చినది. పరమాత్ముని సెలవైనది. కాపాడుఁడు! కారణములతోఁ బనియేమి" అని పలికెను.

బాలకులు "బాబా! మీరిట్లనవలదు. మీకేమియు భయము లేదు. గాయము కుదురును" అని పలికిరి.

"పుత్రులారా! విజయఖానుఁడు ధనమునిచ్చి నన్ను చిత్తూరు నుండి, మోసగించి తనవైపునకుఁ ద్రిప్పుకొనెను. నాలుగుదినముల క్రితము బాలికను పట్టి తెచ్చుటకు పదుగురు సేవకుల నంపుమని నాకాజ్ఞాపించి యున్నాఁడు. వారెందు జయముగాంచకపోవుటయే గాక కొందఱు పట్టుబడిరి. తద్విషయిక ప్రసంగమున నేఁడు నేను ఖానునికడ కొంచెము తీవ్రముగ మాటలాడితిని. ఆమాటలాతనికి వ్యతిరేకమైనవి కాబోలును! నన్ను పరాభవించి కరవాలమున గాయపఱచినాఁడు. నాదినములు వ్యయమైనవి. నాదేశద్రోహమునకును, రజపుత్రవంశమునఁ బుట్టియు, ధనాశచే మహమ్మదీయునిచేరి, నాదుష్కృత్యములకు ప్రతిఫలము ననుభవించి నా—"

రామసింగునకు నాయాసము జనించెను. రక్తము క్షీణించినది. శరీరమంతయు డస్సిపోయెను. ప్రాణములు కంఠగత మగుచుండెను.

"బాలకులారా! మీవిషయమై యొక్కటి చెప్పవలసి యున్నది. మీరు నాపుత్రులుగారు!"

ఈమాట వినునప్పటికి, కుశలవసింగుల కాశ్చర్యము కలిగినది. వికసితనేత్రులై వినుచుండిరి. వారు నమ్మలేము!

"తండ్రీ! మీరిట్లనుచుంటిరేల? జెల్లునా? మేమిప్పుడేపోయి రసపుత్రరక్తము యొక్క ప్రతిభను ప్రకటించెదము. పితృహంతకుని బరిమార్చెదము. మేము మీపుత్రులమని, పితృఋణవిముక్తులమని, లోకమునకు దెలియజేసెదము. దయయుంచి ఖాను సంహారణమునకు సెలవొసంగి పంపుడు. మీకడ కొక్క గడియలో తిరిగి వత్తు"మని బాలకులు లేచి కత్తులుదూసి, సింహకిశోరము లాగ్రహము చెందినమాడ్కి గర్జించుచుండిరి.

"బాబా! మీరు తొందర పడకుడు! ఖానుని మరణము కొలది దినములకే సమీపించుచున్నది. మీరు సహాయపడిన చాలును. ఒక చెంపగొట్టిన పాలును, రెండవచెంపగొట్టిన నీరు—బాలకులు—నాయనలారా! మిమ్ము కన్న తలిదండ్రులనుంచి యంతుచ్చుడగు ఖానుడు వేరుపఱచి మిమ్ముట, నేను [illegible] —కసులపిల్లలై —కసుగాయలై—యున్న మిమ్ముల నతిగారాబమున పెంచితిని. రాచకీయములయందును, జీవితమునందును, నేను చేసినదొక్కటియు మంచికార్యము లేదు. సంతానహీనయగు నాభార్య—మీరు తల్లియని పిలుచు [illegible] తల్లి—సంతానలోభముచే—తలిదండ్రు [illegible] యుంట

[illegible] న్నయు మీ పెంపుడు

[illegible] ము—మీయందు నాకుంగూడ నొక

[illegible] కానురాగ మొదవించినది. మీజనకత్రయంతేయు యంతయు

[illegible] ను. మీరు నాచెంతనుగియుండుచున్న దిక్కులకోట విషయిక

[illegible] త్రములను జూచి వో మెట్లకొంతెం దెలిసికొంగలరు—

ఇఁక నేను మాటలాడఁజాలను. మన వనితల నాఖ్యానుఁ డేమియు నోచ్చకుండఁ గాపాడుఁ డంతియ మీరుచేయు ప్రతికృత్యము!" అని రామసింగు కన్నుల నీరు నించెను. ఆతఁడు దైన్యమును ప్రార్థించుచుండెను. అదియే దైవప్రార్థనమున కాతఁడు ప్రారంభమని చూడవచ్చినవారు కొందఱు గుసగుసలాడిరి!

అతఁ డొక్కసారి కుశలవులనుఁ జేరఁబిలచి కౌఁగిలించుకొని యేదియో రహస్యముగఁ జెప్పెను. “బాలకులారా! శుభమగుగాక! తొందర పడకుఁడని దీవించెను.

ఇంతవఱకును జనకుఁడని భ్రమించుచున్న రామసింగునకు జరిగిన యాకస్మికప్రమాదమును, వారియాత్మ చారిత్రమును గురించి యాతఁడు జెప్పిన మాటలును, వారి హృదయమును కలచివైచెను. రామసింగు ప్రాణమునకు మిక్కిలి దగ్గరగ నుండెను. బాధ యధికమయ్యెను. గ్రుడ్లు తేలవైచుచుండెను. “బాలకులారా! స్త్రీజనము—శుభము—తొందర పడకుఁడు—రిపుపుత్రిల—మా—ని—పిం—చు—కో—” ఇంకమాట రాలేదు. కుశలవులకుఁ గన్నుల వెంబడి సజలకణములు వ్రాలఁజొచ్చెను. అప్పుడు మిము వారికి ప్రియమున్నమే లేదు. దశరథుని మరణము వినిన— రాముని వలెకారుణ్యావాసము విడిన, భరతశత్రుఘ్నులవలె నా బాలకులు “బాపురు”మ్మని గోలపెనారి. వారి జననికిఁ బోయిరి. ఆదుఃఖమును చూచిన యచ్చటి సకలహృదయములకుఁ గూడ నొక్కసారి కంపమెనరు గక్కువచెను. రాముని భయమువ నెవ్వరును గట్టిగా మాటలాడలేదు.

మఱికొంతసేపటికి మరల రామసింగు కన్నుల తెఱచిచూచి “ సింగూ!” అని పిలచెను. కుశలవు లిరువురును బయటికి వచ్చిరి. ‘ యనా! నాకొక్కకోరిక యున్నదోయి! నెఱవేర్చెదరా! వివాహమై భాంతజాతీయుఁడు కానివానికైన నిచ్చినట్టుమని నాయమాట / శప.

చేయవలయునోయి” అని కంఠము మూసికొనెను. వారట్లొనర్చిరి. రామ
సింగు నిశ్చింతగ మరణము నొందెను.

రామసింగుభార్య యప్పటి యాచారము ననుసరించి సహగమన
మునకు సిద్ధపడెను. కుశలపు తల్లియు విచారించిరి. తర్వాత వారికి సేవించి
వారిచరిత్ర మంతయుఁజెప్పి సుఖముగ భర్తతోఁ జితి నురికెను. కుశలపు
లాదంపతులకు సముచితకర్మ లొనరించి వారి కుపుత్రగతులు నొసంగి సహాయుల
సహాయుఁడయ్యెఁ.

మరునాటిదిన మాబాలకుని గుఱించి పౌరజనులందఱు తెలిసికొనఁ
గోరిరి. కాని వారా రాత్రియే సంగ్రామభూమినుండి రామసింగు మిగిలిన
కుమారునిఁ గొనిపోయెను, తన కడకు నప్పగించుకొని పోయెను, అతఁ డెక్కడికో యని
చెప్పుకొనిరి. ఖాసిమునకు భయపడి వారు రాత్రివేళనే పోవుచుండిరని
ఏరి కొందఱనుకొనిరి. కొన్నిదినములవఱకు ఆ రామసింగు దారుణమరణ
మును గుఱించి పురజనులు చెప్పుకొనుచుండఁ గ్రమక్రమముగా మఱచిపోవు
చుండిరి.

సింహానగరప్రతిష్ఠ.

“దుర్గాత్ము నగారివాటినపుడుట రాజ నగరియందు చూడ్కొండా?”

క. పరహితకారి ... [illegible]
... [illegible]
... [illegible]
... [illegible] .

[జన్మసముద్రోకవి.]

సింహానగరము చరిత్రప్రసిద్ధమైన పట్టణము. మహేంద్రసింహుని
పరిపాలనకాలమునకే యాపట్టణము మిక్కిలి ప్రఖ్యాతమైయుండెను. సువర్ణపుర

దుర్గము పడిపోయినపిమ్మట మహేంద్రసింహుఁడే సింహపురనగరదుర్గ
మును మిక్కిలి బలిష్ఠమైనదానినిగాఁ జేసెను. పూర్వ మాపట్టణముగల
చోట నొక పెద్దపట్టణ ముండెడిది. అది క్రమక్రమముగా క్షీణదశకు
వచ్చి, రాజధాని సుపర్ణపురమునకుఁ బోయినపిమ్మట నామమాత్రావ
శేషమై యుండెను. అందు పూర్వము సింహపరాక్రమవంతులగు యోధు
లుండుటచే నానగరమున కీపేరు గలిగినదని కొందఱందురు. మఱి
కొందఱు కేవలము మహిషాసురమర్దనియగు కాళీవాహనమైన సింహ
మీస్థలముననే పుట్టుటచే నాపేరు కలిగినదని యందురు! అందువలననే
మహేంద్రసింహుఁడామహాత్మ్యముగల ప్రదేశమును పట్టణమును దుర్గమును
పునరుద్ధారణ మొనరించెను. ప్రస్తుత మాపట్టణప్రాంతములయందుగల
యరణ్యములయందు సింహములు మాత్రము లేవు. నగరమునందు
శూరులు నంతగా లేరు. ఆకాలమునాఁటికే గణపుత్రులయందైకమ
త్యముచెడి పరాక్రమము క్రమక్రమముగా క్షీణించుచుండెను. అప్పటికి
కీదేశమునందు దౌష్ట్యము ప్రబలి, దేశద్రోహులు, రాజద్రోహులు,
పలువురు తమ భుజబలముచే సంపాదించిన ధనముగొని పరుల
నాశ్రయించి వారికిఁ బరరాజుల సహాయ్యములు నెటుకొనఁజూచి సంపా
దించుటయే సులభసాధ్యమని గ్రహించిరి. కొందఱు గొంతివారలు మహమ్మ
దీయుల సహాయములను గోరుచుండెను. ఎవరు మహమ్మదీయు
లందుఁ జేరుదురో వారికే శ్రేయము కలుగునని ప్రజలు నమ్మి మోస
పోవుచుండిరి. రాజులలో నైకమత్యముచెడి గణపుత్రులపైన శత్రువు
లను బురికొల్పి తావరాపుడు మనలఁ బంచి తమతోడి రాజులపై కసిదీర్చు
కొనుచుండిరి. దేశ మొక్కసమయమున భయంకరయుద్ధములచేఁ బాడై
వేలకొలఁది సుభటులు మరణించుటచే గణపుత్రస్థానము నిర్వీర్యముగు
చుండెను.

ప్రస్తుతము సింహనగరమున పరాక్రమవంతులమని చెప్పుకొను

వారును, బలవంతులమని గొప్పవాండ్రిచ్చిన యోగ్యతాపత్రములను జూపు వారును, పూర్వపు మహామ్మదీయచక్రవర్తులలో జరగిన గొప్ప యుద్ధములయందు తమ పితామహులు ధరించిన గొప్పఖడ్గము తమయింటఁ గలదనియు, యిప్పటికిని నెవ్వరును మోయఁజాలరనియు, చెప్పు వీర పురుషులు ననేకులుగ నుండిరి !

పూర్వము దేశమునందున్న స్త్రీలు సహితము పని వచ్చిన నో కత్తిని బట్టఁగల సమర్థులు, రాజ్యము నాశేషము కాగా రాగ్రిసరులలో నుండి యుండిరి. యుద్ధమయమునఁ బరిమితసైన్యము స్వల్పమైనను ప్రజ లందఱును స్వసహాయములను పడిచి, సకలము బిగించి, తమ రాజునకు బాసట యగుచుండువారు. అట్టివారల యుద్ధమునందు సైన్యముల లోపముగాని, పరాజయముగాని లేని హిందువులతో యుద్ధమునకు మహామ్మదీయులకుఁ గష్టజనకముగ నుండెడిది. ఎక్కడనుండియో కేవలము ధనాశచే వచ్చిన మహామ్మదీయ సైనికు లెంత కష్టసహితులైనను, దేశాభిమానముచేఁ బ్రేరణములకుఁ దగించి యుద్ధ మొనరించునట్టి యిచ్ఛక (Volunteer) సైన్యమున కుద్ది కాకుండఁజేసేవారు. గ్రామములయందలి ప్రజలకు కీర్తి గొలుపుము దోపుడు దొంగతనములను చేసి ధనార్జన మొనరించుటకు వచ్చినవారును లాభ్యసంపాదనార్థము హిందువులు చేయు యుద్ధములయందు విగతజీవు లగుచుండిరి.

సింహానగరమున మహేంద్రునకు స్వల్పముగ మాత్రమే సైన్యమును బోషింపఁగలిగి యుండెను. అతనికడ నిప్పటికి వేయిమంది యాశ్వికులు గలరు. అతని ప్రస్తుతరాజ్యమున కాస్వల్పసైన్యమును భరించుటయే దుర్ఘటముగ నుండెను. ఐనను చుట్టుప్రక్కలఁగల ప్రబల శత్రుమండల మాతనిచే, నాత్మరక్షణముకొఱకు కట్టె యనవసర వ్యయములఁ జేయ ననవసరము గల్గించెను.

సింహపుర మార్గద్వారమున నొకనాఁ డొకమహామ్మదీయుఁడును, మఱియొక క్రైస్తవుఁడును వచ్చి నిలువఁబడి యుండిరి. వారొకనితో నొకరు సంభాషణ మొనరించుకొనుటలేదు. కోటగుమ్మముకడ మఱియొం డుద్వారభాగమున ఇర్వురు సిపాయీలు 'పహరా' నిచ్చుచుండిరి.

మార్గద్వారమున కేబదిగజముల దూరములో నొకమామిడిచెట్టు క్రింద నొకయేనుగు, నొకమావటీఁడు నేమచుండెను. ఆవికృతాంగ మగు దంతి, తొండముతో నాహారమును గబళించుచు, తోకతో నీగలనుదోలు కొనుచు, ప్రక్కనే కూడియున్న బాలుర దూరమునుండి వేయుకొంటెపను ల నోరకంటఁజూచుచు. నిలువఁబడియుండెను. మావటీఁడు బాలకుల నద లించుచు, సభ్యతకు వచ్చిన పెద్దవారలతో నేనుగులనుగురించి జంతుశా స్త్రోపన్యాసము నిచ్చుచుండెను. అతఁ డేనుగు, కల్పితోర్మిలంత గుర్తుంచు కొనుననియు, వానిని సాగయేనుగులు పొందగి పిల్లలుచేయుననియు, కావున నే రెక్కలను బనులు గజములకు చేటలవంటిచెవులు కలవనియు, చిన్నతన ము సందేనుగు లెగిరిగి లవనియుఁ జెప్పుచుండెను! ఇంతలో బుద్ధిమంతుఁ డగు హిందువుఁ డొకఁడు ముందుకువచ్చి "అదిసరిగాదు! మాశాస్త్రము లయందు పర్వతములకు రెక్కలుండెడివని నిరూపింపఁబడియున్నది! ఏనుగు లు పర్వతములకు సాటిలగుదని వినియుండరు. పర్వతముల రెక్కల నిం ద్రుఁడు వజ్రాయుధముచే ఖండించి నష్టపఱచియు నీగజములకు రెక్క లు వృద్ధిక్రింద మారిపోయెనని. పూర్వమేనుగు లెగురుచుండు మాట నిశ్చయము" అని యతఁడు గర్వముగఁ బలికెను. పిల్లలందఱు పక్కున నవ్వి "ఏనుగులకు నిం ద్రుని [illegible] తెచ్చుచుండు మనుజులు చచ్చిపోవు చుండిరి కాఁబోలు" [illegible]. "కావున [illegible] చెప్పుదురు [illegible] [illegible] [illegible] గింపఁబో వుచుండు, [illegible]. కాని వా [illegible] [illegible] చిత్రముగ చిత్రముం

గరమున [illegible]నహామలయింటికడకుఁ బోయినప్పుడు చూచితి"నని యొకబాలుఁ[illegible] చెప్పెను. దానినెవ్వరునమ్మలేదు. ద్వారమువద్ద నిలువబడి యుండిన మహమ్మదీయుఁడు దర్శనమునకు మిక్కిలి తొందరపడుచుండెను. ఇంతలో నొకరాజభటుఁడు వచ్చి ద్వారముకడనున్న యిరువురిలో క్షత్రియుని లోనికి రమ్మని తీసికొని పోయెను.

మహమ్మదీయుఁడు తనకు ముందు దర్శనమొసఁగక పోవుటయేగాక మఱియొక హిందువునకు దర్శనమిచ్చి తన్నుపరాభవించెనని, యుగ్రుఁడై గడ్డముదువ్వుచు ఖాన్ జహాన్ మహమ్మదంపిన యుత్తరము వచ్చుటఁ జించిపారవైచి "వారముదినములలో నీకోటనెవ్వరుఁగొట్టకున్న వో మహమ్మదీయు లందరు గడ్డములు గొరిగించుకొనిపోవుదురు!" అని కృతశపథుఁడై "దూతనగౌరవించుట రాజునగౌరవించుటకాదా?" అని రోషవివశుఁడై తానెక్కివచ్చినకుంజరముపై నెక్కి సుల్తానాబాదునకు వెడలిపోయెను. అచ్చటి బాలకు లందరు కుంజరచరిత్రమును ముగించి పశువులను దోలుకొనుటకును, తోడిబాలకులతో నేనుగు తలపై "నాలుగుకొమ్ములును, రెండుతోకలును" గలవని యుపన్యసించుటకును వెడలిపోయిరి.

పిమ్మట నావచ్చిన క్షత్రియుఁడు రాజుతో నెద్దియోమాటలాడి బయటికివచ్చెను. అచ్చట నిలువఁబడియున్న యాతనిభృత్యుఁ డేమైనదని యడిగెను. "నేనెన్ని చెప్పినను వినలేదు. తానింతవఱకేకకన్యను ప్రేమించి యుండెనట! మహేంద్రసింహుఁడను నాంధ్రదాయము కానలయును. విన వలయు"నని కుమారునిబలవంతముచేసెను! రాజునకువివాహము మహేంద్రునికి గర్వమైనను లేదు. ఋష్యవంటివాఁడు. కాని కఠోరుఁడు ప్రతిజ్ఞాపాలనమునవాఁడే! ఎంతగౌరవముచేసిన నేమిలాభము? ఆచారవిరుద్ధముగ మన బాలిక నీయవచ్చుటయే తప్పు! ఆపనిచేయనొప్పుఁడ కాదు! ఏమిలాభము? వ్రతముపీడినను ఫలము దక్కదాయెను. కఠోరుఁ డెప్పటినో ప్రేమించుచుంటిననియు, మఱియొకకన్యను వివాహమాడననియు, చెప్పెను. ఆకన్యయెవ్వరై యుం

ఏమౌనో మనకుఁ దెలియదు." అని బలువంతు భృత్యునితోఁ గలసి క్షత్రియుఁడు కొండదిగుచుండెను. సగము దిగిన పిమ్మట నాతని కెద్దియో జ్ఞప్తికివచ్చి "ఆకన్య—కిశోరుఁడు ప్రేమించినకన్య—కాకూడదా? అచ్చో—ఏమో? అట్లగునా?" అని వెనకకుఁ బోనెంచి మరలవలదనుకొని కొండదిగుచుండెను.

కిశోరుఁడు ఆసంబంధము చెడిపోయినందులకు సంతసించెను. లలితను బెండ్లియాడుటకు తండ్రియాజ్ఞ—పూర్వాంగీకారము— కలుగ లేదని విచారపడు చుండెను.

పదునైదవ ప్రకరణము.

"నేనుసరిగమాటలాడుట లేదా?"

ఆ॥ వె॥ వ్యసనమింత దేహ మట్టె తాకంగనె
బుద్ధిలోననుండి పోవు నెగసి
మంగు కాయమెత్తి మంటనంటిన వెంట
లోనిమందుమాయ మైనయట్లు.

[వనవాసరాఘవము]

"చూచితిరా! హిందూరాజుల దుండగములు!" అని జలాల్ ఖానుఁడు ఖానుజహానను ఖిల్లాదారుతో ననెను.

"మాటలతో కార్యమేమి? క్రియారూపకమగు శౌర్యతాపకార మొనరించవలయును. మనమెట్లయిన కలహకారణమును గల్పించుకొని యాకస్మికముగ కోటగొని రాజ్యమును సంపాదించవలయును." అని ఖానుజహానుఁడనెను.

«జలాల్! సింహపురదుర్గము—కత్తులు—కన్య కత్తిలో దూరి
కతి రామసింగు గారి త్రిని—రక్తము—నాచేయిని మ్రింగినట్టి చిన్నారి!
యువర్మ్రు—దగుల్బాజీ! వాఁడు మరల కంటి కగుపడుచున్నాఁడయ్యె! గా—
—మ్ము! అల్లాయుద్దీనునకు కుశలమా?» యని యసందర్భముగ మాట
లాడఁజొచ్చెను.

జలాలాతఁడు మైకమున నున్నాఁడని గ్రహించి «జీ! సింహపురి
రాజు వేయిగుఱ్ఱపుదళమున కధికారి. ఇంకను కొల్లలములుగల చిన్న
సంస్థానాధిపతు లాతనికి మిత్రులై యుండిరి. వారిసేనలు గలవు. మన
కడ నాలుగువందలైనను సుశిక్షితులైన యాశ్వికులు లేరు. మహమ్మ
దీయులను భయమున కోట నిలువఁబడి యున్నది. కాని హిందువు లెవ్వ
రైన తలఁచిన మహమ్మదీయులలో సింహపురిదుర్గము వశపడుట
కాఁగలదు.» అని మంచిచెడ్డల నుపన్యసించుచుండెను.

సుశిక్షితులగు భటులు లేకుండిన ఫలోత్సాహమునుండి యాశ్వికుల
ను రప్పించవలెను. లేకుండిన ఢిల్లీశ్వరుని వారు నల్లాయుద్దీనుని కుత్తుకను
వ్రాయుదురు. ఖానుజహాను మహమ్మదును ఢిల్లీయందు లక్షసైన్యమును
బంపుమని యాజ్ఞాపించినట్లు తెలియఁబడుచున్నది.» అని ఖాను జహాను
పలికి తనవున్న మద్యము నొల్లకుండెను. ఆయుద్రేకమున నాతఁడు వారల
నిరువుర సరకుగొనని తలంచిరి. కాని యాతని శరీరమున శక్తి లేదు.

«అయ్యా! తామించుక నిద్రించుఁడు. రేపుసాయంకాలము మరల
దర్శనము కావించుకొందుమ»ని జలాల్ సలాముచేసి గొప్పకంబళ్ళమంటు
నట్లు వంగి వినమ్రుఁడై సత్వరముగాఁ బయటకు లేచెను.

«దౌలత్ ఖాన్! ఈ మూర్ఖుఁడైన జలాలునకు సింహపురి త్తి కెక్కిన
ది. నవు సేనాసమేతుఁడవై తక్షణము పోయి విజయనర్మ్ము—కాదు—
కఠోరసింహులని—చిక్కుకున్న నాయనసలిగ్రీస్తును—తెలిసినదా? మహేం
ద్రసింహులు—బంధించి తీసికొనిరమ్ము! నాకు మైకము గ్రమ్ముచున్నదియు

ప్రస్తుతము నవాబుగారు నాతోడ మాటలాడు సమయముకాదనియు, జలాల్‌ఖాన్ పాదుషాగారు తలంచిరి. ఏమోయి—దౌలత్ నేను సరిగ మాటలాడుటలేదా?" అని వికారముగ నవ్వెను. ఆచూపులయందును మైకము ప్రకటితమగుచుండెను. దౌలత్‌ఖానుడు భయమున "జీ! చిత్తము!!" అని సవినయముగ భయముతో బదులుజెప్పుచు ఖానునియధికారమును గౌరవించుచుండెను.

"ఇంకొకటి! జలాల్! కోపపడకుము! నీవు వెంటనే పోయి పాదుషాగారి యాజ్ఞయైనదని ఫిరోజాబాదు ఖిల్లాదారునకయిదువేల గుఱ్ఱపుదళమును మనకు సహాయముగాఁ బంపుమని—ఫర్మానా—కాదు—తాఖీదును వ్రాయుము." అని మెల్లగా ఖాన్‌జహానుఁ డనెను.

"ఫిరోజాబాదు దుర్గాధిపతి మీపై వాఁడు! అతనికి మీరు తాఖీదేమిటి?" అని జలాలడిగెను.

"మూర్ఖుఁడా! నీకేలయావిచారణ! నాయాజ్ఞయొకటియు, పాదుషాయాజ్ఞ మఱియొకటియునా? పాదుషాయెవఁడు? మేమునిలువఁబెట్టిన బొమ్మ! మఱియునీసైన్యము నాయింటపెండ్లికా? నావివాహమునకా? ఫిరోజాబాదుదుర్గాధిపతి మానౌఖరు? నీవు మాగులామ్! అసందర్భముగ మాటలాడకుము!" అని లేచి యూతనిచిత్తెన్నెను. జలాలుఖానుఁడు కత్తిని దూసి ఖాన్‌జహాన్ కాలిపై వేసెను! ఖాను జహానునకు కాలుపై కొంచెముగాయము తగిలినది. ఇంతలో విజయవర్మవచ్చెనని యొకసేవకుఁడు చెప్పెను. అంతట ఖాను, జలాల్‌ఖానునితో సమాధానపడి విజయవర్మను నాటికాగుమని మైకము తగ్గి, మరలమైమఱచి, యంతఃపురమునకుఁ బోయెను.

మరుచటిదినము విజయవర్మ మహేంద్రసింహుని బంధించుటకు వలయునుపాయముల నెఱుకపఱచి వెడలిపోయెను.

పదునేడవ ప్రకరణము.

“గ్రహణపుణ్యకాలము”

క. క్రుద్ధుండై యహిపాశని
బద్ధుం గావించె నసుర పాలుఁడు గని స
న్నద్ధున్ శరవిద్ధు న్ని
రుద్ధున్ మహీశప్రబుద్ధు రూపసమృద్ధున్.

[భాగవతము]

ఎక్కడఁజూచినను జనము! బండ్లపై వచ్చువారు, కాలినడకను వచ్చువారు, పాలకులపై వచ్చుచున్నవారు, యేవైపునఁ జూచినను ప్రజలు! కొందఱు ముక్తికొఱకు—కొందఱు బిచ్చముకొఱకు—మఱి కొందఱు దొంగతనములకొఱకు—ఇంక కొందఱింక కొన్నిపనులకొఱకు—యేప్రక్కఁ జూచినను మనుష్యులే! అడవి యీఁగినట్లు స్త్రీలు—పురుషులు—పుణ్యస్త్రీలు—వితంతువులు—బాలురు—బాలికలు—కుంటివాండ్రు—గుడ్డివాండ్రు—“అమ్మా! బిచ్చము” “అయ్యా! ధర్మము”—కోలాహలము—కేకలు—సంతోషము— ఏదరి కరిగినను గుంపులే!

మనదేశమునందు పూర్వమునుండియు జనసంఘమును గన్నులారఁ జూచిన కొన్నిపాపములు పోవునని ప్రజలయందొక నమ్మకమున్నది. అనేక ప్రకృతులుగల మానవకోటిని దర్శించుట—అనేక రూపులుగల విశ్వ ప్రపంచమునందలి మనుష్యులను జూచుటవలన లోకజ్ఞానము హెచ్చుటయు, నేనే రూపవంతుఁడను, నేనే విద్యావంతుఁడను, నేనే తెలివి గలవాఁడనను—గర్వముపశమించి, యహంకారముపోయి, బుద్ధివంతుఁడగుటకును, బంధువులు, స్నేహితులు, మొదలగు స్వజనము నెందఱినో కలసి

కొనుటకు, ఏకకార్యమునకై, ఏకఫలాపేక్షకొఱకు, వచ్చిన వేలకొలఁది జన
సంఖ్యయందొక విధమయిన యైకమత్యము—సంఘీభావ మగుపించు
టకు—మతశ్రద్ధాభివృద్ధి కలుగుటకు—తీర్థయాత్రలు, పుణ్యనదీస్నానము లు
న్నేర్పడియుండును! వీనిప్రస్తుతఫల మిందుకు వ్యతిరేకమై తీర్థయాత్ర
దొంగతనములు మొదలగు సిలుగుల కాలవాలమై నిష్ప్రయోజన
మైనది!

మాఘశుద్ధ పౌర్ణమికి మహేంద్రసింహుఁడు పుణ్యజలస్నాన మొన
రించుటకు నిశ్చయించుకొనెను. కొలఁది పరివారముతో బయలుదేఱి నగ
రున కొకక్రోసుదూరమునఁగల సువర్ణముఖీనదికి వెడలిపోయెను. నాఁడు
హిందువుల కేగాక, మహమ్మదీయులకును పర్వమే! పైగా చంద్రగ్రహ
ణము! చుట్టుపట్ల పట్టణములనుండియు, జానపదములనుండియు, పెక్కు
మంది యోజనదూరమునఁగల గ్రామముల కొకటిరెండు దినములు ముందు
గనే పోయి నిలువయుండిరి. ఆదినమే పర్వము! గ్రహణపుణ్యకాలము
కూడ నగుటచే ఫలము ద్విగుణమని ప్రజలు తలంచిరి. పురోహితులు
గోదాన భూదానములు స్వీకరించుటకు నాఁటిఫల మితరపర్వముల కంటె
శతగుణమో, సహస్రగుణమో, యని శ్లోకములను కొన్నిఁటిని పఠియించి
యాత్రికులకు బోధించుచుండిరి. కాని యందఱు నాపర్వము కొంచె మధిక
ఫలముఁ గలదనుకొనుటకు మాత్రము సందేహించి యుండలేదు.

ఆకాలమునందు నిప్పటివలె క్రైస్తవమతబోధకులుగాని, సంఘసంస్కార
కులుగాని, యచ్చటకుఁబోయి స్నానమువలన ఫలములేదని యుప
న్యాసము లిచ్చువారెవ్వరును లేరు. కాని నాలుగ్గడువందల యశ్వసైని
కులు నాలుగు గడియల రాత్రి యుండఁగనే నదికి రెండుక్రోసులఁగల యర
ణ్యభాగమునఁ బసఁ జేయుచుండిరి. ఇదియేమి వైచిత్ర్యమురా? ఆకాల
మున సామ్రాజ్యము నధిష్ఠించి, శిరస్త్రాణములను బిగియించి, హిందువులను
తమప్రక్కకుఁ ద్రిప్పుకొనఁ బ్రయత్నించుటకు మహమ్మదీయుల కవసరము

లేదు. "దండం దశగుణంభవేత్" తమ కనిష్టమగు విగ్రహారాధనము మున్నగుకార్యములను జేయు హిందువులను, మహమ్మదీయు లాగ్రహపూరితులై మానవులకుఁ గొట్టి బాధించెడువారు. అది వారికి మిక్కిలి పరిహాసకార్యముగనో, యింటికడకుఁబోయి భార్యలతోఁ బ్రగల్భములను వర్ణించునప్పుడు వీరరసముగనో, ఉపయోగపడు చుండెడిది. అందువలన హిందువులు మహమ్మదీయులకు బెదరి తమ కర్మల రహస్యముగ నెరవేర్చుకొను చుండెడివారు. నాఁటిదినమున నదిపొడవునఁ గల యాత్రాపరులందఱు నీమహమ్మదీయులను జూచి మిక్కిలి భయపడిరి. కొందఱు మహమ్మదీయు లావ్రక్కను స్నానముజేయుచున్న నాలుగువేల హిందుదువులను నరికివేసిరని చెప్పిరి. కొందఱు నోట తుపాకులను బెట్టి కాల్చుచుండిరని చెప్పిరి. కొంద అడవులలోనికిఁ బారిపోయిరి. కొందఱు మిద్దెలు వృక్షములు నెక్కి "బ్రతికియుండిన బలుసాకుతిందుము" [illegible] వెఱచి మరుగుపడియుండిరి. [illegible] నేమికారణముననో యెవ్వరిజో[illegible]తము యశ్వముల నతి జాగరూకతతో నడిపించుకొను[illegible] పోవుచుండిరి.

మహేంద్రసింహుఁ [illegible] నోట సువర్ణముఖినదీతోయంబుల సుస్నాతుఁడై జపముఁజేసికొనుచుండెను. ప్రక్కనే సుమారొక సహస్రముగోవులు—కొన్ని యీనినవి—కొన్ని యీనుచున్నవి—కొన్ని యీనను న్నవి, నిలువఁ బడియుండెను. [illegible]తెలగు బ్రాహ్మణు లనేకులావ్రక్కనే నిలుఁబడి యుండిరి. కొం[illegible]బ్రాహ్మణులు కూర్చునియుండిరి. మఱి కొందఱు స్నాన మొనరించు[illegible] కొందఱు వేదాధ్యయనముఁ జేయుచుండిరి. మహేంద్రసింహ[illegible]పముఁ జాలించి, కొంతవడికి లేచి, దానములకు గోవులన్నియుఁ[illegible] నున్నవాయని, పురోహితు నడిగెను. ఇంతలో నెచ్చటనుండ[illegible]చౌలత్ ఖా నారంగమునకురికి "సిద్ధముగ నున్నవి! తమరు న[illegible] గ్గిగా తీసుకొనిపోఁబడుటకు సిద్ధపడుఁడు.

లేనిపోని బింకములకుఁ బోయెదవో నరుగో నా మైమనందల భటులును «మిమ్ములను మీరుఘూరీకొమ్ముల సైన్యమును బరిమార్చెదరు." అని కొంచెముదూరములో నిలువఁబడియున్న తనసైన్యమును జూపెను. దానములను గ్రహించుటకు వచ్చిన బ్రాహ్మణు లందఱు తలయొకపిడికెడు యిసుక నాసైన్యముపైఁజల్లినచో నాసైన్య మేమియును జేయఁజాలక కప్పడిపోయి యుండెడిది. అచ్చటి యాత్రాపరులకును, బ్రాహ్మణులకును, తమరాజును సంరక్షించుకొనవలయుననుబుద్ధి పుట్టుటకుఁ బూర్వమే వారి పిక్కబలము వారి బుద్ధిబలమును మీరుటచే వా రదృశ్యులైరి. బలముగల సైన్యముగలవానికే జయముకదా! "ధర్మమేజయము"ను దినములు పోయినవి. అర్థబలము, సంగబలము నుండినచో ధర్మబల మవసరము లేదు! మహమ్మదీయసయినికులు దానములకొఱకు నిలువఁబడియున్న—నిండుచూలుతోనున్న—లేగలను మాతృప్రేమ ముట్టిపడ నాకుచున్న—ఇంతవరకును గష్టపడి యిప్పుడే యీనిన తన ముద్దులలేగను కన్నులార చూచికొని తానదివఱకు పడినకష్టమును మఱచి సంతసించుచున్న—ఆగోసహస్రమును- ఆమహమ్మదీయసయినికులు కత్తులతో నరికివైచిరి. వారి కది వినోదమును గలిగించుక్రీడ! వా రెన్నిగోవులను నరికిరో—అన్ని బహుమానపూర్వక ప్రీతివాక్యములు—వారి మతిగురువులు—వారిభార్యలు—నుడువుదురు. ఇదియే వారిధర్మము!

ఈనురాగతకృత్యమును వారించుటకు మహేంద్రుని కొలది పరివారము కత్తుల దూసెను. కాని మహేంద్రుఁడు కన్నీటితో "మీరల్లు తెలిసియు నగ్నిముఖముసఁబడి మీదాతాపుత్రులకు దూరమైన ప్రయోజన మేమియుండును? గోవులు—నిష్కారణముగ—దానము లీయవలయునని తెచ్చినవి—నాదౌర్భాగ్యవశమున—అమాయికదృష్టులఁ బరవు నోరులేని జంతువులు—నాకండ్లయెదుట చిత్రవధ నొందినవి. నేను తన పుత్రుఁడనయ్యు వాని ఘోరమరణమును కన్నులారఁ జూచియు నాగుం

డెలు నశిక్కలుగాక—జీవించియుండెను. నేనిక రాజునై యుండిన ప్రయో జనమేమి ? మీ యింటికిపోయి కుమారునితో నీసంగతి వచియించి నంశ గానముతుమఱువవలదని చెప్పుఁడుపొండు!" అనిచెప్పుచువలవలయేడ్చెను. రసపుత్రుఁ డబ్బేల యేడువవలయును ? "సమయము తప్పివచ్చెఁ" దని దుఃఖించుచు భృత్యులు వెడలిపోయిరి. వృద్ధపురోహితుఁ డేమియుచేయఁ జాలక "మ్లేచ్ఛులైన నిట్టికౄరకృత్యములు చేసియుండఁగఁ జూడలేదు. ఓరీ ! మారాజుతో నన్నుకూడ కట్టుకొని పొండు ! ఇట్టి దారుణ్యకృత్య ములు జరుగు భరతఖండమున నిఁక మాబ్రాహ్మణ ధర్మములు నిలువఁ జాలవు. రాజులు పోవుచున్నారు" అని రాజుని కౌగలించుకొని దుఃఖిం చెను. తనకు పితృసమానుఁడును, వయోవృద్ధుఁడునగు, పురోహితు నూర డించి, సమయము వచ్చిన మరలవత్తును. నన్నాశీర్వదించి పొండ"ని రాజు సంస్కృతభాషలో చెప్పెను. మహమ్మదీయులు, "హిందువులు స్త్రీల వలె నేడువగల"రని నవ్వసాగిరి. పురోహితుఁడు పోవుచుండ నాతని దర్భా సనము నొకమహమ్మదీయుఁడు లాగి పైకెగరవైచెను. పాపమావృద్ధుఁడు ప్రాచీనమైన తన దర్భాసనము మైలపడుట కెంతయు వగచి—కల్ప వృక్షమువంటి ప్రభువుకంటె దర్భాసన మధికమాయని విరక్తిచెంది, మానసికముగ వారి కపజయము గలుగుటకు శపించి వెడలిపోయెను.

పిమ్మట రాజు "నేనిప్పు డెచ్చటికిరావలయును?" అని ఖానునడిగెను. ఖానుఁడు "పిమ్మటఁ దెలియును" అని యాతనిని బంధింప నిరువురు సేవ కుల కాజ్ఞాపించెను.

"నన్నేల బంధింపవలయును? నేను మీభృత్యులనడుమ నిలువఁ బడి వచ్చెదను. నన్నిట్లు తీసికొని పోరాదా?" అని మహేంద్రుఁ డనెను.

"పల బాధాపవలయునా? నిన్నోడించితిమి కావున! తెలిసినదా?" అని ఖానుఁడనెను.

"నీవు నన్నోడించితివా? అట్లె సంతసింపవచ్చును. కాని నీవను

కొనుచున్నట్లు నీవు కత్తితోనే నన్ను జయించితివని మాత్రము సంతసింప కుము. మాభృత్యులలో నొక్కఁడైనను—అప్రస్తుత మేల?" అని మహేంద్రుఁ డూరకొనెను.

"సగముచెప్పి భయమా? ఆమదాసినలె యేమ్సులా? హిందు వులవంటి పిరికిపందు—" అను దౌల్తఖాను నడ్డమువచ్చి

"ఓరీ! తుచ్ఛుఁడా! నోరుసడలించుకొనుము! ఈతఁడు మహేంద్రుఁడు! సింహుఁడు! మాతో పరియాచకమా?" అని మహేంద్రుఁ డనెను.

"తుచ్ఛుఁడా! ఏమిబింకములు! చింతచచ్చినను పులుసు చావ లేదు! మేము చక్రవర్తి సేవకులము!" అని దౌల్తఖానుఁ డనెను.

"ఓరీ! రాజాధిరాజునైననేమి? పిరికితనమున్నచో మోసమే శరణ్యము! ఛీ! జయాపజయములు దైవాధీనములు! జయమునొందితి నని గర్వపడుచున్న నీయమాయకత్వమునకు నవ్వువచ్చుచున్నది. అయి నను—చవి జూడ గోరికయున్నచో నొక కరవాలము నాకొసఁగి మీరు నల్వురు నల్వు రొక్కసారి నాపై కిరింపుఁడు! అప్పుడెవరు గెల్చునది చూతము! అది మగతనము! అదె జయము! అట్లుగాక కేవల నైదిక కర్మిష్ఠుల యందున్న మహాత్మకస్మికముగ దొంగదారుల సైన్యముతో వచ్చి, దొంగతనముగ పొంచియుండి చుట్టవేసి—జయించితినని గర్వ పడెదవేల? అయినను నీసంతోషమేల పోఁగొట్టవలయును? అను ...ము! నేను చిక్కితిని. మీచక్రవర్తితో మాటలాడ కుతూ హలమున్నది. ఈవేషమునఁ జూడ వేడుక గలదు! కాని కారులరవకుము! స్వాతంత్ర్యము పోవుచున్నను—రాజ్యము హీనమైనను,—రసపుత్రుఁడు పరాభవాగ్ని సహింపఁడు! మరువకుము!"

"అటనే—ఖుస్రూ—బంధించుము—ఇట్లే వాగును" అని ఖానుఁ డనెను.

"మూర్ఖుడా! నోటికివచ్చినట్లు ప్రేలుట సజ్జనలక్షణముకాదు! అస్త్రశస్త్రంబులు భయములేక సతతము రణభూములందు బాహువులను నమ్మిన యేమీ యవనదండసైనికులను దునుమఁగలుగుదు సుమా! మేకలమందయే! ఒక్కపులి—అని మహేంద్రుఁడనెను.

"ఎచ్చటకుఁ బోవలయును మనము?" అని ఖాను నడిగెను.

ఖానుఁడు రాజువచనములకు లొంగిపోయెను. కాని యాతని నొక పల్లకిలో బంధించుట మానలేదు. పిమ్మట దౌలతు పల్లకి నొకసైన్య మధ్యమున నుండునట్లు చేసి సుల్తానాబాదు దుర్గాభిముఖుఁడై వెడలి పోయెను.

పదునాల్గవ ప్రకరణము.

"శత్రువులు! యుద్ధము."

ఆ. వె. అంటుకొన్నయలుగు నాగ్రహింపఁబడిన
విడువ వలదు నైచ్యమున శత్రు
రక్తమాంసములను బృథివి తృష్ణార్తులఁ
గ్రోల్చి తృప్తిఁజేసి విడువకుండు.

[పానుగంటి లక్ష్మీనరసింహారావు.]

మహేంద్రసింహుని మహమ్మదీయులు బంధించుకొని పోయినను వార్త యాత్రికుల కందఱకు వెల్లడియయ్యెను. వారందఱు పారిపోవుటచే నీవార్త దేశమంతట గుప్పుమని ప్రకటితమైనది. కిశోరసింహునకీవార్త తెలియుటతోడనే తోఁకద్రొక్కిన త్రాచువలె లేచి, తన గుఱ్ఱపుదళముతోఁ బోవ సమకట్టియుండెను. చారులచేఁ బంపి మహమ్మదీయ సైన్యముయొక్క స్థితిగతుల నారయ నెంచియుండెను కాని యది యాల

స్యమునకుఁ గారణ మగును. ముఖ్యపట్టణముల నీసంగతి దండోరా మూలమున మాత్రము తెలియఁబడెను.

మహమ్మదీయులు మహేంద్రసింహునితో కెంపుజాము లగునప్పటికే సుల్తానాబాదునకుఁ బోయిరి. అప్పటికే ఫిరోజాబాదునుండి గొప్పయశ్వదళముకూడఁ జేరి గుడారముల పెట్టించుకొనుచుండెను. ఆసముద్యాయమును జూచి భయపడి హిందూరాజు లెవ్వరును రాకుండిపోయిరని యుద్ధమునందుండగు ఖాన్ జహాన్ సయిన్యము సంతోషము గ్రామము బయటనున్న పెద్ద మైదానములోనే నిల్పి యుంచెను. రాజును గ్రామములో నొక చిన్నకోటలో ఖైదీగా నుంచిరి. ప్రజలమంచిగృహము లందే యారాత్రిమంతయు లగు రాజులుండవలసిరి. చెూనాల యుద్ధ సమయము నందుఁగల మహేంద్రసింహుని కా చిన్నకోట మిక్కిలి బాధాకరముగ నుండెనని వేరుగఁ జెప్ప వలయునా? ఆ ఖైదుఖానా కరుప్రక్కలను యమదూతలవంటి ముష్కరతుర్కభటులు లెందరో కావలి గాయుచుండిరి.

“ఖాన్ జహాన్ మిక్కిలి పిరికివాఁడు. అందువలనే లలితను దీసికొనివచ్చుటకుఁ బ్రయత్నించినప్పుడుగాని, మహేంద్రసింహుని బందీకృతునిఁ జేసిన సమయమునందుఁగాని, తాను సయిన్యములోఁ బోయియుండ లేదు. ఆతనికి నాయకత్వ యందుగల ప్రీతిలో సహస్రాంశమైన యుద్ధము నందు లేదు. ఆతనికిఁగల స్త్రీలోలత్వమునుచూచిన నాతని యుద్ధప్రీతి యెంతమనకుఁ బోధకమగును. ఆతనికిఁగల దురాశ యపరిమితము. ఆనాఁడు చూచితివిగా! ఆతని దౌర్జన్యము! తిన్నఁబోయెను! అశక్తుఁడయునంతే! అశక్తుఁగలవానికే దుర్జనత్వము. దుర్జనుఁ డగుటనే యాలోచనముల యందు క్రిందికి దిగజారిన సూత్రములఁ బన్నును. అతఁడు మిక్కిలి భయపడుచున్నాఁడు. కిశోరసింహుఁడు మిగిలియుండుటయే దీనికిఁ గారణము సుమీ!” అని జలాల్ దౌలతుఖానుతో చెప్పినది ఖానుజహానువిని క్రుద్ధుఁడై నేఁడు తన పౌరుషము బ్రకాశింపఁజేయఁదలంచెను! గుజ్జుపు

దళ మైదారువేలు వచ్చియుండుటచే ఖానునకుఁ బిరికితన మంతయుఁ బోయినది. ఇప్పుడు వీరరస మాతనిముఖమున తాండవమాడుచున్నది. రసము రసమువలననే వృద్ధిఁజెందవలయును. ఆతఁడు వీరరసమును సోమరసపానమువలననో, దాక్షిణాత్య స్త్రీకటాక్షములవలననో, మిశ్రమ మొనర్చి యొక విధమయిన యపరిమితసంతోష మొలుకుచుండు మహేంద్రసింహుని కిచ్చుఁ బోవ కుతూహలపడుచుండెను. కాని యాతఁడాసింహుని పరాక్రము మాటిఁగియున్నవాఁడగుటచే నాతనిచెంతకుఁ బోయినదో, బోను నుండి వెలువడిన సింహమువలె తనపై బడి తన్నొక్క ముద్దగ కబళించు కొనపోవునని యాతని నాఁటికి చేయ సాహసింపలేదు. విజయవర్మ కీసంగతి ఖాన్ వర్తమానముఁ జేసెను. కాని యాతఁడు తనకు వ్యాధి కలిగినదనియు, సమయమునకు గాకపోతినియు బదులు పంపెను!

ఖాన్‌జహాన్ నాఁడు రాజు చిక్కినందులకు మిక్కిలి సంతోష స్వాంతరంగుఁడై తనప్రియ భార్యలందఱకుఁ గ్రొత్తనగలను, దాసీలను, బహుమానముచేసెను. దౌలత్‌ఖాన్‌నుకు సింహనగర సంస్థానములో సగము భాగము జహాగీరిచ్చుటుల వాగ్దానముఁ జేసెను. రాజునుఁ దీసి కొని వచ్చుటకై పోయిన తనసయిన్యమున కొక నెలజీతమధికముగా, నీనామిచ్చునట్లు నియమించెను. క్రొత్తగా ఫిరోజాబాదునుండి వచ్చిన సయిన్యమునకు విందులుఁజేయించెను. మీరు నమ్మరు కాని నాఁడు ఖాన్‌జిహాన్ మరియొక వేయిగోవులను నఱికించెను. ఫులావులు, షర్బతులు, కూరలు, పిండివంటలకు లెక్కయే లేదు. అన్నిటికన్నను ముఖ్యమైనది. సీమసారాయము! కాని యది యచ్చట విరివిగా దొరకదు. దేశపు సారాయమైన ముందు జాగ్రతపడిన కాని యేఁబదినిమిది వేలమంది కెట్లు దొరకగలదు! కావున ఖాన్‌జహాన్ భిల్లులవద్దను కోయవాండ్రవంటి యడవిజాతి "యభారుల" వద్దను యితరసారాయముల నున్నంత వరకు దెప్పించెను. సారాయము చాలనందున, రసములు, బాసలకొలంది

ఒప్పించబడినది. అగపడు చెప్పియుందురా ? తాటిరసము (కల్లు) ఈత రసము—సీసీగా దొరకు తెలుగరసము—పిరికిపైన భంగు! ఇంకనునోపిక గలవారికి గంజాయియున్నది!— పైన హుక్కా ! పద్దియుద్యోగియుల కన్నతములకు చిన్నది మాదుమ్ హల్వా ! నేనేమోల ? సుల్తానాబాదు నందేమి ? మహమ్మదీయ శిబిరమునందేమి ? రసము—పరసమాయున కాలించి, నానా మయములు—జలిక లోయు కాలువలు గట్టుమించెను.

పుణ్యపురుషులుగల, మంచి మనస్సులుగల రొక్కటైన మహేంద్ర సింహాసన భోజనవిషయముగాని, యారోజుచున్న తెమయన్వయాల శాంతి సుఖప్రవర్తించివారిని బోధించువారు లేకపోయిరి. రసము లోలుపులైయుండుట ఘవిషయములు చెలిపిన, రసాభాసమగునని సజ్జనులెవ్వరు చెప్పరు— చేసేదేమి—ఉన్నను చెప్పుటకు సాహసింపరైరి.

మహమ్మదీయులు చంద్రదర్శనులు—వారికి పూర్ణిమా పండుగ ! అందున మహేంద్రసింహాసనము దొరకుట పండువపండుగ ! వారికి నిగ్రహాణ పుణ్యకాలము ద్విగుణముగ ఫలమునిచ్చుచున్నను, శతగుణము, సహస్ర గుణము, ఫలితముగలుగుచున్నదని సురాభాండములను లెక్కకొను సయినికులు కేకలవేయుచు పరిహాసము లాడుకొనుచుండిరి. బ్రాహ్మణులు వెనుకచెప్పిన పుణ్యాదిన ఫలమిట్లు ముగిసినది!

మైకమే మరణము. నిద్రకూడ యొకవిధమైన మరణమే ! అందు [illegible] మైకము మరణాంతకంటెను బాధ [illegible] పాపకారణము!" అని బోధించు రసాయనశాస్త్రజ్ఞు లెవ్వరు నానాటి కాభాగము లకు వచ్చియుండలేదు. కావున మహమ్మదీయభటులందరు క్రమముగా మత్తులై లోబడి కనుమూయుటకు సాగించిరి. క్రమక్రమముగా నాశిబిరము— సుల్తానాబాదుపాయు—సమస్తమును నిశ్శబ్దతనొందించుకొనకు బోయి నిద్రించుచుండుటచే మూర్ఛిల్లిన నిశ్వాసములు మాత్రము భీకరముగ

నుండెను. ఇంతలో నిర్వురు పురుషులొక స్వల్పసైన్యమును నడిపించు
కొనుచు మహమ్మదీయ శిబిరముకడకు పొదలమాటునం బడి వచ్చుచుండిరి.
ఎవ్వరును కదలుటగాని, మెదలుటగాని, లేకయుండుటం గాంచి, గాఢనిద్రా
పరవశులై యున్నవారిని నరకుట పౌరుషముకాదని యెంచి, తమగుఱ్ఱము
లచే నాభటులను ద్రొక్కించుకొనుచుం, గోటలోనికిం బోయిరి.

కోటలోనికిం బోయినవారివలకు రాలేదు. ఇంతలో మహమ్మదీ
య శిబిరముకడకు దౌలత్ ఖాన్ పరుగు పరుగున వచ్చి "కిశోరసింహుడు
వేయిమంది యాశ్వికులతో వచ్చి కోటం బ్రవేశించుచున్నాడు! లెండు!
లెండు" అని సయిన్యమును హెచ్చరించెను. నిద్రాభంగకరమగు నాకూ
తల గూసిన దౌలత్ ఖానును గొంక మహమ్మదీయసైనికుండు లేచి "అర
వకు! ఎవరుపోతా! మహేంద్రసింహుని ఖైదై యుండని నాభాస
ముగ నికిశోరసింహుండేల" అని తనకరవాలమున నాతనిశిరమునెగఁగొట్టి
"ఇంకనెవ్వరు మాటాడుటకు [illegible]" యనుగొణుగుకొనుచు తిరిగి పరుండి
నిద్రించుచుండెను. పాపము! దౌలత్ ఖాన్ యమసదనమునకుం జని
యెను. కాని యాతని సింహాసనమువలెనున్న మొండెమునుండి క్రొన్నె
త్తురులు చిమ్ముటగొట్టమునుండి వచ్చునట్లు, పైకిలేచి ప్రక్కనే నిద్రిం
చుచున్న భటులపైఁ బడెను. ప్రక్క నొకఁడు నోరుం దెఱచి వెల్లకిలం
బడి గుఱ్ఱుబెట్టి పెద్దధ్వని జేయుచుండెను. దౌలత్ ఖాన్ రుధిరమాతని
ముఖముపైఁ బడెను. ఆతనిగుఱ్ఱు శబ్దముతో నోటిలోనికిని, ముక్కు ద్వా
రములలోనికిని రక్తముపోయినది. ఆతఁ డదిగొని యనిలేచి చూచి
"శత్రువులు! యుద్ధము! ఖిల్లా! స్వాధీనము" అని కేకలు వేయుచు రొజు
చు నలుదిక్కుల పరుగిడసాగెను. ఈ పరుగులును మైకమునందే శత్రువుల
రాక యాతఁడు నెఱుఁగఁడు! కోటలోనికి బోయిన వారేమైనదియునుం
దెలియలేదు. నిద్రకండ్లతో నున్న మహమ్మదీయులు మత్తులో లేచి యొకరి
నొకరు శత్రువులనుకొని పొడుచుకొనుటకుం బ్రారంభించిరి. కిశోరసిం

పదునేడవ ప్రకరణము.

హూణుని సయిన్యము మహమ్మదీయ మారణహోమమునకు సహాయపడెను. గొప్పసంకులయుద్ధము ప్రారంభమై వారివీరరసమును, జీలుగరసమును కలియుటచే కావలయు రసాయనసమ్మేళనమున రుధిరసముగమారి, యామైదానమంతయు వెల్లువలై ప్రవహింపఁ జొచ్చెను. తుచ్ఛపుమైకము! దుర్మార్గపురసము! తుదకు తత్సేవ్యుల రసమును పీల్చిపిప్పిచేసి, చల్లారినది! బయట మహమ్మదీయ సయిన్యమంతయు నాశనమొందినది. ఖాన్‌జహాన్ మహమ్మదు షాదుషాగారిప్పు డేమూలనుండి యున్నారో? ఈవచ్చిన యిరువురాశ్వికులలో నొకఁడు మన కిశోరసింహుఁడే! నలువదియేబది వత్సరములు దాఁటినయీరెండవవాఁ డెవ్వఁడో యనకుఁ దెలియదు. వీరిర్వురు రామహేంద్రుని గుఱ్ఱపుదళమును నడిపించుకొని వచ్చిరి!

పదునెనిమిదవ ప్రకరణము.

“ఆపిల్లలేమైరి?”

గీ. “అంత గ్రామనివాసిస్త్రీ ప్రముఖు లొకండు
బాల్యమందేగతించిన బాలుఁ దెచ్చి
శేని ద్వారమ్మునను డించి దీనుఁ డగుచు,
వంకనుందుంచుకొని యిట్లు పలుకఁ జొచ్చె”

[గృహదహనము.]

తలవని తలంపుగ సుల్తానాబాదు విజయము మహేంద్రసింహునకే చేకూరినది. వీనిసాహసికులకైన సహాయముకొలఁదిగలేదు. శత్రుప్రులందఱు పడిన పిమ్మట కిశోరుఁడు తిన్నగ లోనికి ప్రవేశించెను. పిమ్మట కోటయందు మిగిలియున్న స్త్రీలను, పురుషులను, గాయములొందినవారిని,

క్రమక్రమముగా సభాభవనమున సింహాసనస్థుఁడై యున్న రాజుకడకు తీసికొనివచ్చిరి. రాజు శరణుపొందినవారికిని, వితంతువులకును, గాయము లొందినవారికిని, తగినవసతులేర్పఱచెను. వారిందఱికిని సంపూర్ణముగ ధన మిచ్చి సకలసదుపాయముల నొసఁగి, శత్రువులచేతనే పొగడ్తఁగనెను.

పిమ్మట ఖాన్ జహాన్ ఖానుఖానారిని కుటుంబముతో దెచ్చి రాజు ముందు నిలువఁబెట్టిరి. స్త్రీజనమును దెచ్చిన భృత్యులపై మహేంద్రుఁడు మండిపడి వారినానలకు బంపి ఖానునకు మరణశిక్షవిధించెను. ఇంతలో ఖానుఁడు గజగజవణఁకుచు నేలపైఁబడెను. అప్పు డచ్చటికి మేలిముసుంగు తొలఁగించి స్వర్ణకాంతులీను ముఖసౌందర్యముగల బాలికయొకర్తు వచ్చి రాజుకాళ్ళపైఁబడి తనతండ్రియగు ఖానునిరక్షింపుమని బ్రతిమాలుచుండెను. ఖానుఁ డేడ్చుచుండెనని వ్రాయుటకు మనస్కరించుటలేదు. ఆతఁడు "అల్లా" యని దైవప్రార్థన మొనరింపసాగెను.

ఇంతలో నొక బాలుని—పదిపదారు వత్సరముల ప్రాయము వానియుద్ధరంగమునుండి యిరువురు సేవకులు తీసికొనివచ్చి జాగ్రత్తజేసి రాజుకడఁ బెట్టిరి. అతఁడు మూర్ఛనొందియుండెను. కొందఱాతని గుండెపై చేయునైచి చూచి ప్రాణములున్నవని నిశ్చయించిరి. ఈబాలుని జూచినప్పటినుండియు [illegible]నాసనముపైఁ గూర్చునియుండిన కిశోరుని తో నశ్వపృష్ఠమ్మున[illegible]ఫునొని వచ్చిన యపరిచితవ్యక్తి నింత విశేష మునకు లోనయ్యెను. [illegible]దఱ బాలకుని సుఖముగ బరీక్షించి లలిత కుమారి పురుషవేషముతో వచ్చినదా యని యాశ్చర్యపడఁజొచ్చెను. పలు వురు బాలికలెల్లరు య[illegible]చ్చిరెల్లు తాను జదివినగ్రంథములు జ్ఞప్తికి వచ్చెను. ఆబాలుని [illegible]నచినవన ఫలకమున లలిత ముఖచిహ్నము లచ్చుగుద్దినట్లుండెను. రాజాబాలకుని వైద్యోపచారము చేయించి తీసి కొనిరండని సేవకుల[illegible]ంచెను. ఖానుఁడాబాలుని చూచినప్పటినుం డియు దుఃఖమతిశయి[illegible]స్ఫుటముగ నేడ్వఁదొడంగెను. ఖానునితనూజాత

నావలకు, బంపుమని రా జాజ్ఞాపించెను. ఖానునికి మరణముతప్పదని కిశోరుఁడు పలికెను. ఖానుఁడు మరల మూర్ఛనొందెను. అతనినింక నేదదీర్ఘనిద్ర పట్టుట కుటుంబమును జూడనిచ్చి మరల తెండని మహేంద్రుఁ డనెను. ఖానుఁడు సభలోను న్నప్పుడు పశ్చాత్తాపపరిదర్శకమగువదనముతో నపరిచితవ్యక్తియగు శూరునకు నమస్కరించుచు వచ్చెను. కిశోరుఁ డాబాలుని జూచినప్పటినుండియుఁ బరధ్యానముగనుండెను!

అంతట రాజపరిచయుఁడగు శూరునిజూచి "అయ్యా! దీనుల నందఱనుచితరీతి కిశోరుఁ డాదరించుటకుఁ బోవును. దయయుంచి మీ కాపురస్థల మెద్దియో, మీ రెట్లు కిశోరునిగలసి కొంటిరో, మీకు మాపై నింత యనురాగము కలుగుటకు కారణ మెద్దియో, సెలవొసంగి, మాకు నేఁడు యుద్ధమున సహాయ మొనర్చి మీకృపారసమునకుఁ జేతనైనంతలో ప్రతియొనర్ప నన్నుజ్ఞ నీయవలయును" "అని ప్రార్థించెను. కిశోరుఁడు బాలునికడకు వెడలిపోయెను!

అప—నావివరములు మీకుఁ దెలిపిన మీకును సంతాపము కలుగును. అదృష్టహీనుఁడగు నాబోటిసామాన్యుని చరిత్రము వినుటవలన మీకేమి ప్రయోజనముండును.

మహేం—మీరీదినమున నాగంతుకముగవచ్చి, మాప్రబల శత్రువగు ఖాన్‌జహానును కత్తియుద్ధమున నోడించి, శిరఃఖండనముచేఁ జంపకపోయినను చంపినంతపని చేసితిరని వింటిని. మీకు నాతనికి జరిగిన సంభాషణమును విని కిశోరుని మాటలవలన మీకతఁడు పరిచయుఁడైన ప్రబలశత్రువని తెలియుచున్నది. శత్రువునకుఁ జేసిన యుపకారమే, యాతఁడు గ్రహించినచో శిరచ్ఛేదమగును. గోహింసాపరులగు మహమ్మదీయ ప్రచారమీపాంతములయందు కొంతపట్టునైన నుండకుండఁగఁ జేయుటయందు, మీ బాహుబలము నుపయోగించి మాకును, మారాజ్యమునకును—ఆర్యావర్తమునకు—మహోపకార మొనరించి సుక్షు

త్రిసులైరి. మీవాలకమునుబట్టి మీరొక గొప్పయింటి రసపుత్రులని తలంచెదను. మీరెవ్వరో—మీరేకారణమున మాకింత మహోపకారమునర్పితిరో—మీకు నేనెట్లుపయోగపడుదునో—నన్ను మీభృత్యుని వలెనెంచి యనుజ్ఞనీయ కోరెదను." అని గుచ్చిగుచ్చి యడిగెను.

అప—మీరింతగా బలవంతము సేయుచుండ చెప్పకుండుట యుచితముకాదు. నాదుఃఖకరమగు చరిత్రమును సంక్షేపముగఁ జెప్పెదను. నేఁటికి కొంత నాదుఃఖశాంతి యైనది. ఖానుని నేను వధించినను, మీరాతని పూర్వకృత్యములకు మరణశిక్ష విధించిరి. నాపరిబలశత్రుప్రరక్తమును కన్నులఁ జూడఁ తలఁచిన నాకాతఁడు శరణార్థియగుట విడిచితిని. ఈనాఁడు నాకంటఁబడినప్పటినుండియు, నాహృదయమున మండుచుపోవుచున్న దుఃఖానలము నింత నెపలగ్రిక్క యన్నపగ్గెము మాడ్కి తెలితినాం డెదను. వినుఁడు! పరమదుర్మార్గుఁడగు ఖానుని బరిమార్చుట కైపులనే చిరకాలమునుండి మారువేషమునను సమయమునకు వేచియుంటిని. అస్థిబలముగాని, యంగబలముగాని లేని నాకొకరికి దత్తయోఁ పోవుచుంటిని. తుదకీయుద్ధముసంగతి తెలిసి మీసహాయమని యనుమతిపొ సశ్వసైన్యముతో వచ్చితిని.

నే నిస్సంశయముగ నీవేషముసఁ కనఁబడుచుంటినో—మీరూహించినట్లు—ఒంటరియు స్త్రీమ కులసంజాతురాలు నగు సుక్షత్రియురాలనే! గర్వములనుగాను, సూర్యవంశజులగు రసపుత్రవంశమున జన్మించి. నేను చిత్తూరివారితో సంబంధబాంధవ్యములు గలిగియుంటిని. మాగ్రామమగు చందనగిరి పరిమితియందు చిన్నదగును, ముఖ్యమైనయందు చిన్నది కాదు. అది మేవాడుదేశమునందుగల నొకచిన్నపట్టణము. మహామ్మదీయులతో కలిగిన యొకగొప్పయుద్ధములో శత్రువులకు చిక్కెను. అల్లాయుద్దీన్ చిత్తూరుకోటను ముట్టడించి నప్పుడు నేను చిత్తూరు రాజులకు సహాయము జేయుటకుఁ బోయి యుంటిని. అల్లాయుద్దీను చక్రి

వర్తి తన ప్రథమదండయాత్ర నిష్ఫలమగుటచే, ఖాన్ జహాన్ మర్రోబ్రధన వలన ఢిల్లీకి తిరిగి పోవుచు, దారియందుం గలనాకోటను, సంరక్షణార్థ కముగ యోధులు లేనందున ముట్టడించి, సర్వమును నాశనముఁ జేసిపో యెను. విశ్వాసముగల నామంత్రివరుని సహాయముచే, నాభార్యాబిడ్డలు నన్నుఁ జేరఁగలిగిరి. కొద్దికాలములోనే చిత్తూరుకోటయు, మహమ్మదీయుల పాలగుటచే, మేవాడుదేశమునందు నిలువ నీడలేక, భార్యాబిడ్డలతో నే నడవుల పాలు గావలసి వచ్చినది. నాపేరు కీర్తిసింహుఁడు. నేనప్పటి నుండియు వనములయందుఁ దిరుగుచుఁ గుహల నివసించుచు, సకలకష్ట ములను పడుచుంటిని. రామలక్ష్మణులవంటి పంచవర్షప్రాయులగు నాయు రువురి కవలపిల్లల నీఖాన్ జహానే యొకనాఁడు బలాత్కరించి తీసుకొని పో యెను. వారి కొఱకై —నాభార్య యిప్పటికిని, దుఃఖించుచుండును. ఆపు త్రుల నాతుచ్ఛుఁడేమి చేసెనో తెలియదు. ఏమిచేసెనో యని యనుకో ననేల? చంపియే యుండును! అందువలన వాని కేమి లాభము కలిగినదో చెప్పఁజాలను. వృద్ధుఁడ నగుచున్న నేను యిన్ని తిలోదకములు వదలుట కు పుత్రులు లేరని దుఃఖపిల్లినను, లాభము లేదుకదా! (ఇచ్చట నాతని యశ్రుబిందువులు ధారలుకారెను) నాగర్భశత్రువగు నీఖానుని చంపిన కాని నామనస్సునకు శాంతియుండదు, క్షత్రియోచితముగ నేటిదినమా దుష్టుని దైవానుగ్రహమున నోడించి, మీయనుగ్రహమునకుఁ బాత్రుఁ డనైతిని. ప్రస్తుతము నాకుఁగల యీమనుష్యుఁ బాలికకై పవిచారము దక్క మఱియొకటిలేదు. నేనీప్రాంతముననే యుందును. ఇదియ నాచారి త్రము” అని కీర్తిసింహుఁడు చెప్పి ముగించి తలవంచు కొనెను.

సబాష్పములగు నేత్రములను దుడుచుకొని మహారాజు జాలి కరమగు శోకసహితపుత్రుని దురవస్థను మిక్కిలి చింతించి తాను నాశ్వా సించి “నేనీచరిత్ర మొకప్రత్యేకదివలంప వింటిని. మీకెట్టి వివాహ మెనర్చుట కంగీకరించుటయు చెప్పను. మీచరిత్రమును హృదయము

విప్పిచెప్పినందులకు నేనెంతయుఁ గృతజ్ఞుఁడను. కష్టములు కాపురముండవు. దుఃఖించకుఁడు! మీపుత్రులు బ్రతికియుండకూడదా ? అని ధైర్యము చెప్పి ఖానుని, తీసికొనిరమ్మని సేవకుల కాజ్ఞాపించెను.

ఖానుఁ డానుదాసినవలె నేడ్చుచు, భార్యను పిల్లలకును కడపటి మాటలుచెప్పి దైనముచే భాగింపఁబడి భృత్యులతో మృత్యుముఖమునకు వచ్చినట్లు వణకుచు బయలుదేరెను. దైవమూతని రక్షించునని యాతనికి నమ్మకమే మొనలేదు. హిందువులు స్త్రీలవలె యేడ్చెదరను పల్కినమాట మఱచిపోయె కాబోలు!

అంతట నాతని మహేంద్రుఁడు కీర్తిసింహుని పుత్రుల నేమిజేసితి వని యడిగెను. ఖానప్పుడు ఖానుఁడు "రాజేంద్రా! రామసింగను దుష్టుఁ డగుమంత్రిభోధనలకు లోఁబడి, యాతఁడు పంపుకొనెదనని చెప్పినందున కీర్తిసి[illegible]వారి పుత్రుల నపహరించితిని" అని వణకుచుఁ బ్రత్యుత్తర మొసంగెను. పిమ్మట నాతఁడు విజయవర్మునట్లయు, లలితను పట్టి తెమ్మనుటయుఁ జెప్పెను.

మహేంద్రుఁ "డదెసరియే! ఆపిల్లలిరువురు నేరీ" అని యడిగెను.

"చిత్తమిప్పుడు మూర్ఛనొందినచ్చిన బాలుఁ డందులో నొకఁ డు! కోట కుత్తరమువైపున పూర్ణసైన్యమునఁ గలసి మాపై యు ద్ధమొనరించె. నాతఁడు రెండవవాఁడు" అని చెప్పెను.

కీర్తిసింహుఁ "డేమీ?" అని వికసితనేత్రములతో లేచి ని... [illegible]బారిపోయెను. అందఱు నాబాలునికడకుఁ బరువెత్తిరి.

పదునెనిమిదవ ప్రకరణము.

“ రామసింగుమూలు ”

ఉ. ఎన్నఁడు [illegible] నేవని [illegible] చెప్పఁగా
నన్నుఁ [illegible] నాపని [illegible] నప్పుడా
[illegible] కర్మజాలముల్
[illegible] గతించినయంతఁ [illegible].

(నారాయణ [illegible]) [పంచతంత్రము]

ఆకస్మికముగ కలుగు సంతోషములకు పరిమితియుండదు. మరణించిరనుకొనిన తనపిల్లలు బ్రతికియుండిరను సువార్త రమారమి పదిసంవత్సరములకుఁ బిమ్మటఁ దండ్రికి తెలియుటకంటె సంతోషకరమైన వార్త యేదియుండును? కుశలవసింగులు నిరువురుఁ జేరి కీర్తిసింహుఁడు మహానందసముద్రమధ్యమునఁ దేలియాడెను.

కుశలవులును రామసింగునే తండ్రియని తలంచి పెరిగి పెద్దవారలైన పిమ్మట నాతఁడు మరణించు సమయమున చెప్పినవాక్యముల ననుసరించి తమ తలిదండ్రుల నెటుల కలుసుకొందుము ఎప్పుడు చూతుమనెడి తీరాందోళనము తమతండ్రి నిజముగాఁ జూచి పిమ్మట శాంతినొంది యానందకరముగ నెట్లుమారినదియు నెవ్వరు గ్రహించఁగలరు?

[illegible] తిరుప్పరుసు, రామసింగు మరణదినము మొదలు సుల్తానా బాహుపేటి ముఖ్యపత్రికల నినసించిన సంగతియు, రామసింగు మరణించుచుఁ బాముకు కీర్తిసింహుని పుత్రులయిన సంగతిచెప్పినదియు—లీలగా తనకు [illegible] నేఁటికి [illegible] చరిత్రముగా [illegible] చెప్పినవృత్తాంతమును, రామసింగు కొలఁదిదినములలో సుల్తానాబాముపై మహేం

దుర్గనికి యుద్ధము పొసగును, వేచియుండి ఖానునిబరిమార్పుడని చెప్పిన యాలోచనమును, కిశోరసింహుని దండయాత్రవిని తమలో నొకరుకుటుంబ రక్షణ మొనర్చుచు, రెండనవారు యుద్ధమున సహాయపడుటకు వచ్చిన యుదంతమును, వివరముగఁజెప్పి మహేంద్ర, కీర్తి, కిశోరసింహుల కాశ్చర్యానందములను గూర్చిరి. వినినవారెల్లరును, కీర్తిసింహుని యదృష్టమును బొగడిరి. కొన్నిగడియలుకీర్తము తనవంటి దురదృష్టవంతుఁడుండఁడని తలంచిన కీర్తిసింహు డిప్పుడు తనవంటి యదృష్టవంతుఁడు లేఁడని పొంగెను. దురదృష్టాదృష్టముల మార్పున కెంతకావలయును' కిశోరుఁడాబాలుని లలితయని తలంచినది భ్రమమైనదనుకొనెను. పోలిక కాశ్చర్యము నొందెను!

మహేంద్రుఁడు రామసింగు కుటుంబమునకుఁ గూడ తగినవసతి గల్పించి కుశలప్రశ్నలను సంతోషపెట్టెను. విజయవర్మ దౌష్ట్యమంతయు గని, విని, యుంచుటచే రాజాతని బంధుగ్రుఁడని క్షమించి విడిచిపుచ్చి యుద్యోగమునుండి మాత్రము తొలఁగించెను.

ఖానుని కీర్తిసింహునికోరిక ననుసరించి క్షమించి యాతనికుటుంబముతో నాతని స్వదేశమునకుఁబోవుటకు వలయుధనమిచ్చి సగౌరవముగ బుద్ధిచెప్పి పంపివేసెను.

పిమ్మట మహేంద్రుఁడు సుల్తానాబాదునందు చేయవలసిన పని లేదని గ్రహించి, సింహనగరమునకుఁ బ్రయాణమగుచు, కీర్తిసింహుని జూచి "సోదరవర్యా! నాదొక ప్రార్థన మున్నది. మీరు నాకొనరించిన మహోపకారమునకుఁ బ్రతిఫలముగ మీరు నాస్నేహితులయిమా రాజ్యమున నుండవలెను. మనసంబంధము గాఢతరమగుటకు నేను రెండు కోర్కెలను కోరెదను. మీరు ప్రసాదించవలయును." అని పలికెను.

"మహాప్రభూ! నన్ను సోదరభావమున గౌరవించిన మీసకలజన సమాన్యమునకు వందనములు. ఇందు మీకు నేజేసినమహోపకార మేమి

యులేదు. నేనుచెప్పిన స్వల్పకార్యమునకే మీరందురా! దానికిఁ బ్రతిఫలముగఁ గరుణారసముమున్నిండగు భగవంతుఁడు నాయిరువురి పుత్త్రిల నొసఁగి సర్వభూమండలమున కధినాథునిచేసినను కలుగని యానందమును శుభమునొసఁగూర్చి యుండెను. కావున మీరు నాకు వేరేమియు—" అని వచియించు కీర్తిసింహునకడ్డమువచ్చి—

"ఓ నరవర్యా! మీరిట్లు సెలవొసంగిననో నామనస్సు నొచ్చును. నాయందనుగ్రహముంచి నాకు రెండువరములు ప్రసాదించవలెను." అని మహేంద్రుఁడనెను.

"అవశ్యము మీకానంద మొదవించుటయే నాముఖ్యాశయము. తమభృత్యున కాజ్ఞ మొసంగుఁడు!" అని కీర్తిసింహుఁడు పలికెను.

"ఓ నరవర్యా! మీరీసుల్తానాబాదునగరమునకుఁ గీర్తిసింహనగరమని నామముంచి మీరాజ్యమునకుఁ బ్రభువులగుటయు మీతనూజాతను మాకీర్తిసింహునకు పరిణయ మొనర్చి మనస్నేహమునకు బాంధవ్య మొనర్చుట మొదటివరము! మీకుశలవసింగులను విజయవర్మ స్థానమున సువర్ణపురమున మాప్రతినిధులనుగా నొసర్చుట రెండవది" అని మహేంద్రుఁడనెను.

అప్పుడు కీర్తిసింహుఁడు విస్మితుఁడై "స్వామీ! మీయనుగ్రహము వర్ణనాతీతము. నాయందనుగ్రహించి ప్రసాదించిన పరిపాలనాధికారమును వహింపఁజాలను. ఐనను మీకు మాటయిచ్చితిని. సింహకిశోరముఁ బగు మీతనయుని పరాక్రమాతిశయమున మీరు విజయము నొందిన సుల్తానాబాదునకు మహేంద్రనగరమని పేరుంచి, మీరాజ్యమునఁ జేర్చి, నన్ను మీప్రతినిధిగ పరిపాలన మొనర్ప నియమించి మీభృత్యకోటియందుఁ జేర్చుకొనుట కంగీకరించెదను. రెండవవిషయమగు మాబాలికను మీతనయుఁడు స్వీకరించుట మమ్ముద్ధరించుట కుశలవపులు బాలకులు! వారికి పరిపాలన క్రమమే తెలియక యుండవచ్చును. అను

భద్రశీలగు మఱియొకరి నాస్థానమున నియమించి పుత్రులుకొంతకాలము నటకు మాచెంతనుండ ననుగ్రహింపుఁడు. ఇందు మీయాజ్ఞకు వ్యతిరేక మొనరించితినేని, తెలుపుఁడు. వారెప్పుడును మీయాజ్ఞానువర్తులే? అని పలికెను.

ఈసంభాషణ మగుచున్నంతకాలమును కిశోరుఁడు భయాక్రాంతుఁడై మోమున విన్నఁదనముదోప నాశ్చర్యమగ్నుఁడై యెద్దియో చెప్పనుంకించియుఁ బితృభక్తిచేతనో—భయమునో—మాటలాడలేక నిర్విణ్ణుఁడై యుండెను. కిశోరుఁడు కంపితశరీరుఁడై యానందోత్సహ్హృదయుఁడై నిమీలితనేత్రుఁడై, యూరకుండెను.

పిమ్మట మహేంద్రసింహుఁడు సుచితరీతిఁ గీర్తిసింహుని మహేంద్రనగరపరిపాలనమునకు నియమించి, యాతనికడ సెలవుఁ గైకొని, మహేంద్రనగరపరిపాలనకు సహాయపడుటకు కొంతసైన్యమునట నుంచి, కుమారునితోడను, పరిజనులతోడను, బయలుదేరి సింహనగరమును సురక్షితముగఁ జేరెను. కీర్తిసింహునకు సముచితముహూర్తమున తనూజాత వివాహమొనరించుటకు నిశ్చయించుకొని, కుటుంబమును, మహేంద్రనగరమునకుఁ జేర్చి, కుశలవులను భార్యకుఁ జూపి మహానందమునఁ గాలము గడుపుచుండెను.

వివాహమునకింక పదిదినములుమాత్రమే కలవు. సర్వప్రయత్నములును గీర్తిసింహుఁడొనర్చె మహేంద్రసింహుని కీర్తిదర్పములకు లోపముగలుగకుండ తనూజాతవివాహప్రయత్నము లొనర్చుచు, నగరాలంకారము జేయుటకును, పందిరులు పాకలువేసి తోరణములుఁ గట్టుటకును వేర్వేఱ భృత్యుల నియమించి, మహోత్సాహమున నుండెను.

కిశోరుఁడు తండ్రితో నింటికివచ్చినదిమొదలు, లలితకుమారిని విడిచి మఱియొకకన్య నొల్లువివాహము చేసికొననసియు, కీర్తిసింహుఁడు

పూర్వమంపిన ప్రతిహారవచనములను దోసిపుచ్చి తానింకొకకన్యను ప్రేమించితినని, చెప్పిన, గారవించిన జనకుడు నేడు తన వివాహవిషయమున నెన్నేమియు, నడుగకయే కీర్తిసింహునకు మాటనిచ్చినందుల కెంతయు జింతించుచు, నిద్రాహారములను మాని విచారహృదయుడై యుండెను.

మహేంద్రనగరమునందును వివాహప్రయత్నములు విరివిగ జరుగుచుండెను. కిశోరుడు తండ్రిమాట కెదురాడలేదు. తనకిప్పుడు పెండ్లివలదని చెప్పెను. తల్లితో సన్న్యాసినై యుందుననియు, వివాహమక్కరలేదనియు బలికెను. ప్రయోజనము లేకపోవుటయేగాక, తల్లియు దనయుని జీవాళ్లుపట్టెను. ఎచ్చటికైన నరిగిపోయినను మంచిదని యాతడనుకొనెను. అదియును గురుజనులయాజ్ఞ నతిక్రమించుటయె యగును. లలితకుమారిని విడువజాలడు! ఇరువురు భార్యలను జేసికొనుటకిష్టములేదు. ఆతని హృదయ మిదివరకే పరిణయపూరితమై యుండెను. ఇప్పుడు దుఃఖము పొంగిపొరలుచుండెను. ఆత్మహత్య మంచిదని బుద్ధిపుట్టెను. ప్రపంచమంతయు నాతనికి వికృతముగ గన్పట్టెను. సృష్టియంతయు మిథ్యవలె నాతని కగుపడెను. ఏమిచేయుటకును దోచదు. తండ్రి కొకయుత్తరము వ్రాయదలచెను. కానకులమున బుట్టిన లలితను పెండ్లియాడుదునని చెప్పి, తండ్రి నంగీకరింపజేయుట కాతనికే మనోధైర్యము లేకయుండెను. గురుజనుల సకారణముగ వారిమోనర్చి యొప్పించుట కాతనికి పేంతవ్వలు విరాశ్యముగ నుండెను. తండ్రికడ నాతడేమాటాడుటకు నోరు రాదు. పిచ్చివానివలె నుండెను.

ఆతడొక్కనాడు పోయి లలితను జూడవలయునని కోటకగలిగి యొకనాడు పల్లెకు బోయెను. నందుడు గొల్లపల్లెవిడిచి కుటుంబముతో నెచ్చటికో వెడలిపోయెనని యాతడు వినెను. కిశోరుని పై నొక్క పిడుగుపడి నట్లాతడు తలంచెను. లలితలేని పాలము—లలితలేని గొల్ల

పల్లె—లలితకుమారిలేని కిశోరుడు—లలితలేని ప్రపంచము నాతనికి మహానరకమువలె గన్పడెను. నందాదు లెచ్చటికిబోయిన దెవ్వరును, జెప్పలేకపోయిరి. వారు నివసించు గృహము శూన్యము. వారు పండించు పొలము శూన్యము. "నందాదు లెచ్చటికిపోయిరి?"

"నీకోర్కె సిద్ధించును. భయములేదు" అని కిశోరున కంతరాత్మ బోధించుచుండెను. అది నెట్టినమ్మకమువలన కలిగిన దనుకొని కిశోరుం డింటికి పోనిష్టములేక యరణ్యమును బ్రవేశింపం దలంచెను. భయము కలిగెను. చీకటిరాత్రులయందైన నరణ్యమందైనను దిరుగు కిశోరున కప్పుడు పిరికితనము కలిగెను. ఆతనిహృదయమున పెద్ద బెంగపడినట్లుండెను. ఏదియో పోయినట్లాతడు కలవరము నొందెను. లలితకుమారిదూరముగ పరువెత్తుచు—అశ్వము పైనెక్కి వాయువేగమున నాకసమార్గమునం బోవుచు, కిశోరుపై పువ్వుకుంజూచి కలకిలనవ్వుచు 'నాయొద్దకు రమ్మని యాతని బిలచుచున్నట్లు కిశోరుని మనోప్రపంచమున దృగ్గోచరమై భ్రమ గొలుపుచుండెను. కిశోరుడు చింతాక్రాంతుండై గుఱ్ఱము నెక్కెను, వదిలెను. గుఱ్ఱము మెల్లగ నడుచుచు సింహగడము జేరెను. కిశోరుడు గుఱ్ఱము దుర్గద్వారముదాటి యాతనిమందిరముకడకువచ్చి నిలువంబడు వరకు నాతండచ్చటనున్నదియు నెఱుంగడు. కిశోరుడు స్మృతివచ్చి యిది యంతయు స్వప్నమని తలంచెను. గొల్లపల్లెకుం బోలేదని యాతండను కొనెను. ఎట్లో గుఱ్ఱమును దిగి లోనికబోయెను. ఏమిచేయనిలయమును?

కిశోరసింహుడు జనకునియాజ్ఞకు బద్ధుండై లలితాసహస్రనామమును జపియించుచుండెను. తనహృదయవాంఛితమగు లలితను జెరంజాలక పోతినని మిక్కిలి విచారపడుచుండెను. ఇప్పుడాతని ప్రియమగు వేట మాటయనిన నాతని కిష్టముగాలేదు. వేటయనుటతోడనే, ఆతని మనోవీధిని—పులి—గుహ—బయలు—శోభ్నదేశము—బాలిక—లలితకుమార—శరలాఘవము—యివియన్నియు స్మృతికివచ్చును. ఇనకీకొరిత్రా

పెండ్లికూతు రెట్లుపయోగపడును ? ఎట్లు సౌఖ్యకరమగును ? ఆరూప రాసిని—ఆలలితకుమారిని—యిన్నిటికంటె మిన్నయగు కలకంఠ నిస్వనంబులఁబోలు నామె కంఠధ్వనిని—ధ్వనికేమి—సంభాషణమునందలి ప్రౌఢత్వమును దలంచి కిశోరుఁడు ముగ్ధుఁడగును. లలితకుమారి విషయికమగు యోచన మొనరించుట యాతని కానందమే! కాని, పట్టణమునందు జరుగుచున్న యాతని వివాహప్రయత్నములఁ—జూచుచు ధైర్యమూర్తియగు కిశోరసింహుఁడు దిగులు జెందును. ఆతని హృదయము చేయిఁబెట్టి కలచి నట్లుండెను.

ఆతని మీఁదేమయిన జనినదో మేము చెప్పఁజాలము కాని యాతఁడొక్కొకమారు కన్నీరు మున్నీరగునట్లు విచారించుచుండుననుట యథార్థము. అతిశయోక్తి యని కొందరనుకొనిన యనుకొనుఁడు! గొల్లకన్నె యకొరకీదుఃఖమేల యనిన ననుకొనుఁడు! ప్రేమను నెఱుఁగని నేయిన యాసందర్భమునందట్లే చేయుదురని మేము నిశ్చయముగా చెప్పఁగలము. కిశోరుఁడు వీరపురుషుఁడు! నిగనసితయగు—సౌందర్యరాశియగు—సద్గుణముల ప్రోవగు—లలితకుమారి కొఱకు కిశోరసింహుఁడు విచారించ కుండుటెట్లు ?

పందొమ్మిదవ ప్రకరణము.

"వివాహము జరిగిపోయినది."

ఉ. అయ్యు పెద్ద గొప్పనయ్యల యానతి
నడచి వేడుకఁ గుంటెనఁ దూగియు
యుండు రాగవుసాసఁ గోరగా నారఁ బెట్టి
పెండ్లి చేసె మాతియుఁ జేర్మితోడ.

[కూచిమంచి తిమ్మకవి.]

ముహూర్తదినము వచ్చినది. మహేంద్రసింహుఁడు తనరాజ్యమునకు నూతనముగఁ జేరిన మహేంద్రనగరమునకుఁ బలువైభవములతోఁ బ్రకాశింపఁజేసి వివాహమునకొఱకు దరలివచ్చెను. ధీరసింహుఁడు ఏలోపముఁ గలుగకుండ మగపెండ్లివారికి ఏర్పాటు లొనరించి నేయుకొన్నలంతో సకలవిధముల సన్మానించెను. దిన వైభవములకు లోపమేమియు లేకుండ సకలవిధముల వివాహప్రయత్నము లనుకూలముగ నుండెను. కిశోరుని హృదయమునందలి దావాగ్ని చల్లారియుండలేదు.

శుభముహూర్తము మించకుండ పురోహితులు క్షత్రియాచారము ననుసరించి వేదోక్తముగ వివాహవేదికకడ నిరంకుశాధికారమును మహానందముతో నెఱపుచుండిరి. పెండ్లితంత్రము యథావిధిగ నడచిపోవుచుండెను. మహారాజపుత్రుని వివాహవైభవమును జూచుటకు లక్షలకొలఁది ప్రజలు వచ్చిరి. పుష్కలముగ సంభావనలు, వస్త్రములు, శాలువలు, వాహనములు, నగ్రహారములును, లభించునను యాశతో విప్రులు, కవీశ్వరులు, యాచకులు, గుంపులుగుంపులుగా వచ్చియుండిరి. నగరమంతయు పెండ్లిపందిరులతోను, విశేషనూతనాలంకారములతోడను, తోరణములు, ఫాందిసీలు, అత్తరువులు, పన్నీరులు, తాంబూ

లములు, మేళములు, వినోదములు, ప్రతివారికి నానందదాయకముగ నుండెను. వచ్చినవారికెల్ల, పట్టణవాసులకునుగూడఁ గీర్తిసింహుఁడు భోజన సదుపాయము లొనర్చియుండెను.

యువరాజుమిత్రులు, బంధుగులు, భృత్యులు, నూతనాలంకార శోభితులై బెట్టుసరి సధికముగఁ బ్రవర్తించుచుండిరి. అంతఃపురము నందలి స్త్రీజనమునందు నూతనవిలాసము ప్రదర్శితముగుచుండెను. దాస దాసీజనంబు లెరువుదరీసుల ధరించి మురియుచుండిరి. పరిహాసమునకు చందన తాంబూలములను విరివిగ వినియోగపఱచుచుండిరి.

మహేంద్రునకు పుత్రోదయ దినముకంటె నెక్కు డానందముతో నుండెను. తనమాట నతిక్రమించునని భయము క్రమక్రమముగ పోయి యెవరికోలు కూరుకొనునని సమాధానము నొందెను.

ఇఁట మహేంద్రసింహుని సుతుఁడు సతీసమేతముగవచ్చి తనకు ప్రణమిల్లునని సంతోషముతోఁగూడిన మాతృగర్వమున పొంగుచుండెను. ఆమె యానందమునకు మితిలేక యాకసము ముట్టుచుండెను. కోడలు వచ్చుననువార్త యత్తకెంత సంతోషదాయకము? ఆసంతోషము కోడలు వచ్చినపిమ్మటకూడ సత్సంతతిమూలకడ వృద్ధినొందును. అది పూర్వాచారము! వధువు సంతోషములేక యుండలేదు. కల్యాణము బాల్యమునఁ బెండ్లికూతురును చేసిన దమొదలు ప్రపంచమునందుండు లజ్జ యంతయు నామె నావరించి తల్లితోడనైన మాటలాడనిచ్చుట లేదు. సగ్గు సిగ్గయునాగి నా పెండ్లికూతురును తనతో నంతన మొసగుమని బలవంతము చేయుచుండెను. బాలిక యానంద మాలోచనలయందు సంగీతధ్వనుల విశ్రాంతిగ నలుముకొనుచుండెను. ఆమె కొక్కొక్క సమయమున నేమియుఁ దోచక సింక నాలోచించుటకును లేకపోవుచుండెను. అప్పుడామె యంతఃకరణ భయము వెలుగుచుండెను.

కిశోరునివాలక మానాఁ డేమియు బాగుగ లేదు. ఇదివఱకువలె హృదయావేదన లేకపోయినను—లలితకుమారీస్వరూప మాతనికన్నుల యెదుటఁ బ్రత్యక్షముగ నుండెను. నేఁటి వాలకమును పరిశీలనముగఁ జూచినచో నాతఁడు కేవలము సర్వకార్యములు దైవాధీనములని భగవంతునిపై భారమువైచి, వైరాగ్యమునొంది కానున్నది కాకమానదను కొని యున్నట్లు తోఁచును. కాకుండినచో నాతని కొకవిధమైన పిచ్చితనము కలిగియుండెనని తలంపవచ్చును. మహేంద్రుఁ డొకటిరెండు సారులు కిశోరునికడకువచ్చి మందస్వరముతో బుజ్జగించియు, నయమున, భయమునఁజెప్పి సమాధానము నొందింపఁ బొట్లుపడుచుండెను. "మహేంద్రుఁడు నేఁడు క్రొత్తవిధముగ పుత్రునితోఁ మాటలాడుచుండెనేమి?" అని పైవాఁడెకఁ దోఁచును. కిశోరుఁడును దండ్రి ప్రవర్తనముసందుగల భేదమును పరికించెనా? అతఁడు నిరుత్తరుఁడై గురుజనులు చెప్పుమాటల నెల్ల వినుచుండెను. మనస్సునందాతనికి నిష్టమున్నట్లప్పుడప్పుడు వెల్లడి యగుచుండెను. కిశోరుఁ డొకొక్కప్పుడు వెట్టివానివలె సందర్భరహితముగ మాటలాడుచుండెను. పిలిచిన పలుకఁడు.

"తొందరపడి కుమారుని కీవ్యథనొసవించితినా?" అని మహేంద్రుఁడనుకొనును. "కుమారుఁడు బాలిక నేలఁడా?" యని సందేహము నొందును. "ఊఁ! అట్లు జరుగనేరదు" అని తన నిరంకుశాధికారమును, పుత్రుని పరవశ్యమును దలంచి "అట్లు జరిగినచ్చెదనా?" యని ధైర్యముఁ జెందును. కాని యాతఁడు సంతోషముగ లేఁడు. కిశోరుఁడు మతిభ్రమణమునొందినట్లు తండ్రిభయపడి మరల ధైర్యముఁ జెందుచుండెను.

కుశలవసింగులు తమ సోదరివివాహసమయమున నూపిరి సలుపకుండ పనులొనర్చుచు, వచ్చినవారికి భృత్యులచే మర్యాదల నొనరింపఁ జేయుచు, మధ్యమధ్య తండ్రియనుజ్ఞగొని కార్యములనడుపుచు, పెక్కువిధములఁ బోఁడ్పడుచుండిరి. ఆబాలుర చాకచక్యములను రూపసౌం

దర్శ్యములను, విచిత్రచరిత్రములను, పెండ్లికివచ్చిన వారందరుఁజెప్పుచు చెప్పుకొనుచు నానందించుచుండిరి.

వధూవరు లిప్పుడు వివాహవేదికపై నుండిరి. కిశోరుని కండ్లవెం బట నీరు బొటబొటకారుచునే యుండెను. ఆకన్నీరగ్ని హోత్రి వేదిక నుండి బయలువెడలుచున్న ధూమమువలననే గలిగెనో, లేక యింకను లలితకై విచారమా? కిశోరుని హృదయనైవేద్యము కదా! కావున నా విషయము నాతఁడే స్పష్టీయించి చెప్పవలసియుండును. లేక కిశోరుని ప్రేమమింతటి పరిమితిగలదని బాగుగ నెఱిఁగిన లలిత నాలింగమునకుఁ దీసి కొనివచ్చిన చూచి యామె చెప్పఁగలిగియుండునని మాసమ్మకము. పురో హితుఁడు చేయించు ప్రతికార్యమును కీలుబొమ్మవలె కిశోరుఁడు నెఱవేర్చు చుండెను.

నిర్దయహృదయులగు పురోహితులా ధూమమును పోగొట్ట యగ్ని నించుక ప్రజ్వలింపఁజేసి, అతనికి పొగవలన బాధతప్పుచుండునని యైన—తలంచరు—కాని యట్లొనర్చినను నాతని విచారమును—బహుశః—పోగొట్టుట కంతకు యనకాశము చిక్కియుండనేరదు.

పాపము! లలితకుమారి యిప్పుడెచటనున్నదో? గ్రుల్లుచున్నదేమొ పోయెనుగా? వారికీ పెండ్లి వృత్తాంతము తెలిసియే వెడలిపోయిరా? అట్ల యినచో లలితకుమారి హృదయము—పాపమిప్పుడెట్లున్నదో? వారు కిరండ—పాపము—యువరాజు వివాహమునకొఱకై పట్టణమునకు వచ్చి యుండరుకదా! పూర్వచరిత్రము నెఱింగిన మనబోటివట్టి వారలు— జాలియుఁ గలుగుచుండు కిశోరుని కంటెకంటె వేయిమడుంగు లధికముగ నాశాలతలు వ్యాపించుచుండినట్లు—పదివేలవిధంబుల జాలియు, దుః ఖము నాతని హృదయమును నుప్పొంగించుచుండినట్లును, మనమనుకొనుట యందు స్వభావవిరుద్ధమేకలదు? ఈవివాహవిషయ మామెయుఁ దెలిసి

యుండినయెడల నామె తన భాగధేయమున కెట్లు మనమున నాలోచించు కొనుచున్నదో మన మెట్లెఱుఁగఁ గలము?

కాని యొక్కటిమాత్రము చేయఁగలము. కిశోరుఁడు గాని, యాతని ప్రితిని(ధులైన మనముగాని "లలితాకుమారీ! నీకిశోరుఁడేం ను! పాపము — చేయునదిమాత్రము లేదు. ఆతఁడు నీయందు సంపూర్ణముగ ప్రేమము గలిగియున్నాఁడు. ఆతఁడన్యాయ మొనరించుట లేదుసుమా! పితృవాక్యపరిపాలనా ప్రియుఁడగు నాతఁడిట్లు గావింపవలసివచ్చినది. లేక కిశోరునకు మతిభ్రమణ కలిగినది. అతఁడలోకమున లేడు. ఇందు కిశోరుని తప్పేమియు లేదు." అని లలితాకుమారితో చెప్పినచో నామెను వినఁబడునా? వినినచో నామె యేయుత్తర మొసఁగును?

ఉచితకాలమున వివాహము జరిగిపోయినది. బ్రతికి బయట పడితినని పురోహితుఁడు పిలుచుచున్నాఁడు — వినఁబడలేదో — యేమొ? కిశోరుఁడు వధువునుపడిచి గృహాభ్యంతరమున మందిరముకి భాగమునకు — చర చర పోవుచున్నాఁడు.

కిశోరా! నీయందు మాకు సంపూర్ణమగు సానుభూతి కలదు. నీవిచారమునందు మాకు నిర్మలమైన నానుతాపము కలదు. నీహృదయము యోగ్యమైనదని — నిష్కపటమని — లలితయెడ — సంపూర్ణమైనదని మేమెఱుఁగుదుము. మానసికముగ నీవు ప్రేమించిన కన్యను గాక నొరుల నొకదానిఁ బెండ్లాడవలెనని మాకుఁ దెలియును. కాని మే మేమిచేయఁగలము? వివాహము జరిగిపోయినది.

"శ్రీరాముఁడు పితృవాక్యపరిపాలనమునకు సతితో నడవికేఁ బోయెను. సకలకష్టములను సుఖములవలె ననుభవించెను. కాని దశరథుఁడాజ్ఞాపించి యుండినయెడల — కైకకోరినయెడల — కౌసల్య బ్రతిమాలిన యెడల — రాముఁడు సీతను విడిచి మఱియొక సతిని బెండ్లి యాడునా?"

ఈసందేహము తేలుటకును కిశోరుఁడికన్యను చూడవలెనని తోఁచుచున్నది. సందేహము చిన్నదికాదు! లలితనే తానాఁటిదినమున వివాహమైతినని కిశోరుఁడు తలంచి, మరల లేదని తెలిసి, దుఃఖాక్రాంతుఁడగుచుండెను. ఆతని వాలకమేమియు బాగుగలేదు.

సకల సన్మానములు పొంది మహేంద్రుఁడు కోడలితో సింహనగరముఁ జేరెను. కీర్తిసింహుఁడు తనజామాత సత్కరించువేళఁ బడిన వ్యసనమును, పుత్రికకిచ్చిన యమూల్యాభరణ దాసదాసీజనంబులును, యథావిధిగ నుండెనని పాఠకులు కనుఁగొనకుందురా?

ఇరువదియొకటవ ప్రకరణము.

"ల—త—కి—నిన్నే పెండ్లియాడెదను."

> నిద్దురఁ గొంతసేపు పగ దెమ్మెరలాల సుమంచమందు ప
> వ్వళ్ళిమునం గొమారుఁ గుసుమాయుధు, గంటును గొల్వ వెన్నెలల్
> జగ్గినయంగఁ గోరిక తెరఁగ నంగుని తొల్తలీలమై
> నిగ్గుచెలంగ వచ్చె రమణీమణి నాథునిఁ జేరఁ జూడఁగన్.
>
> [కుమారధూర్జటి, ఇందుమతీపరిణయము.]

శోభాయమానమగు పడకగదియందు కిశోరుఁడు చేలాంచలమును ముసుగుపెట్టికొని హంసతూలికాతల్పమునఁ బరుండియుండెను. వివాహితకన్య నచ్చట దగవిడచి పాపము మామమెవలదని, నెంటాడుచుండగనే పుణ్యస్త్రీలావలకుఁ బోయిరి. గదికివాలు నిప్పాను బంధించియున్నది. ఇంకవాకిట నున్నవారు పహరావారలు. నరుఁడిభార్య యేలవచ్చినదని పరితాపముతోడనో—లలితపైఁగల యనురాగముచేనో విముఖుఁడై యుండెను. పాపము! బాలిక రాకొమరునియందు బద్ధానురాగయైనను,

బాహ్యమున కనిష్టము నటించుచుండెను. స్త్రీలకు సిగ్గు స్వభావము. పరిచయుఁడైన భర్తకడనైన నేటిసమావేశమున వారెల్లు పరిపూర్ణించవలయును! అది గుర్తింపఁగక—అకుటిలకుంతలముల శోభను గనక—ఆమణిమయభూషణముల ప్రకాశమును గ్రిందుచేయుశరీరకాంతిని జూడక—కిశోరుఁడు ముసుగుబెట్టుకొని యుండెను. ఆతఁడా ముసుగును దొలంగించినచో నాపాదమస్తకము వర్ణనాతీతమై, వికసితపుష్పము సౌభాగ్యమగునట్లు సర్వవిధముల యోగ్యమగు నాబాలికను కాంకామురుఁడై చూచినచో, నిక నాతఁడు లలితను వివాహమాడకపోవునను, విచారమను లేకయుండును. ఆకర్ణాంతవిశాలనయనముల—అపరిణయపూర్ణత్వమై హాసరేఖావలిపైకి మందహాసపురూపమున నధోముఖమున వదనమును వంచి యుండుట, క్రమముగ—నొకపుష్పము క్రిందికి వాలుచో నగుపడు శాఖాగ్రమునఁ వేలాంచలములైనదిగ—ప్రకాశించుచున్న యౌవనపు మందహాసచంద్రికలు నాతఁడు చూచినచోఁ దప్పక నాతఁడును తన్మయుఁడై యుండును! ఆమె బాహ్యాలంకారములయందు నాతఁడు బంధింపఁబడి యుండును. కాని యాతఁడామనసై పులకించ నెరుగఁడే!

ఆహమాకర్షములాగ నెంతకాలము వేచియుండెను ప్రయోజనము లేక యుండుటఁ గాంచి ప్రక్కనొకదంతపుబల్లపైఁగల పరిమళద్రవ్యములకడకుఁ జేరెను. అచ్చట నొక కనకంపుపళ్లెరమున నున్న పూలచెండు నొకదానినెత్తి రాకుమారుని ముసుగుపై వేయ దలఁచెను. కాని చేయలేకపోయెను. పన్నీరుకలశమును గొనెను. కోమలముగ చేయఁజాలక మరల యథాస్థానమున నుంచివేసెను. పరాకున నాపన్నీరుకలశము పళ్లెరము మీఁదకొరగి ఘల్లుమను ధ్వని చేయుచు క్రిందఁబడిపోయెను. కిశోరుఁడు తన ముఖముపై ముసుగు నదొలఁగించి యటు చూచెను. బాలిక నీలపుకాంతులయందు, వెన్నెలయందు వికసించు పుష్పగుచ్ఛములరీతి వంగి యున్న మల్లెతీవవలె, కనులను మూసికొనెను. ఆతఁడు తిరిగి ముసుగు వేసు

కొనుట బాలికచూచి పన్నీరుకలశమును యోజనతో యథాస్థానమున నుంచి వీశెయుకడకుఁ బోయెను. ఆమెను కన్నులవెంబడి నశ్రుధార లొక్కసారిక్రిందకు జారెను. అట్లు కన్నీరుగార్చినట్లును, దానికి కారణమును మాత్రము బాలిక కానమయమునందు వేద్యము కాలేదు. హృదయమునందు మసుకుజెందియుండెను. ఆలోచనలు మిరిమీరి యుండెను. బాలిక వెనుకకుఁ దిరిగి క్రిందబడియున్న రొక్కంబులపై శయనింప నెంచెను. అది రాక్షసుఁ డుంచాలియుని యొచనని భయముజెందెను. శబ్దముగాకుండ మెల్లగనడచి తల్పముకడకుఁ జేరెను. భర్తపాదము లొత్తుటకుఁ దలంచెను. సిగ్గుమాత్రమామె నెట్టియుఁ జేయనిచ్చుట లేదు! అచ్చట నెవ్వరును లేరు. ఎవ్వరు వచ్చుటకును వీలులేదు. చూచుటకైన వీలులేదు. అయినను సిగ్గుమాత్రమామె నేమిచేయనిచ్చుట లేదు. ఇట్లు రెండుమూడు గడియలకాలము జరిగియుండును. బాలిక మెల్లగఁ దల్పముపైఁ గూరుచుండ నెంచుచుండెను. భర్తపాదములనొత్తి హస్తములను సవరించుకొనుచుండెను. అట్లుచేయఁజాలక ప్రక్కనున్న వీవనఁగొని యాతనికి మెల్లగ విసరుచుండెను.

అప్పుడు రాక్షసుఁడు "హా! ల—త—క్—! నిన్నే పెండ్లియాడెదను. ఈ పెండ్లి—డ్లి—డిగె—నాయుష్య—మున—వ్యతిరేక—" అని పలవరించెను. ఆతని పదము దీనముగ ముగించుకొని పోవుచుండెను. బాలిక వినకుటాపె వినుచుండెను. ఇది వినఁబడెను. బాలిక గుండెలు పటపట కొట్టుచుండెను. కర్కొరుని పలవరింపులయందలి యసంపూర్తి వాక్యములు బాలిక కస్పష్టములఁ గాను హృదయమునకు బ్రతిధ్వనించుచుండెను. బాలిక యింకను వినుటకుఁ గోరిక గల్గియుండెను. రాక్షసుఁడు ప్రక్కకొత్తిగిలెను. బాలిక తలపంకించెను. ఆమె కింకనెవ రహస్యము దెలిసియున్నదని లెను! భర్త మఱియొకకాంతను గూర్చి పలవరించుచుండెనని తలంచినదా? ఆమె మనస్సు దిట్టము చేసికొనుచుండె

నా? ఆలోచనయందు మునిగియున్న బాలిక చేతియందలి వీణను మరల
విసరునప్పుడు కిశోరుని చేలాంచలమునకు తగిలెను. కిశోరునకు మెలకువ
వచ్చెను. ముసుగు తొలగించి "ప్రియా! వచ్చితివా?" అని లేవఁబోయి
బాలికావేషమును జూచి "అబ్బ! నీవు కావు — నీవిచ్చటి కేల వచ్చితివి?"
అని పలికెను. "ప్రాణప్రియా! అగ్నిసాక్షిగ వివాహమాడిన భార్యను
పరిత్యజింతురా?" అని బాలిక పలుకుచుండ.

కిశో — అబ్బా! నాహృదయ మన్యథాలగ్నమై యున్నదని
చెప్పుటలేదా? నీతో వివాహమునకుఁ బూర్వము మాట — మాట
మాత్రమే కాదు హృదయమునే యిచ్చినకన్యను వీడి నిన్నెట్లు ప్రేమింపఁ
గలను.

బాలి — అయినచో నామెనేల పరిణయమాడరైరి (నవ్వనవచ్చును)
మఱియు మిమ్ములను ప్రేమించి మీతో వేదోక్తముగ బంధింపఁబడిన
భార్యగ నేమి కావలయును?

కిశో — (తనలో) అయ్యో! లలితకుమారీ! యీవాదము నాకు
తెలియదని నీవిచ్చటకు వచ్చి చెప్పరాదా? దైవమా! నాకెట్టి సందిగ్ధా
వస్థ నేల సమకూర్చితివి. పాపమీబాలిక మాటలు జాలిగొలుపుచున్నవి.
ఆకంఠస్వరము లలితదేయే — ఆమూర్తి లలితకుమారియే యైనచో —
నామెకు నాకును కూడ నెంతటియానందము! పాపమీబాలిక — అయ్యో!
ఈమెమాటలు వినినప్పటినుండియు, నాహృదయము చలించుచున్న
దేమి? శరీరమున పులకాంకితములేల? ఛీ! లలితను వీడను — అయ్యో!
నీబాలిక నావలనఁ బొమ్మని చెప్పుటకు నోరాడకున్నది. ఈమెయెడ
మిత్రభావ మంకురించుచున్నది. దైవమా! నామనస్సునకు స్థిరభావమును
బ్రసాదించుము. నాలలితకడకు నన్నుజేర్చుము. (ప్రకాశముగా)
బాలికా! నేనాబాలికయందు సంపూర్ణమైన ప్రేమను —

బాలి—ధన్యురాలగునట్టి నాబాలిక యూరును, పేరును, మేము వినవచ్చునా?

కళో—(తనలో) నిప్పులాంటి తెనుగుపలుకులు! (స్పష్టముగా) రుపవిశేచి పరిహాసముగా) చెప్పుటకేమి సెప్పవచ్చేదవు.

బాలి—ఆబాలిక యూరుపేరు లంత విచిత్రములై నవియా?

కళో—కాదు—కాని—ఆమపేరా? ఎవరైననేమి? కాని—ఆబాలిక నాల్గు—పల్లెలో కాపురముండును.

బాలి—(నవ్వి) గొల్లపల్లెలో క్షత్రియులుందురా?

కళో—ఆమె గొల్లపిల్ల!

బాలి—(ఆశ్చర్యముతో) ఔను. తుదకు గొల్లపిల్లనా నీయెడ ప్రేమించినది. ఆమెయెడ నన్ను వివాహమాడునది. ఇప్పుడామె నిచ్చటనున్నదియు నీవెఱుఁగుదువా? (బాలిక పొంగిపోవుచుండెను)

కళో—తెలియును! వారు కుటుంబముతోడను నేఁటికి పదిదినములకుఁ బూర్వమే యిచ్చటనుండి వెడలిపోయిరి.

బాలి—పోనిమ్ము! ఆమె నేలవివాహము చేసికొనదు?

కళో—నిన్ను వివాహమాడుటకు నాతండ్రి మాటయిచ్చెను. నన్నాజ్ఞాపించెను.

బాలి—అట్లయినచోఁ బిత్రువాక్యముగూడ పరిపాలింపక యే నన్ను వలదనుచున్నారా?

కళో—వివాహములయందు నామాటకంటె నాతండ్రిమాట—(ఇఁక మాటలాడలేకపోయెను.)

బాలి—అట్టి స్వయంవరస్వాతంత్ర్యము బాలికలకుఁ గదా! మఱియు నాకును నేనే భార్యల స్వీకరింపవచ్చునుగాదా?

కళో—ఇది రామాయణము! ధర్మము విడిచినను మగవాని కందువలన మనోవికలత మెండగును.

బాలి—ఆభార్యలు పీసమంతయు భేదముల నొందక యేకహృదయులైనప్పుడు మీ కేమికష్టమగును ?

కిశో—రెండుకొప్పు లొకచో నిముడునా ?

బాలి—అది యిరువురు వేఱువేఱు కాంతలను గురించి చెప్పిన మాట! ఇరువురు నొక్కడై నమ్మనే యారాధించువారై—ఇరువురు నొక పురుషునకే యర్ధాంగులై—ఇరువురు నొకరై—ఇరువురును భర్తకుం దమకును ముక్తికలుగుటకుం బ్రయత్నించుచు నేకకార్యఫలాపేక్ష కలిగి యుండినప్పుడు—రెండుకొప్పు లొకచో నిముడవా ?

కిశో—అది దుస్సాధ్యము !

బాలి—మీప్రేమను కేవల మైహికమైనదని మీరు చెప్పఁ గలరా? మీరొక బాలికయందు లగ్నమైనమనస్సును మఱియొకయెడ నుపయోగింప రాదందురేకారణమున? పవిత్రప్రేమమునకు స్థానమునిర్ణయింపవలయునా?

కిశోరుని మనమునందు చిత్రింపఁబడియున్న గొల్లవేషముననున్న లలిత రూపము క్రమముగా నదృశ్యమగుచున్నట్లుండి, యారూప మీస మీపమునందున్న బాలికయందు సహస్రగుణము లధిక తేజోవంతమై లీనమగుచున్నట్లాతనికిఁ దోచెను. నాలలితను నాకిమ్మని యామె నడుగుదమని యాతనికిఁ దోచుచుండెను. అతఁడు పరాకున నదేపనిగ బాలిక రూపమును జూచుచుండెనో, లలిత రూపమిశ్రమమును మనోనేత్రమునఁ దిలకించుచుండెనో, తెలియదు కాని యాతని వికసితనేత్రయుగ్మము తేఱిపాఱ జూచుచుండెను. పరిశీలించినచో నాచూపు లాతని మనోరంగములనే తిలకించుచుండెనని సందియ మొదవును. ఇంతలో నాతనికి జ్ఞప్తి వచ్చెను. ఈమెయే లలితయని—కాదు యీమెయందే లలిత లీనమైనదని భ్రమఁ జెందితినని కావలయును తన్ను తాను నిరసించుకొను నవ్వుతో అట్టి యీశ్వరమార్థమగు ప్రణయమా నీకు వలసినది." అని బాలికనడిగెను.

బాలి—చిత్తము! మీప్రేమ మోహాత్మకమైనదికాదు. మీరు నన్ను నిరాకరింపఁజాలరు. మీది పరమపవిత్రమైన ప్రణయమే!

బాలిక నాతఁడు చూచుటకైనను పుస్తకముఁ దిరుగఁదలంచెను. బాలిక వినమ్రస్వభావముతో—సంచిత వదనముతో—చిరునవ్వుతో—ప్రకాశించుచుండెను.

«కన్యకామణీ! నాహృదయము భారముగ నున్నది. నేను చేయునదిలేదు నీవు నీతలిదండ్రుల యింటికి పొమ్ము!" అని కఠోరుఁడు పలికె యామెయో—లలిత—అట్లంటనేమి—అని దద్దరిల్లి—కాదని మరల నిట్టూర్పువిడిచెను.

«స్వామీ! నాపై నాగ్రహము కలిగినదా? వివాహితకన్య కత్తమామలే తల్లిదండ్రులు. ప్రాణనాయకుండే దైవముకదా! వీరినివిడిచి, తలిదండ్రు లెవరుగలరు? మీపాదసరోజములను బూజించుచు నుండుట కంటె నాకు మాతృగృహమధిక ప్రియమా స్వామీ" అని బాలిక పలికెను.

«సాధ్వీ! నీపూతచరిత్రము నీమాటలవలననే ప్రకటితమగుచున్నది. కాని నాహృదయవాంఛితమగు కన్యను నేనెట్లు విడువఁగలను" అని కఠోరుఁడనెను.

«స్వామీ! మీహస్తకమలములతో బంధించిన నాగళమునందున్న మంగళసూత్రబంధమును మీరెట్లు కాదనఁగలరు? అని బాలిక చిరునవ్వుతోఁ బ్రకాశించుచుండెను. ఆమెకుఁ గఠోరుఁడు విడిచివేయునను భయములేదు. ఇంతవఱకుఁ బొందినదుఃఖమేలేదు. తనతో మాటలాడినందుకే మురియుచున్నదా? అబల సంతోషి!!

«కేవలము పితృవాక్యపరిపాలనమునకు నిన్ను పెండ్లియాడితిని కావలయును. అదియు నేనెఱుఁగను. నామనస్సుచే నిన్నువరించలేను. నిన్ను నేను ప్రేమింపలేను. నాహృదయము పరిపూర్ణముగ మఱియొక

బాలికను జేసియున్నది. అయ్యో! నాకెట్టి యసందర్భ మేలకలిగినది!"
అని కిశోరుఁడు శోకించుచుండెను. చాకలివాని మాటకొఱకు భార్య
నడవికనిపించిన రాముఁడు దశరథుఁ డాజ్ఞాపించిననో మఱియొకభార్యను
దప్పక పెండ్లియాడితీరుననియుఁ దనకీభార్యను పితృవాక్యముకొఱకు గౌర
వించుట తప్పదనియుఁ దలపోయుచుండెను. బాలికవాదమునకో—పితృ
వాక్యమునకో—కిశోరుఁడు లోఁగిపోవుచుండెను.

"స్వామీ! నన్ను దాసిగనైన నుండుటకనుగ్రహింపరాదా?
మీహృదయవాసినియగు కన్యను నాసోదరివలె ప్రేమింతును. ఆమెను
మీరాయుంచుకొనగల భర్తగౌరవములతో పూజింతును. నన్ను మీరాకన్యను
ప్రేమించినట్లు ప్రేమింపఁజాలరా? పోనిమ్ము! ఆమెయందు చూపు
గాఢప్రేమంబుల నాకిసుమంత యీభాగ్యమునకు—పితృవాక్యపరిపాలనార్థము
దెచ్చుకొను భార్యయనైన చూపఁగూడదా?" అని బాలిక పలికెను.

కిశోరుఁడు బాలికను జూచెను. ఆతని బుద్ధియందు చలనము
కలిగినదని చెప్పలేము. బాలికవాదమునందలి హృదయాకర్షణ మొనర్చి
యుండవలెను!

కిశో—"అట్లయిననో సాధ్వీ! నేను పెండ్లియాడు కన్యయం
దీర్ష్యలేక—సమానగౌరవమును బొందుచు—నేనామెను పట్టమహిషిని
జేసినను—తమిరువురకే సామ్రాజ్య మొసఁగినను—అంగీకరించి—
సంతోషముగ నుందువా?" అని కిశోరుఁ డడిగెను.

"పూర్తి[illegible]ము తెలుపఁగోరెద" "చిత్తమట్లే! తమయాజ్ఞను
మీకుమారి[illegible]మీరాయుంచగల ప్రేమ [illegible]నేసదికాదు!" అని
బాలిక ప[illegible]

క[illegible]ట్లు నాచేతిలో చేయివైచి శపథము చేయుదువా?"
అని కిశో[illegible]డిగెను.

ఆమె యట్లంగీకరించునని యాతనికి దృఢమైన నమ్మకముండెను. కాని సువర్ణభూషణాలంకృతమైన బాలికహస్తము కిశోరుని హస్తము మీదుగవచ్చి చేతిలో చేయువైచెను. కిశోరుఁడు విస్మయముతో బాలిక హస్తమును జూచుచుండెను. ఆబాలిక వ్రేలిపై నాతనికొక యుంగర మగుపడెను. ఆతఁ డదరిపడిలేచి యాశ్చర్యముతో "బాలికామణీ! నీ కీయుంగర మెక్కడిది?" అని యడిగెను.

బాలి—"అది నాకొకరిచ్చిరి!" అని బాలిక యనెను.

కిశో—"ఎవరిచ్చిరి?" ఆతురముతో నడిగి కిశోరుఁడు బాలిక వదనమును తీక్ష్ణమగు చూపులతోఁ బరిశీలించుచుండెను.

బాలి—ఎవరా? ఎవరా? నేజెప్పను!—(తలవంచి)—

"సింహనగరమహారాజపుత్త్రులగు కి—శో—ర—సింహులు! ఖడ్గము!" అని బాలికచేయిఁ గీసికొనెను.

కిశోరుఁడు బాలిక నిప్పుడు మఱియుఁ బరిశీలించి చూచెను. ఆతని కన్నులు జలపూరితములయ్యెను. "లలితా! నీవు లలితకుమారివేనా?" అని యానందబాష్పములు వ్రాల బాలికను కౌగిలించుకొనఁబోయెను. "ఆకోపిక—ఆబీదతనము—ఆవస్త్రములు! లలితా! ఈమనోహర రూపము నీదేనా? అలంకారముల కలంకారమగుచున్నదే!" అనెను. ఆమె నిజముగ లలితకుమారియే! కిశోరు నామె యిప్పుడు మిరిచుర[illegible]ప ముఖముఁ జూచుచున్నది. "ఆమె లలితయే! భ్రమకలిగినదా?" అని తలంచి—కాదని కిశోరుఁడు "నీవెట్లు వచ్చితివి? నన్నే నాఁడు జెండ్లి చేసితివా? నావన స్వప్నమా? ఆఁ! ఆఁ! గొల్లసంపుటేకి క్షమింపుమా! లలితా! నీవు సుకృత్రిముకదా?" అని పల్కిలవర్షము నానందబాష్పములను గురిపించుచుండెను. ఆతని తరువాతి?ిము లతికోమలములై, ప్రకాశవంతములై, ముజ్జ్వలములై, పరిమళపూరితములై, ??ప్ప యుండెను. ఇంతవరకును మనోహరమైన యూసౌందర్యము నిగ్గుల్లత బెద